RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 ‖ సంచిక : 256 ‖ గుంటూరు ‖ సోమవారం, మార్చి 09, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12



## 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు

అమరావతి: ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కొత్త ఒరవడిని సృష్టించారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిని ఎక్స్ వేదికగా కోటం రెడ్డిని అభినందించారు. ఒకేరోజు 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. 105 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి రికార్డు సృష్టించారని కోటంరెడ్డిని ప్రసంసించారు. దేశ, రాష్ట్ర చరిత్రలో ఇదొక అరుదైన ఘట్టమని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందనడానికి ఇదొక ఉదాహరణ అని నారా లోకేష్ స్పష్టం చేశారు.

### ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్

# మార్చి 30న ప్రారంభం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధిని ప్రజలకు చేరువ చేసే దిశగా ఓ వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ కొత్త విధానం ద్వారా ప్రజలు కూడా ప్రభుత్వ ప్రాజెక్టుల్లో నేరుగా పెట్టుబడి పెట్టే అవకాశం పొందనున్నారు. మార్చి 30న ఉగాది వండుగను జరుపుకుంటారు. ఆ రోజు నుంచే ఈ పీ4 విధానాన్ని తీసుకురానున్నారు. ఏపీలో పలు ప్రాజెక్టులు, రాష్ట్రంలో నిర్మాణం జరుగుతున్న రోడ్లు, నీటి పారుదల ప్రాజెక్టులు, కొన్ని అభివృద్ధి పనుల్లో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పెట్టుబడులు పెడుతుంటారు.. దీనిలో భాగంగానే ప్రజలకు కూడా వీటిలో పెట్టుబడి పెట్టే విధంగా దీనిలో అవకాశం ఉంటుంది. ఇలా పెట్టే పెట్టుబడుల్లో వచ్చే లాభాలు ప్రజలు కూడా పొందుతారు. దీనివల్ల



ప్రభుత్వ ఖర్చు తగ్గడమే కాకుండా.. ప్రజలకు దీర్ఘకాలిక లాభాలు కలుగుతాయి. ఇలా పీ4 విధానాన్ని.. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్ గా పిలుస్తారు. ఈ పథకానికి సరైన రూపాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయ సేకరణ సర్వే నిర్వహిస్తోంది. ఫిబ్రవరిలో ప్రారంభమైన తొలి విడత సర్వే పూర్తయింది. మార్చి 8 నుంచి రెండో విడత మొదలైంది. గ్రామ, వార్డు సచివాలయ అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆర్థిక పరిస్థితి, వారికి ఎంత వరకు ఆసక్తి ఉందో తెలుసుకుంటున్నారు. ఈ సర్వేలో 27 ప్రశ్నలు అడుగుతారు. 10 రోజులు పాటు ఈ సర్వే కొనసాగుతుంది. అంటే.. మార్చి 18 వరకూ ఇది జరుగుతుంది. తర్వాత మూడు రోజుల గ్యాప్ తో అంటే.. మార్చి 21న ఈ సర్వేలో పాల్గొన్న వారి వివరాలు అన్నీ గ్రామసభల్లో ప్రదర్శిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రజలు వీటిలో ఎలా పాల్గొనాలనే విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ వివరాలు అన్నీ సచివాలయ ఉద్యోగులు ఒక యాప్‌లో పొందుపరుస్తారు. అయితే.. కొన్ని అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి. ప్రభుత్వం వారి ఆస్తులు, ఆదాయం, ఖర్చుల వివరాలు తెలుసుకొని.. పెన్షన్ లాంటి పథకాలు ఆపేస్తుందేమో అనే భయం కొందరిలో ఉంది. దీనిపై అధికారుల వివరణ ఏమిటంటే..

ఈ ప్రాజెక్టు పూర్తిగా పారదర్శకంగా ఉంటుంది. ఇది ప్రజల భవిష్యత్తును మెరుగుపరిచే విధంగా రూపొందించాం అని స్పష్టం చేస్తున్నారు. ఉగాది రోజున ప్రభుత్వం అధికారికంగా పీ4 విధానాన్ని ప్రారంభించనుంది. ఇందులో భాగంగా.. ప్రజలు పెట్టుబడి పెట్టడానికి వీలుగా ఒక ప్రత్యేక వెబ్‌సైట్, మొబైల్ యాప్ అందుబాటులోకి రానున్నాయి. ఇది విజయవంతమైతే.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరించే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## 58వ అభయారణ్యం ఏర్పాటుపై ప్రధాని మోడీ హర్షం

న్యూఢిల్లీ : మధ్య ప్రదేశ్‌లోని మాధవ్ టైగర్ రిజర్వ్‌తో భారత్ పులుల అభయారణ్యాల సంఖ్యను 58కి పెంచినందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఇది 'వన్యప్రాణుల ప్రేమికులకు అద్భుత వార్త' అని ఆయన అన్నారు. దేశం తన పులుల అభయారణ్యాల సంఖ్యను 58కి పెంచిందని ఉత్సుకతతోప్రకటిస్తున్నానని, తాజాగా మాధవ్ టైగర్ రిజర్వ్ ఆ జాబితాలో చేరిందని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ శనివారం తెలిపారు. యాదవ్ పోస్ట్‌ను మోడీ 'ఎక్స్'లో జత చేస్తూ, 'వన్యప్రాణుల ప్రేమికులకు అద్భుత వార్త! మేము ఎల్లప్పుడూ జంతువుల పరిరక్షణలో ముందంజలో ఉంటాం' అని తెలిపారు.

# ఏపీలో డ్వాక్రా మహిళలకు మరో శుభవార్త..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ర్యాపిడ్ సంస్థతో పింక్ రైడర్స్ పేరుతో మహిళలకు విద్యుత్ వాహనాలను అందించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా మహిళలు రైడర్లుగా అవతారం ఎక్కుతారు. విజయవాడ నగరంలో 400 మంది ఈ మహిళా రైడర్లుగా మారనున్నారు. దీంతో ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించనున్నారు. ఈ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా కూడా 1000 వాహనాలను అందించేందుకు ఒప్పందంలో పేర్కొనగా.. వీటిలో 400 వాహనాలు విజయవాడ మహిళలకే కేటాయిస్తున్నారు. అదికూడా ప్రధానంగా డ్వాక్రా మహిళల్లో డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన అర్హులైన వారికి ఈ వాహనాలను ప్రాధాన్యంగా అందిస్తున్నారు. నగరంలో ఇప్పటికే ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి ట్యాక్సీ సేవలు వినియోగంలోకి వచ్చాయి. అయితే వీటిలో మహిళా రైడర్లు మాత్రం చాలా తక్కువనే చెప్పాలి. దీని కారణంగా.. మహిళలు ఆటోలు , కార్లు మాత్రమే ఎక్కే పరిస్థితి ఉంది. తాజా 'పింక్ రైడర్స్' పథకం ద్వారా మహిళలు ద్విచక్ర వాహన సేవలను సైతం విస్తృతంగా వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ పథకంలో తొలి దశలో 280 విద్యుత్తు ద్విచక్ర వాహనాలు.. 120 ఆటోలను మహిళలకు అందజేస్తున్నారు. మెప్మా ఆధ్వర్యంలో అర్హులైన డ్వాక్రా మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కోరగా.. మొత్తం 400 మంది ఆసక్తి చూపించి దరఖాస్తులు సమర్పించారు. వీరిలో అర్హులైన వారిని ఎంపిక చేసి వాహనాలను అందజేయనున్నారు. మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడ కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు ఆధ్వర్యంలో 20 మంది మహిళలకు వాహనాలను అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న విద్యుత్తు ఆటో ధర రూ. 3.50 లక్షలు కాగా, ద్విచక్ర వాహనం రూ. 1.20 లక్షలు. ఈ మొత్తంలో 10 శాతం ముందస్తుగా చెల్లించాల్సి ఉంటుంది. మిగతా మొత్తం ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఎస్‌బీఐ వంటి బ్యాంకుల ద్వారా రుణాలుగా పొందే వీలుంది. రుణాలను మహిళలు నెలసరి వాయిదాల్లో చెల్లించవచ్చు. ద్విచక్ర వాహనాలకు మూడు సంవత్సరాలు నెలకు రూ. 2,360 చెల్లించాల్సి ఉండగా.. ఆటోలకు ఐదు సంవత్సరాల పాటు నెలకు రూ. 7,027 చెల్లిస్తే సరిపోతుంది. ఫ్లాట్‌ఫామ్ ఛార్జీల విషయంలో తొలి మూడు నెలలు వెసులుబాటు కల్పించింది ర్యాపిడో. ఎటువంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపింది. ప్రతీ నెల కనీసం 300 బుకింగ్స్ ను ర్యాపిడో ద్వారా అందించనున్నారు. ఇలా ప్రతీ నెల సగటున మహిళ రూ. 30 వేల నుంచి రూ. 45 వేలు ఆదాయాన్ని పొందే అవకాశం ఉంది. ఆసక్తి కలిగిన డ్వాక్రా మహిళలు తమ దరఖాస్తులను సమర్పించేందుకు అవకాశం ఉంది. విజయవాడ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అధికారి పి. వెంకటనారాయణ ప్రకారం.. త్వరలోనే మరింత మందికి ఈ పథకాన్ని విస్తరించనున్నారు. ఈ కొత్త ప్రాజెక్టు ద్వారా మహిళల సాధికారతకు ఊతమిస్తుండటమే కాకుండా.. నగర ప్రయాణికులకు భద్రతతో కూడిన ప్రయాణాన్ని అందించేలా మారుతోంది. ఇది మహిళలకు కొత్త అవకాశాలను తెరలేపే వినూత్న కార్యక్రమంగా నిలవనుంది.



# ఏపీలో మరో రెండు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు.

ఆంధ్రప్రదేశ్‌లో మరో రెండు గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే ఏడు విమానాశ్రయాలు ఉండగా.. వాటి సంఖ్యను 14కు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆ దిశగా కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా రాజధాని అమరావతిలో ఒక గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, శ్రీకాకుళం జిల్లాలో మరొక విమానాశ్రయం ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ, టెక్నో, ఎకనమిక్ ఫీజబులిటీ రిపోర్టు తయారీ కోసం కన్సల్టెంట్లను నియమించనున్నారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ టెండర్లు ఆహ్వానిస్తోంది. టెండర్లు దాఖలు చేసేందుకు మార్చి 21 వరకూ గడువు ఇచ్చారు.

ఆన్‌లైన్‌లో టెండర్లు దాఖలు చేయవచ్చు. మార్చి 24న టెక్నికల్ బిడ్లు, మార్చి 27న ఫైనాన్షియల్ బిడ్లు తెరవున్నారు. శ్రీకాకుళం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు సంబంధించి జిల్లాకు ఈశాన్య దిశలో, శ్రీకాకుళానికి 70 కిలోమీటర్ల దూరంలో, బంగాళాఖాతానికి సమీపంలో ఎయిర్‌పోర్టును ప్రతిపాదించారు. అలాగే అమరావతి ప్రాంతంలో.. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు ఏ ప్రదేశం అనుకూలమనే విషయాలను కన్సల్టెన్సీ సూచించనుంది. అలాగే ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుల నిర్మాణం, నిర్వహణను ప్రభావితం చేసే ఆర్థిక, సాంకేతిక అంశాలను ఈ కన్సల్టెన్సీ గుర్తించనుంది. అలాగే ఏఏఐ నూతన గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై కాన్సెప్ట్ మాస్టర్ ప్లాన్ తయారీ సిద్ధం చేయనుంది. మరోవైపు రాజధాని అమరావతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోన్న సంగతి తెలిసిందే. అమరావతిని అన్ని ప్రధాన నగరాలతోనూ అనుసంధానం చేసేలా రోడ్డు, రైల్వే ప్రాజెక్టులకు సంకల్పించింది. ఈ క్రమంలోనే అమరావతిలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మరోవైపు మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేసేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

ఈ క్రమంలోనే మార్చి 12 నుంచి అమరావతి నిర్మాణ పనులను కూడా ప్రారంభించనున్నారు. తొలి విడతలో 40 వేలకోట్ల రూపాయల విలువైన పనులను చేపడుతున్నారు. ఈ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ ఇటీవల చేపట్టిన సంగతి తెలిసిందే.

# పోర్ట్ ఫోలియో ఫార్మింగ్..

వ్యవసాయంలో ఇదో విధానం. ఒక్క చోటే రెండు కంటే ఎక్కువ పంటలను కలిపి సాగు చేయడాన్నే పోర్ట్ ఫోలియో ఫార్మింగ్ అంటారు. దీనినే పంట వైవిధ్యం అని కూడా చెప్పొచ్చు. తక్కువ స్థలంలోనే ఎక్కువ రకాల పంటలు సాగుచేసేందుకు రైతులు ఈ విధానాన్ని అనుసరిస్తూ ఉంటారు. రోజు రోజుకూ జనాభా పెరుగుతూ ఉండటం, పంటలు పండించే భూమి అంతే ఉండటంతో జనాభా అవసరాలు తగిన విధంగా ఆహారం ఉత్పత్తి చేయడానికి ఈ విధానం సరైందని అంచనా. పోర్ట్ ఫోలియో ఫార్మింగ్ పంట ఉత్పత్తి, పంపిణీకి ఉపయోగపడుతుంది. అలాగే ఓ పంట కారణంగా నష్టం వాటిల్లినా, మరో పంట ద్వారా దానిని భర్తీ చేసే అవకాశం ఉంది. అయితే పోర్ట్ ఫోలియో ఫార్మింగ్ గురించి ఇంతలా వివరించడానికి కూడా కారణం ఉంది. ఏపీలో గంజాయి సాగు, అక్రమ రవాణా కట్టడి చేయడానికి ప్రభుత్వం అనేక రకాల చర్యలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థను సైతం ఏర్పాటు చేసింది. గంజాయి సాగును గుర్తించడానికి డ్రోన్లు, శాటిలైట్ ఇమేజ్ వంటి అధునాతన సాంకేతికతను సైతం ఉపయోగిస్తున్నారు. డ్రోన్లు, శాటిలైట్ చిత్రాల ద్వారా పోలీసులు గంజాయి సాగును గుర్తిస్తున్న నేపథ్యంలో గంజాయిని సాగు చేస్తున్న వ్యక్తులు రూటు మార్చారు. పోలీసులను, ఉ




పగ్రహ ఛాయాచిత్రాలను ఏమార్చేందుకు ఓ సరికొత్త ఉపాయాన్ని ఎంచుకున్నారు. అదే పోర్ట్ ఫోలియో ఫార్మింగ్. రైతులు పంట నష్టం రాకుండా ఉపయోగించే ఈ వ్యూహాన్ని గంజాయి సాగుదారులు పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు ఉపయోగిస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల మధ్య ఇంటర్ స్టేట్ కోఆర్డినేషన్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ఆయా రాష్ట్రాలకు చెందిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు, పోలీసులు పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే పోర్ట్ ఫోలియో ఫార్మింగ్ విషయం చర్చకు వచ్చింది. అయితే ఏపీలోని గంజాయి సాగు దారులు ఈ విధానాన్ని అనుసరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి సాగు తగ్గినట్లు పోలీసులు గుర్తించారు. ఫలితంగా ఏపీ నుంచి తెలంగాణకు గంజాయి అక్రమ రవాణా తగ్గినట్లు గుర్తించారు. అయితే, ఛత్తీస్‌గఢ్, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి అంతే మొత్తంలో తెలంగాణకు గంజాయి వస్తున్నట్లు గుర్తించారు. అయితే ఏపీలో గంజాయి సాగు తగ్గడానికి పోర్ట్‌ఫోలియో ఫార్మింగ్ కారణమని పోలీసులు, నార్కోటిక్స్ అధికారులు భావిస్తున్నారు. గతంలో ఒక ఎకరాలో సుమారుగా 4 వేల వరకూ గంజాయి మొక్కలు పెంచేవారని, అయితే ఇప్పుడు పోలీసుల దృష్టి, శాటిలైట్ చిత్రాల నుంచి తప్పించుకునేందుకు రెండు, మూడు పంటలు కలిపి పండిస్తూ ఉండటంతో ఎకరా భూమిలో వేయి వరకే గంజాయి మొక్కలు సాగుచేస్తున్నారని చెప్తున్నారు. దీంతో గంజాయి సాగు తగ్గిందని సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. ఇదే సమయంలో గంజాయి స్మగ్లింగ్‌కు సంబంధించి వాంటెడ్ లిస్టులో ఉన్న వారి పేర్లను తెలంగాణ పోలీసులు.. వివిధ రాష్ట్రాల అధికారులతో పంచుకున్నట్లు తెలిసింది. ఏపీ పోలీసులకు 230 మంది అనుమానితుల పేర్లు ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు ఏపీలో గంజాయి సాగు తగ్గడానికి సోదాల్లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకోవటం కూడా కారణమని నార్కోటిక్స్ అధికారులు చెప్తున్నారు.

# సంపాదకీయం

## తీరని దాహార్తిలో దేశ జనాభా

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది.


దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది.

ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి.కానీ, ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది.దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు.

అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.అధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు.

దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

# సామాజిక ఉద్యమ కారిణి సావిత్రి ఫూలే




మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించినది సావిత్రిబాయి ఫూలే. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం సల్పిన అభ్యుదయ వాది ఆమె. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ మూర్తి. సమాజపు కట్టు బాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారత దేశపు మొట్ట మొదటి ఉపాధ్యాయు రాలుగా పాఠశాలలు ప్రారంభించిన ధీశాలి. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ న్యాయవాది. మహిళా శిరోముండ నానికి వ్యతిరేకంగా పోరాడిన సాంప్రదాయ వ్యతిరేకి. భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపిన సంస్కరణ వాది. భారతదేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇదే. సావిత్రి పూలే (3 జనవరి 1831 10 మార్చి 1897) గొప్ప సంఘ సంస్కర్త, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం ఫణంగా పెట్టి సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులకు వ్యతిరేకంగా సమష్టిగా పోరాటం చేసారు. కలిగిన చాలామందికి ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.సావిత్రీ బాయి మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3 న ఒక రైతు కుటుంబంలో జన్మించారు. ఆమె కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. బంధువులు నిజామాబాద్ జిల్లా లో బోధన్, నాందేడ్ కొండల్ వాడి ప్రాంతంలో , అదిలాబాద్ ప్రాంతపు చుట్టుపక్కల మున్నూరు కాపులు వారికి చుట్టాలు. ఆమె తన 9వ యేట 12 ఏళ్ళ జ్యోతిరావు పూలెను 1840లో వివాహ మాడారు. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. భర్త ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతు రాలైనారు. అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848 లో భర్త జ్యోతిరావుతో కలిసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించారు. ఆ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతిక దాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు. బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చే వారు. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా "నా విధిని నేను నిర్వహిస్తున్నాను" అని చెప్పే వారు. ఆమె సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ సమయం లోనే సహకారం గుర్తింపు లభించాయి. ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటా యించాడు. కొంత మంది పుస్తకాలు సేకరించారు. మోరోవిఠల్, వాల్వేకర్, దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు సహకరించారు. 1851లో మరో పాఠశాల ప్రారంభించారు. ఉపాధ్యాయురాలిగా

అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు లాంటి హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను, సనాతన సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయు రాలుగా పాఠశాలలు ప్రారంభించి,12 మే 1848న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమె. కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యను అందించారు. దళితుల, స్త్రీల విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏళ్ళు మాత్రమే. ఆమె జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొనడమే కాక, 1849లో పూలే, సావిత్రీబాయి దంపతు గృహ బహిష్కారానికి గురి అయినారు.

సామాజిక విప్లవకారిణిగా ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవామండల్ పేరున మహిళా సంఘాన్ని కూడా స్థాపించింది. లింగ సమస్యలకు తోడుగా, కుల పితృస్వామ్య వ్యవస్థల అణచి వేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారిత కోసం ఆ సంస్థ కృషిచేసింది. కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873 లో తన భర్త మహాత్మా పూలేతో కలసి "సత్యశోధక్ సమాజ్ "ను ప్రారంభించి బాల్య వివాహాలకు, మూఢ నమ్మకాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా, వితంతువు పునఃర్వివాహాల కొరకు అసమాన వ్యవస్థకు వ్యతి రేకంగా బలమైన ఉద్యమం నడిపారు. బాల్యం లోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్లు పోసి వారి కళ్లల్లో వెలుగు చూసారు. అలా పురుడు పోసుకుని తన వద్దేవదిలేసి పోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకున్నారు. యశ్వంత్ గా నామకరణం చేసి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేసారు. వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించి, క్షురకులను చైతన్య పరిచి వితంతువులకు శిరో ముండనం చేయబోమంటూ క్షురకుల చేత 1860లో సమ్మె చేయించారు. తరువాత 1873 సెప్టెంబరు 24న "సత్యసోధక్ సమాజ్" అనే సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి, ఉద్యమాన్ని నడిపారు. ఆ సత్యసోధక్ సమాజ్ మహిళా విభాగం సావిత్రీబాయి నేతృత్వంలో నడిచేది. వివాహాలు వంటి శుభ కార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సంస్థ ప్రారంభించింది. 1873 డిసెంబరు 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో సత్యసోధక్ సమాజ్ ఆధ్వర్యన సావిత్రీబాయి వివాహం జరిపించారు.1868 నుంచి సావిత్రీబాయి అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870లో ఒకసారి 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడి నప్పుడు పూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యం. కరువు వాతపడిన కుటుంబాల లోని అనాథ బాలలను దాదాపు 2,000 మందిని అక్కున చేర్చుకున్నారు. తమ పాఠశాల ల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించా రు. సావిత్రిబాయి సంఘ సంస్కర్తగానే గాదు, రచయిత్రిగా కూడా పేరెన్నిక గన్నా రు. 1854లోనే ఆమె తన కవితా సంపుటి 'కావ్యఫులే'ను, మరో కవితా సంపుటి 'పావన కాశీ సుభోధ్ రత్నాకర్'ను 1891లో ప్రచురించారు. ఆమె ఉపన్యాసాల్లో కొన్ని 1892లో పుస్తక రూపంలో వచ్చాయి.జ్యోతీరావు పూలే 1890 నవంబరు 28న మరణించడంతో సావిత్రీబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగి పోయి కూడా, దుఃఖంలోనుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. భారతదేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇదే. పూలే మరణాంతరం సత్యసోధాక్ సమాజ్ భాధ్యతను స్వీకరించి నడిపించారు. 1897 లో ప్లేగు వ్యాధి, పూణే నగరాన్ని వణికించింది. నగరమంతా ఎడారిగా మారింది. జనమంతా దగ్గర్లోని అడవుల్లోకి పారిపోయారు. అయినా సావిత్రీబాయి పూలే కొడుకు యశ్వంత్ తో కల్సి వ్యాధి గ్రస్తులకు సేవ చేసారు.1896–97లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని దళితులు పేదలకు జోలెపట్టి విరాళాలు సేకరించి అందించారు. ప్లేగువ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు. 1890వ దశకంలో ప్లేగు వ్యాధి బారినపడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు. దుర్భరమైన కరువు పరిస్థితుల్లో కూడా రోజుకు 2 వేల మంది పిల్లలకు భోజనాలు పెట్టించారు. ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి కులాలకి చెందిన దళిత చిన్న పిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడారు. చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకు సోకి మార్చి 10, 1897 లో మరణించారు. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ అంత్యక్రియలు జరిపించాడు. సావిత్రి బాయి జయంతిని భారతదేశ "మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం"గా జరుపు కుంటారు. 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా స్టాంపును విడుదల చేసింది. పూణే విశ్వ విద్యాలయానికి సావిత్రిబాయి పేరు పెట్టారు.

# అమలైకాదశి ప్రాశస్త్యం



హిందూ దేశంలో ఏటా జరుపుకునే పబ్బాలలో, పండగలలో ఒక్కొక్కనాడు ఒక్కో వృక్ష పూజ ఆచరణలో ఉంది. బిల్వపత్రం, శమీ వృక్షం, ఆమ్రపుష్పం, అలాగే అమలక ఫల విని యోగం చేయడం సాంప్రదాయసిద్ధంగా వస్తున్నది. కార్తీకం నుండి చైత్రం వరకు ఆరు మాసాలలో అమలకిని పచ్చి దానిని ఏదో విధంగా వాడాలని పెద్దల నిర్దేశం. ఏడాదిలో వచ్చే ఏకాదశులు విష్ణువు చర్యలను బట్టి శయ నైకాదశి, పరివర్తనైకాదశి, ప్రబోధిన్యేకాదశిబీ వ్రత నియమాలను బట్టి నిర్జలైకాదశి, ఫలైకాదశి, వీర పూజనాన్ని బట్టి భీష్మైకాదశి, ఇంద్రైకాదశి ఏర్పడగా, ఒక "పండు" (ఉసిరిక)తో సంబంధించి ఏర్పడింది ఒక్క అమలకి ఏకాదశి మాత్రమే. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్షంలోని ఏకాదశి తిథి నాడు అమలకీ ఏకాదశి ఉపవాసం పాటిస్తారు. ఫాల్గుణ మాసంలో హోలీ పండుగకు ముందు వచ్చే ఏకాదశిని అమలక ఏకాదశి లేదా అమలకి ఏకాదశి అంటారు. ఈ రోజు ఉసిరి చెట్టుకు విశేష పూజలు చేస్తారు. విష్ణు మూర్తి ఈ రోజు ఉసిరి చెట్టులో కొలువుతీరి ఉంటాడని పురాణాలు చెపుతున్నాయి. అంతేకాదు లక్ష్మి దేవి, కుబేరుడు ఈ ఏకాదశి రోజున ఉసిరి చెట్టు సమీపంలో నివాస ముంటారని ప్రతీతి. రాధా కృష్ణులు కూడా హోలికి ముందు వచ్చే ఈ ఏకాదశి రోజున ఉసిరి చెట్టు కింద రాసలీలలాడుతూ ఉంటారని మన పురాణగాథలు చెపుతున్నాయి.స్మృతి కౌస్తుభం, కృత్యసార సముచ్చయం, తిథితత్వం మున్నగు గ్రంథాలు కార్తీక మాసంలో అమలకి వృక్ష మూలాన ఉసిరిక కాయలతో, ఉసిరిక పత్రితో దైవారా ధన చేయాలని, తులసితో పాటు కాయతో కూడిన ఉసిరిక కొమ్మను పూజించాలని, ఉసిరిక చెట్టు నీడన అన్నం వండాలని, ఉసిరిక పండ్లు కలిపిన నీటితో స్నానం చేయాలని, పూర్ణిమ నాడు ఉసిరిక ఫల దానం చేయాలని, శిరస్సు, ముఖం హస్తం, దేహమందు ఉసిరిక పండు ధరించా లని వివరిస్తున్నాయి.

ఉసిరిక చెట్టు నీడ సోకే కొలనులో స్నానం చేయాలని, ఉసిరిక మాని కింద అరుగుమీద ఆవాసం, పూజ, భోజనం చేయాలని పెద్దల ఉవాచ, అలాగే ఫాల్గున మాసంలో మళ్ళీ ఉసిరిక వినియోగం ఉంది. "అమలకే వృక్షే జనార్ధనః" అని అమదేర్ జ్యోతిషి మున్నగు గ్రంథాలు పేర్కొంటున్నాయి. అమ లక వృక్షం జనార్ధన స్వరూపమని, దాని కింద ఏకాదశి వ్రతాన్ని ఆచరించాలని శాస్త్ర వచనం. ఫాల్గుణ శుక్ల ద్వాదశి నాడు అమలకీ వ్రతం చేస్తారని చతుర్వర్గ చింతామణి తెలుపుతున్నది. సంస్కృతంలో అమలకానికి గలపర్యాయ పదాలు...అమలకం గుణమును ధరించునదిబీ ధాత్రి – దాది వంటిదిబీ వయస్థ – వయస్సున నిలుపునదిబీ ఫలరవ – సారవంత మైనది. అమృత – అమృతం వంటిది. శీతఫలి – శీతవీర్యము కలది. ప్రాణమును నిలుపునది కనుక ఉసురుకాయ అనునది సార్ధక నామ మని కొందరి భావన.ఒక పేద ఇల్లాలు ఉసిరికాయలు భిక్ష పెట్టగా, ఆది శంకరులు కనక ధారాస్తవం చెప్పి బంగారు ఉసిరి కాయల వర్షం కురిపించారని చెపు తారు. ఇక వైద్యోపయోగానికి వస్తే... షడ్రసాల్లో ఉప్పు తప్ప మిగతా అన్ని రసాలు దీనిలో ఉన్నాయి. ఇది మహత్తర ఓషధీ గుణం కలది. అమృతా ఫలమనే గ్రంథంలో దాని ఔషధీ గుణాలు, ఫల జాతులు గ్రంథంలో సర్వాంగా ల యొక్క వైద్య, పారిశ్రామిక ఉపయోగాలు, వాగ్భటంలో దీని రసాయనిక, కాయకల్పాది చికిత్స ఉపయోగాలు విపులీకృతమై ఉన్నాయి."కరతలామలకము" అనే సామెత తెలియని వారుండరు. అనగా అరచేతిలోని ఉసిరి కాయ. ప్రాచీన ఆర్యజ్యోతిర్విద్వాంసులు ఉసిరి కాయను భూగోళమునకు ఉపమగ చూపించారు. అంటే అరచేతి అమలకము వలె గోళ సర్వస్వము ను తెలుసుకున్న వారైనట్లు చెప్పారు. విషయ పరిజ్ఞానం సంపూర్ణంగా ఉంటే కరతలామ లకమనే సామెతను ఉపయోగి స్తారు. సర్వ ప్రపంచ సదృశమై, భగవత్ స్వరూపమై ఉన్నందునే అమలకము దానము నకు ముఖ్యముగా వ్యవహరించ బడుతున్నది.

# ధర్మపురి యముడు.. అకాల మృత్యుహారుడు...



"భూషణ వికాస శ్రీధర్మ పుర నివాస, దుష్ట సంహార నరసింహ దురితదూర'' అనే మకుటంతో భక్తాగ్రేసరుడు శేషప్ప రాసిన నరసింహ శతక పద్యాల మాధుర్యాన్ని ఆస్వాదించని తెలుగువారుండరంటే అతిశయోక్తి లేదేమో. భారతీయ ప్రాచీన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు పట్టుకొమ్మగా, హైందవ సనాతన సంప్రదాయాలకు నెలవుగా, అనాది కాలంగా హైందవ ధర్మ ప్రచార కేంద్ర బిందువుగా, పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి ముక్తి ప్రదా యినిగా విరాజిల్లుతున్నది... జగిత్యాల జిల్లాలోని గోదావరీ తీరస్థ సుప్రసిద్ధ తీర్థమైన ప్రాచీన ధర్మపురి పుణ్యక్షేత్రం. తెలుగు నేలపై సుప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా, దక్షిణ కాశీగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, హరిహర క్షేత్రంగా, పౌరాణిక ఐతిహాసిక, చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్నదీ క్షేత్ర రాజం. బ్రహ్మండ, స్కందాది పురాణాలలో ధర్మపురి క్షేత్ర ప్రాశస్త్యం ప్రశంసించ బడినది. ఈక్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. భారతావని లోనే అరుదుగా, అపురూపంగా ధర్మపురి క్షేత్రంలో వెలసిన "యమ ధర్మరాజును దర్శిస్తే యమపురి ఉండబోదని" ప్రతీతి. హిరణ్యకశిపుని సంహారానంతరం, ఉగ్ర నారసింహుని శాంతింప జేసేందుకై బ్రహ్మాది దేవతలు పుణ్య తీర్థమూ, పవిత్ర క్షేత్రమూ అయిన ధర్మపురిలో తపో, యజ్ఞ, ధ్యానాది సత్కర్మల నొనరించినట్లు స్థల పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. ఒకానొక సమయాన యమ ధర్మరాజు, తన లోకమునందు అనేక నరక బాధలను అనుభవించు చున్న పాపులను గాంచి, నిట్టూర్పులు విడిచి, తనలో తను ఇట్లు విచారించెనని, పుణ్యాత్ములను దర్శించినచో పుణ్యము, పాపాత్ములను చూసినచో పాపమే లభించునని, నిత్యము పాపులను దర్శించుటచే తనకు పాప సంచయమే కలుగు చున్నదని, తన యందు స్వయంకృత పాప మనునది ఏమాత్రము లేకున్ననూ, పాపుల నిత్య దర్శనముతో మనశ్శాంతి కలుగడం లేదని తలంచి, మనశ్శాంతిని పొందుటకు పుణ్య క్షేత్ర దర్శన ప్రయాణ ఉన్ముఖుడై, సమస్త క్షేత్రముల తిరిగి చివరకు ధర్మపురికి ఏతెంచెనని, ఈ క్షేత్రమున గోదావరి నదీ స్నానమాచరించగనే యమునకు మనశ్శాంతి కలుగెనని, పాపాత్ముల దర్శన దోషములు తొలగెనని, బ్రహ్మాండ, స్కాంద పురాణాంతర్గత ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం ఆధారంగా నైమిశారణ్యంలో సూత పౌరాణికుడు, శౌనకాది మహర్షులకు వివరించినట్లు, నారదుడు పృథు మహారాజుకు క్షేత్ర మహిమను తెలిపినట్లు వివరించ బడింది. యమ ధర్మ రాజు నృసింహుని మందిరాని కేగి చేసిన పూజలకు ప్రసన్నుడైన నారసింహుడు, యమ ధర్మరాజును తన సన్నిధిలో నివసించుమని తెలిపెనని, యముడు గోదావరిలో స్నానమాచరించిన స్థలమునకు ''యమకుండ''మని పేరు కలుగునట్లు, అచట స్నానమాచరించి నృసింహుని పూజించు వారికి యమలోక బాధలు కలుగ కుండునట్లు, సర్వపాప విముక్తి కలుగునట్లు నరసింహుడు వరమిచ్చినట్లు, యమ ధర్మరాజు తన అంశ రూపమును శ్రీనరసింహ మందిర పురోభాగమున నిలిపినట్లు పురాణాలు విశదీకరిస్తున్నాయి. లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో యోగానంద నరసింహ ప్రధానాలయం ముందు భాగాన ఉంది యమ ధర్మరాజు మందిరం. కోరలతో, యమ దండాన్ని ధరించిన భీకరాకార ఆరు అడుగుల భారీ విగ్రహం ఇందుంది. 'దక్షిణాభి ముఖీగంగా, యత్ర దేవో నృకే సరీ, తత్రశ్రీర్విజయోర్భూతిః, కాశ్య యశ్యత గుణం భవేత్" అని దక్షిణాభి ముఖియై ప్రవహిస్తున్న గోదావరి తీరస్థమైన ధర్మపురి క్షేత్రం విశిష్టతను కలిగి యున్నది. వేరెచ్చటనూ కానరాని విధంగా, ధర్మపురి క్షేత్రం వద్ద గోదావరి దక్షిణ వాహినిగా ప్రవహిస్తున్నది. అష్ట దిక్పాలకులలో ఒకరైన యముడు దక్షిణ దిశాధిపతి. అంతేకాక గ్రహాల దృష్ట్యా కుజుడు దక్షిణ దిశాధిపతి. కుజ గ్రహానికి మూలాధిపతి నరసింహుడని పరాశరుడు "బృహత్ పరాశర హెూరా శాస్త్రం" నందు నుడివి ఉన్నాడు. కనుక ధర్మపురిలో దక్షిణ వాహిని.యైన గౌతమి యందు దక్షిణాభి ముఖులై, స్నానాలు ఆచరించి, నరసింహుని దర్శిస్తే నరక బాధలుండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇంతటి ప్రాధాన్యతను సంతరించికున్న ధర్మపురిలో వెలసిన యమ ధర్మరాజునును దర్శించే భక్తుల సంఖ్య నానాటికీ అధిక మవుతున్నది. ఇటీవల సంభ విస్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అధర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్యసూక్త" ప్రత్యేక పూజాదులలో అంతర్భాగంగా అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్త పఠనాలు, జ్వరహర స్తోత్రం, రోగ నివారణ సూక్తాలు,యమాష్టకాది పూజలలో పాల్గొనేందుకై సుదూర ప్రాంతాల నుండి భక్తులు క్షేత్రానికి విచ్చేస్తున్న భక్తుల సంఖ్య నానాటికీ అధికమవుతున్నది. మార్చి 10నుండి 22వ తేదీ వరకు 13రోజులపాటు నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ నరసింహ శ్రీ వేంకటేశ్వర స్వామి వారల వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా యమ ధర్మరాజు దర్శనం, అపమృత్యు నివారణకు యమ గండా దీపంలో నూనె సమర్పించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన నున్నారు.

# విభాగ న్యాయం మరియు దాని అనువర్తనాలు

విభాగ న్యాయం ఏవేని మూడు సంఖ్యల మధ్య సంబంధాన్ని తెలుపుతుంది. బొమ్మ 1 చూడండి. మనం పాఠశాలలో చదువుకునే బీజ గణితం అంతా ఈ సంఖ్యల మధ్య సంబంధాల మీదనే ఆధారపడి ఉంటుంది. అవి – సంకలన ధర్మాలు అయిన


సంవృత ధర్మం
స్థిత్యంతర ధర్మం
సహచర ధర్మం
సంకలన తత్సమాంశము
సంకలన విలోమము

గుణాకార ధర్మాలు అయిన

సంవృత ధర్మం
స్థిత్యంతర ధర్మం
సహచర ధర్మం
గుణకార తత్సమాంశము
గుణకార విలోమము

విభాగ న్యాయం బొమ్మ 1 లో చెప్పినట్టుగా ఏవేని మూడు సంఖ్యల సంకలనం మరియు గుణకారం ఫలితాలను కలుపుతుంది.

ఈ విభాగ న్యాయం వాడుతూ కొన్ని గుణకారాలను కేవలం తీసివేతలుగా మార్చివేయవచ్చు. దీన్ని మనం రేపు చర్చిద్దాం ఉదాహరణలతో సహా. విభాగ న్యాయం అనేది సంఖ్యల లక్షణం. అన్ని సంఖ్యలకు వర్తిస్తుంది. సహజ సంఖ్యలు కావచ్చు, పూర్ణాంకాలు కావచ్చు,




పూర్ణసంఖ్యలు కావచ్చు, భిన్నాలు కావచ్చు, ధనాత్మకం కావచ్చు, ఋణాత్మకం కావచ్చు, కరణీయ సంఖ్యలు కావచ్చు, అకరణీయ సంఖ్యలు కావచ్చు. (బొమ్మ: 2 మరియు బొమ్మ:3).

సీతా రామ రాజు సనపల

# ఉపాధిలో బోగస్ హాజరుతో డబ్బులు స్వాహా..

- అధికారుల పరిశీలనలో బయటపడనున్న ఉపాధి దందా
- ఉపాధిలో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట పడేనా...?





భద్రాద్రి కొత్తగూడెం మార్చి 09 (ఉదయం ప్రతినిధి)భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పథకం పేద ప్రజలకి ఒక ఏడాదిలో కనీసం వంద రోజులు ఉపాధిని కల్పించాలనే లక్ష్యంతో చేపట్టారు కానీ ఈ పథకం అవినీతిదారులకు, దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్నట్లుగా అవకాశం ఉన్నప్పుడే దోచుకోవాలి అన్న రీతిలో దోచుకుంటున్నారు. ఇలాంటి అక్రమాలు జరగకుండా ఉండడానికి ప్రభుత్వం ఎంత పకడ్బందీగా కార్యచరణ చేస్తున్న వారి అక్రమాలు మాత్రం ఆగట్లేదు ఉపాధి హామీ పథకంలో ప్రధానంగా మెట్లదే హవా నడుస్తుంది. పనికి వచ్చిన వాళ్ళకి హాజరు వేస్తారు రాని వాళ్లకు కూడా వేస్తారు. కొంతమంది పనికి రాకుండా ఇంటి దగ్గర ఉండే వారి ఉపాధి ఉద్యోగ కార్డు పై హాజరు వేస్తూ డబ్బును స్వాహా చేస్తున్నారన్న సమాచారం. కొత్తగా ఉపాధి కావాలంటే ముందుగా కొంత రుసుము ఇవ్వాలని మళ్లీ దాంట్లో కూడా వారికి అనుగుణంగా ఉన్నవారికి వారి దగ్గర వారికే ఇస్తారని ప్రజలు అనుకుంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీల వద్ద నుంచి కొంత రుసుము తీసుకొని వారు పని చేసినా చేయకపోయినా చూసి చూడనట్లుగా వదిలేసి కొంత రుసువు చెల్లిస్తే చాలు కొలతలు వస్తాయి హాజరు పడుతుంది వారంలో డబ్బులు పడతాయి అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇలా ఉపాధి హామీ పథకంలో కూలీల దగ్గర వచ్చే కొంత రుసుము కు మేటిలు కక్కుర్తి పడి కూలీలు సమయానికి వచ్చిన రాకపోయినా పని చేసినా చేయకపోయినా చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో పని ప్రదేశంలో ఉపాధి కూలీలు తప్ప అక్కడ ఎవరు అధికారులు కానీ మేటి గాని ఉండని పరిస్థితి కూలీలకి ఏదైనా ప్రమాదం జరిగిన అంతేనా. ఇలా ఒక చిన్న గ్రామపంచాయతీలోనే ఇంత జరుగుతుంటే అన్ని పంచాయతీల్లో ఇలానే నడుస్తే ప్రభుత్వానికి ఎంత నష్టం వస్తుందనేది అంచనా వేయలేం...వివరాల్లోకి వెళితే చుంచుపల్లి మండలంలో గల గౌతమ్ పూర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో బోగస్ హాజరులతో డబ్బులు స్వాహా చేస్తున్నారన్న సమాచారంతో ఉదయం దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం.. గౌతమ్ పూర్ పంచాయతీ ఉపాధి హామీ పథకంలో పనిచేయకుండా ఇంటి వద్ద ఉన్న కొందరి ఉద్యోగ కార్డును పనిచేస్తున్నట్లుగా హాజరు వేస్తూ గత కొన్ని రోజులుగా డబ్బులు స్వాహా చేస్తున్నారు. ఇలా ఉపాధి లో పనికి రాకుండానే హాజరు ఎవరు వేస్తున్నారు. ఇలా ఎన్ని రోజులుగా సాగుతుంది ఎంత మొత్తంలో అవినీతి జరిగిందో అధికారుల పరిశీలనలో తెలియాల్సి ఉంది. ఈ విషయంపై పని ప్రదేశం వద్దకు వెళ్లి ఉదయం ప్రతినిధి మేటి నీ వివరాలు అడగగా అలా పనికి రాకుండా ఉండే వారికి మేము హాజరు వేయలేదు అలా వెయ్యము అని చెప్పగా ఆ విషయంపై టెక్నికల్ అసిస్టెంట్ ను పని ప్రదేశానికి ఒకసారి వచ్చి ఇక్కడ జరిగే అవకాతవకాలను గురించి చూడడానికి రమ్మని కోరగా వచ్చి నేనేం చేయాలి అంటూ కూలీల హాజరు విషయం గురించి నాకు సంబంధం లేదు ఏదైనా ఉంటే పంచాయతీ సెక్రెటరీ నీ అడగండి అని అన్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా ఉండవలసిన ఉద్యోగులు ఇలా ఒక్కొక్కరు విషయాన్ని చెప్పకుండా అలాంటి తప్పులు ఏమి జరగట్లేదు అని మబ్బ పెట్టడం గమనార్హం. ఇలా ఒక్కరి ఉద్యోగ కార్డు కాకుండా ఇంకా చాలామంది వే హాజరు వేస్తూ డబ్బులు స్వాహా చేస్తున్నారన్న సమాచారం. ప్రతిరోజు రెగ్యులర్ గా పనికి పోయే వారి సంఖ్య తక్కువ ఉంటే జీతాలు తీసుకునే వారి సంఖ్య మాత్రం చాలానే ఉంటుంది. జాబ్ కార్డులు ఉండి వేరే పనులు చేస్తున్న వారికి కూడా వెళ్లకుండానే జీతాలు పడుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలా గ్రామపంచాయతీలో ఇంత అవినీతి జరుగుతున్న పంచాయతీ సెక్రెటరీ తమకు ఏం తెలియదు అన్నట్లుగా వ్యవహరించడం చర్చనీయాంశం. ఈ విషయంపై అధికారులు స్పందించి ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలను వెలికి తీయాలని ప్రజలు కోరుకుంటున్నారు గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ని వివరణ కోరగా....

గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకల గురించి ఉదయం ప్రతినిధి సెక్రటరీని వివరణ కోరగా మా పంచాయతీలో పనికి రాకుండా హాజరు వేయడం లాంటివి ఏం జరగట్లేదు అలా ఏం జరగదు అని అన్నారు . .చుంచుపల్లి మండల ఎంపీడీవో వివరణ కోరగా....

గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకల గురించి ఎంపీడీవో ను వివరణ కోరగా గౌతమ్ పూర్ గ్రామపంచాయతీలో కొంతమంది పనికి వెళ్లకుండానే వారి హాజరు వేస్తూ డబ్బులు స్వాహా చేస్తున్నారు అన్న విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయంపై పూర్తిగా పరిశీలించి గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ ఉపాధి పథకంలో అవినీతి జరిగినట్లయితే వారిపై చర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ వీధుల్లో బాధ్యత రహితంగా ఉండాలని ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకాతవకలు జరగకుండా చూసుకోవాలని చుంచుపల్లి మండలం ఎంపీడీవో సుభాషిని అన్నారు.

# పరిశ్రమల విషవాయువుల నుండి ప్రజలను కాపాడండి...

: మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు




కుత్బుల్లాపూర్, మార్చి 9,(ఉదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో బాచుపల్లి పరిసర ప్రాంతాలైన బొల్లారం, కాజీపల్లి, బొంతపల్లి, జిన్నారం, పాసిమైలారం, మొదలగు పారిశ్రామిక వాడల నుంచి నిబంధనలకు విరుద్ధంగా శుద్ధి చేయకుండా విషవాయువులను విడుదల చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటామాడుతున్న పరిశ్రమలను నిలువరించడంలో నిర్లక్ష్య ధోరణితో పూర్తిగా వైఫల్యమైన పొల్యూషన్ బోర్డ్ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి సంబంధిత ఫ్యాక్టరీల పైన చర్యలు తీసుకొని వాటిని ఇక్కడ నుంచి తరలించాలని డిమాండ్ చేస్తూ సుమారు 2000 మంది ప్రజలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టు ఉన్న పరిశ్రమలు నిబంధనలకు విరుద్ధంగా విష వాయువులను ఎటువంటి శుద్ధి చేయకుండా గాలిలో వదులుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని విష వాయువులతో వృద్ధులు, పిల్లలు, మహిళలు పలు రకాల శ్వాస, ఆరోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పిసిబి అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వహించాలని లేనిఎడల వారి ఆఫీసును ముట్టడించి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేసి ముందుకు తీసుకువెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకట సుబ్బారావు, రామారావు, శ్రీలక్ష్మీ, నందకిషోర్, రవి, కార్పొరేషన్ ప్రజలు, వివిధ కాలనీలా సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి.





ఖానాపురం మార్చి 9 ఉదయం ప్రతినిధి.మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుని భార్య ఎద్దు ధనలక్ష్మి కుమారుని వివహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరై నూతన వధూవరులు ఎద్దు చితేష్ యాదవ్ కృష్ణలేఖ లపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, నాయకులు వల్లెపు శ్రీను, బోడ పూలునాయక్, తేజావత్ బాలు, ఏషబోయిన పురుషోత్తం, భూషబోయిన రాజు, ఆబోతు రాజు, దబెటి ఉపేందర్, బొల్లు మురళి, తొట్ల వెంకటేశ్వర్లు, గొంది నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు జయప్రదం చేయండి



సంగెం మార్చి 9 ఉదయం ప్రతినిధి వంజర పల్లి లో జరిగిన వరంగల్ డివిజన్ యంసిపిఐ యు కార్యకర్తల సమావేశంలో యంసిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు మేరకు వరంగల్ డివిజన్ పార్టీ సభ్యుల జనరల్ బాడీ సమావేశం సంగెం మండలంలోని వంజరపల్లి గ్రామంలో పార్టీ సీనియర్ డివిజన్ నాయకులు కామ్రేడ్ బండి బుచ్చయ్య అధ్యక్షతన వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంసిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు యంసిపిఐ యు వ్యవస్థాపక నేత కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 1926 సంవత్సరంలో మే 12 వ తేదీన నేటి సూర్యాపేట జిల్లా ఏపూరు గ్రామంలో జన్మించరు.వారి జన్మించి వంద సంవత్సరాలు అవుతున్నా సందర్భంగా యంసిపిఐ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మే 12 నుంచి శతజయంతి వార్షికోత్సవాలు మచ్చా పూర్ స్తూపం వద్ద ప్రారంభం అయి సంవత్సరం మొత్తం సాగుతాయి అని ఈ సంవత్సరం కాలం అమరజీవి కామ్రేడ్ ఓంకార్ ప్రజల కోసం చేసిన అనేక పోరాటాల ఘట్టాలను ప్రజలకు వివరించి దోపిడీ పాలకవర్గం కు వ్యతిరేకంగా, మనిషి ని, మనిషి దోపిడీ చేసే ఈ వ్యవస్థ ను మార్చే ప్రజా సమరశీల పోరాటాల నిర్వహణకు పూనుకోవాలి అని పిలుపునిచ్చారు. మే12 వ తేదీన యంసిపిఐ యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మచ్చాపూర్ స్తూపం వద్ద జరిగే శతజయంతి సభ కు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ దేశంలో యంసిపిఐ యు ఏర్పడి 41 సంవత్సరాలు అవుతుందని ఈ సమయంలో పార్టీ అనేక నిర్బంధాలు కేసులు, జైలు జీవితాన్ని ఎదుర్కొంటునే ఆణి ముత్యాలు లాంటి 150 మందికి పైగా ముఖ్య నాయకులు కార్యకర్తలు హత్యలకు గురయ్యారు అని రక్త తర్పణం తో ఏర్పడ్డ నీతి నిజాయితీ పార్టీ యంసిపిఐయు అని దీని నాయకులు కామ్రేడ్లు ఓంకార్,బి యన్, సోమ రాజన్న, పోగుల ఆగయ్య,పోలం గోపాల్ రెడ్డి అవుతారు తప్ప మరెవరో కారని కార్యకర్తలు అందరూ యంసిపిఐ యు పార్టీ ని నిర్మాణం ను బలపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ములుగు జిల్లా కార్యదర్శి గుండె బోయిన చంద్రయ్య, పార్టీ జిల్లా, డివిజన్ నాయకులు యండి ఇస్మాయిల్,బత్తిని కుమారస్వామి, గూడ సురేష్, సోమిడి రవి,దండు ఆదినారాయణ, జిగ్ర కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



బయ్యారం(ఉదయం ప్రతినిధి)మార్చి 9.బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1972-73 ఎస్ఎస్సీ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విద్యాబుద్దులు నేర్పిన ఆనాటి వారి గురువులు తిరుమల వెంకటరెడ్డి, పోటు నారాయణ రావు, మోహన చారి లను ఆహ్వానించి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు. ఆ తర్వాత ఉపాధ్యాయులను, బయ్యారం ఎమ్ఈఓ దేవేంద్ర చారి లను పూలవమాల, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం యువత పాటుపడాలని జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా కూడా తల్లిదండ్రులను, గురువులను మర్చిపోవద్దన్నారు. అనంతరం గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వై. పట్టాభి రామయ్య, వి. సాంబశివరావు, ఆర్ వి. ప్రసాదరావు, కత్తి. ఉమామహేశ్వరరావు, ఎన్. సాంబశివరావు, వేమిశెట్టి. చంద్రశేఖర్, సుధారాణి, సరోజిని ,అమృత,బి.రాంబాబు,ఎస్.వెంకటేశ్వర్లు, సి హెచ్. సరోత్తం రెడ్డి, వన్నం. రామారావు, బాబురావు,కె.వెంకటేశ్వర్లు,జారే.బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రాయల రవన్నకు విప్లవ జోహార్లు.

-ప్రతిఘటనోద్యమాలతో ముందుకు తీసుసుకుపోదాం.
-నందగిరి వెంకటేశ్వర్లు.



బయ్యారం(ఉదయం ప్రతినిధి)మార్చి 9.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రతిఘటనో ద్యమ పోరాట సారధి విప్లవదిశాలి కామ్రేడ్ రవన్న రాష్ట్ర కార్యదర్శిగా.కేంద్ర కమిటీ సభ్యులుగా సుదీర్ఘకాలంపని చేస్తూ తుది శ్వాస వరకు అజ్ఞాత జీవితం చేపట్టి ప్రతిఘటనోద్యమంలో కీలకపాత్ర పోషిస్తూ ప్రతిఘటనోద్య మాలను నిర్మించిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ నేడు వెంకట్రాంపురం కామ్రేడ్ దొరన్న స్మారక భవన్లో బయ్యారం ఎస్ డి ఎల్ సి సభ్యులు రామచంద్రుల మురళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ రవన్న విద్యార్థి దశలోనే విప్లవ రాజకీయాల్ని పునికి పుచ్చుకొని కామ్రేడ్ చారుముజుందార్ రాజకీయాలతో ప్రభావితమై పార్టీలో పనిచేస్తూ 1968లో దేశాన్ని అట్టుడికించిన విప్లవోద్యమంలో కొత్త నాయకత్వాన్ని అందించారు. అలా రగిలిన నిప్పురవ్వ కామ్రేడ్ రవన్న చారు ముజుందార్ రాజకీయాలతో ప్రభావితమై తన డిగ్రీ మూడవ సంవత్సరం చదువును వదిలేసి అజ్ఞాత జీవితం చేపట్టాడు. అప్పటినుండి కామ్రేడ్ రవన్న 2016 మార్చి 9 న తను తుది శ్వాస వదిలే వరకు 47 సంవత్సరాలు కఠిన కఠోర రహస్య జీవితాన్ని కొనసాగించాడు కామ్రేడ్ రవన్న గోదావరిలోయ గిరిజన రైతాంగ పోరాటానికి సారధ్యం వహించాడు. సుదీర్ఘ కాలం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా. కేంద్ర కమిటీ సభ్యులుగా కొనసాగాడు రవన్న సిద్ధాంతాన్ని ఆచరణను సమన్వయంతో నడిపించిన గొప్ప నాయకుడు. కామ్రేడ్ రవన్న కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని మాటల్లోనే కాదు ఆచరించి చూపాడు. కామ్రేడ్ రవన్న లక్ష్యసాధన కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో ప్రజాయుద్ధ పందా మార్గంలో ప్రతిఘటన పోరాటాలు నిర్మించడమే కామ్రేడ్ రవన్నకు నిజమైన నివాళులర్పించిన వారు అవుతామని పిలుపునిచ్చారు. కామ్రేడ్ రవన్నని స్మరించుకుంటూ ఖమ్మంలో తేదీ: మార్చి 11 ఖమ్మంలో జరుగు ర్యాలీని సభను జయప్రదం చేయాలని విప్లవ శ్రేణులను విప్లవ అభిమానులను కోరుతున్నాం. ఈ సభలో నందగిరి సత్యం. బోల్లం సోమక్క, తూముల నరసింహారావు, వల్లాలబిక్షం,అజ్మీరతేజ,కొండ సాయమ్మ,బచ్చలిరత్న,లక్కం చంద్రావు,కొక్కు లక్ష్మి,నాగిరెడ్డి అమ్మ అక్క. సింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన...



కోరుట్ల మార్చి 09 (ఉదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఆదివారం శ్రీ మల్లేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన చేపట్టారు శివలింగం నంది ధ్వజస్తంభములను ప్రతిష్టించారు పురోహితులు

నారంభట్ల నరేష్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులతో వేద మందులొచ్చారణ మధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు ఉదయం నుండి పుణ్యాహవాచనం గర్తన్యసాలు మంత్రస్థాపన విగ్రహ స్థాపన ప్రాణ ప్రతిష్ట కుంకుమార్చన పూర్ణాహుతి కళ్యాణం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు భక్తులకు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు

ఆలయ ప్రాంగణంలో శాంతి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఓం నమశ్శివాయ స్మరణతో

ఆలయమంతా మారుమ్రోగింది భక్తులు

స్వామివారిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేద పండితులు రజక సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మణిపూర్ లో స్తంభించిన జనజీవనం

మణిపూర్ లో మళ్లీ హింసాకాండ చెలరేగడంతో కుకి ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో జనజీవనం స్తంభించింది. సైనిక దళాల అణచివేత చర్యలకు నిరసనగా కుకీ, జో గ్రూప్ లు నిరవధిక బంద్ కు పిలుపునివ్వడంతో ముఖ్యంగా కాంగ్ పోక్పి జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. శనివారం కుకి నిరసనకారులకు, భద్రతాదళాలకు మధ్యజరిగిన ఘర్షణలో ఒకవ్యక్తి చనిపోయాడు, 40మంది గాయపడడంతో కుకీ,జో గ్రూప్ లు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నాయి. చురచందాపూర్, టెంగ్నోపాల్ జిల్లాల్లోని కుకీ ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో నిరసనకారులు రోడ్లపై టైర్లు తగులపెట్టి, భారీ దుంగలను వేసి రాకపోకలను అడ్డుకుంటున్నారు. ఆ రోడ్ల పై అడ్డంకులు తొలగించేందుకు సైన్యం కష్టపడుతోంది. ఇయితే కొత్తగా ఎలాంటి హింసాకాండ జరగలేదు.

ఇంఫాల్ ధిమాపూర్ మధ్య సాగే నేషనల్ హైవే 2 పైనా,

గంఫిపై లోనూ వద్ద అదనపు బలగాలను దించి పహరాను ముమ్మరం చేశారు. కేంద్ర హోం మంత్రి అమితషా ఆదేశంతో జనం రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగేందుకు అనుమతించడంతో ఆ ఆదేశానికి నిరసనగా ఆందోళన చేపట్టిన కుకీ లపై పోలీసులు బాష్పవాయువు ప్రోయగించడంతో ఘర్షణ మొదలైంది. ఈ ఘర్షణలో ఒకరు చనిపోగా, మరో మహిళ, పోలీసుతో సహా 40 మంది గాయపడ్డారు. భద్రతా దళాలకు చెందిన ఐదు వాహనాలు దగ్ధమయ్యాయి. అదనపు బలగాల రాకతో మరింత టెన్షన్ వాతావరణం నెలకొంది. కుకీ-జో గ్రూప్ లకు చెందిన స్థానిక గిరిజన నాయకుల ఫోరం నిరవధిక బంద్ ప్రతిపాదను పూర్తిగా సమర్ధించింది. మైతీ లు చేపట్టిన శాంతి యాత్రను అడ్డుకుంటామని కుకీలు ప్రకటించగా, తగిన పర్మిషన్ లేదంటూ, పోలీసులు కాంగ్ పోక్పి వైపు శాంతి యాత్ర వెళ్లకుండా సెక్మై వద్దనే నిలిపివేశారు.

# హైందవ జాగృతికి కృషి చేస్తా

## వి హెచ్ పి పట్టణ అధ్యక్షులు మురళి బట్టాడ్



నారాయణపేట టౌన్ మార్చ్ 09(వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణంలో హైందవ జాతి జాగృతి కి కట్టుబడి కృషి చేస్తానని నగర విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు
మురళి భట్టద్ అన్నారు.ఆదివారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ మురళి భత్తడ్ వి ఎచ్ పి.అద్యక్షుడు అయిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతు అందరి సహకారంతో హైందవ జాతిని ఏకం చేసి సనాతన ధర్మం పరిరక్షణ కోసం సమిష్టిగా పని చేస్తానని అన్నారు.ప్రాంతాల వారీగా 5 మంది బృందంతో ప్రతిచిందువు గడప తట్టి జాగృతం చేస్తామన్నారు.తనను అధ్యక్షుడుగా ఎన్నుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.తన కర్తవ్యాన్ని తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు.ఈ కార్యక్రమం పరిషత్ సభ్యులు ఉమాకాంత్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద జీవితం ప్రేరణదాయకం

## కోటకొండ గర్వపడేలా వివేకానంద కార్యక్రమం
## నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట టౌన్ మార్చ్ 09(వుదయం ప్రతినిధి)స్వామి వివేకానందుడి జీవితం ప్రతి వ్యక్తికి ఆదర్శమని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. వివేకానందుడి బోధనలు ఆత్మవిశ్వాసానికి, ఉత్తమ జీవితానికి ప్రేరేపితం అన్నారు. నారాయణపేట జిల్లా కోటకొండ లో స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ అర్ధ దశాబ్దపు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సరిగ్గా ఐదేళ్ల క్రితం గవర్నర్ బండారు దత్తాత్రేయ ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. నభూతో న భవిష్యత్తు అనే రీతిలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్మరించుకుంటూ మరోసారి కార్యక్రమం నిర్వహించారు. 2020 మార్చి 8వ తేదీన అంగరంగ వైభవంగా కనివిని ఎరుగని రీతిలో కోటకొండలో విగ్రహావిష్కరణ నిర్వహించారు. దానిని పురస్కరించుకొని యువతలో మరింత ఆత్మవిశ్వాసం ప్రేరేపితం కల్పించాలని లక్ష్యంతో అర్ధ దశాబ్దపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో తమ జీవితాన్ని సఫలం చేసుకోవాలన్నారు. మానసిక ఉల్లాసం విజయాలకు పునాదులు అని గుర్తు చేశారు. బలమైన జీవనమే భవితకు మార్గదర్శనం అని సూచించారు. ప్రపంచ దేశాలు గర్వించేలా ఉత్తమ జీవితం గడిపిన స్వామి వివేకానందుడు తరతరాలకు మార్గదర్శనం అని అన్నారు. ప్రతి విద్యార్థి, యువకుడు తమ జీవితంలో లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. పట్టుదల క్రమశిక్షణ ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, అందుకు వివేకానందుడి జీవితమే ఉదాహరణ అని చెప్పారు. అంతకుముందు స్వామి వివేకానంద విగ్రహానికి గజమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. నవ యువత యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు భారతీయ చరిత్ర చాలా గొప్పదని, దానిని ప్రపంచ దేశాలకు విస్తరించిన వివేకుడు స్వామీజీ అన్నారు. ప్రపంచ మహాసభలలో హిందుత్వం గొప్పతనాన్ని చాటి చెప్పిన మహనీయుడు స్వామీజీ అన్నారు. ఈ దేశంలో పేదరికం, అంటరానితనం అంతరించిపోవాలని లక్ష్యంతో వివేకానందుడు కృషి చేశారన్నారు. నేడు కొనసాగుతున్న మతమార్పిడులను అరికట్టేందుకు పని చేశారన్నారు. ప్రపంచ దేశాలకు భగవద్గీత సారాంశం, సందేశం అందించిన మహనీయుడు అన్నారు. ప్రపంచ దేశాలకు హిందుత్వం గొప్పతనం, విశిష్టతను వివరించిన వివేకానందుడు చిరస్మరణీయుడు అని కొనియాడారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్, నవ యువత యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పగుడాకుల బాలస్వామి ప్రతి యువకుడు లక్ష్యం ఏర్పాటు చేసుకొని పనిచేయాలన్నారు. మన లక్ష్యాలను చేరనీయకుండా కొంతమంది కుట్రలు చేస్తారని, వాటిని అధిగమించినప్పుడే సమాజం లో మన విలువ మరింత పెరుగుతుందన్నారు. నకల్ కొట్టే విధానం మానుకొని సొంత బుద్ధితో పనిచేయాలని సూచించారు.

కార్యక్రమంలో నవ యువత యువజన సంఘం నాయకులు పగుడాకుల రవికుమార్, యంగలి సిద్దు, చెవుల కృష్ణయ్య, యంగలి నవీన్ , బొక్కి సాయిలు, చెవుల రవికుమార్, ఎంగలి సురేందర్, వడ్ల కాలప్ప, జంగం జగదీష్, చెప్ప నరేష్, కిషోర్, చర్లపల్లి ఆంజనేయులు, కమ్మరి మహేష్, బీడీల రాజు, కుమ్మరి వెంకటేష్, చుక్క రాజు ,బొమ్మను పాడు శేఖర్, పగుడాకుల చైతన్య, కంచే కుమార్ ,ఎల్లనోళ్ల రామకృష్ణ, గుండెగొరి కాశీనాథ్, కావలి వెంకటేష్, ఎడ్ల కురుమయ్య, బొల్లు రాము, బొడెం బాలు, తిరుపతి యాదవ్ ,బొమ్మను పాడు రవి, పగుడాకుల కృష్ణ, చుక్క గోవిందు, గాజుల సత్యం, రాము నాయక్, గాజుల శ్రీధర్, తీగలి రాజు, వేపూరు విశ్వనాథ్ రెడ్డి, కావలి వెంకటేష్, కోస్గి కరుణాకర్, కోస్గి దస్తప్ప, నరేష్, చరణ్ రెడ్డి, ఇంతియాజ్, బీడీల లక్ష్మణ్, చెవుల నరేష్, దుబాయ్ రమేష్ గుండెగొరి శ్రీనివాస్, బూనేడు కాశీనాథ్, కుందేళ్ళ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ నుండి అభాగ్యులను చేరదీసిన ఓ తుఫాన్ మెకానిక్ అమ్మోస్



జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామానికి చెందిన ఒక సాధారణ తుఫాన్ మెకానిక్ అమ్మోస్ ప్రతి ఆదివారం గ్రత 23 సంవత్సరాల
నుండి అనాథలకు అభాగ్యులకు రైల్వే స్టేషన్లో బస్టాండ్ లో నిల్వ నీడలేని వారికి అల్పాహారం సేవ అందిస్తూ అందరి ఆదర్శంగా నిలుస్తున్న ఒక సాధారణమైన తుఫాన్ మెకానిక్ సేవ చేయాలని గుణం ఉంటే చాలు డబ్బు హోదా అవసరం లేదు అని నిరూపిస్తున్న
ఓ సాధారణ మెకానిక్ అమ్మోస్ గారికి న్యూస్ పేపర్లో టీవీలలో రావాలని ఎప్పుడూ ఉండదు అయినా అన్న సేవ గురించి మేము తెలుసుకొని ఇలాంటి సేవ చేసేవారు ఉన్నారని అందరికీ తెలియజేయడం కోసం మా యొక్క చిన్న ప్రయత్నం అమ్మ ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో అమ్మోస్ అన్న చేయాలని కోరుకుంటూ మన దగ్గర ప్రాంతాల్లో మీకు తెలిసిన ఎవరికైనా అభాగ్యులు అనాథలు నిరుపేదలు ఉంటే అమ్మోన్ అన్న కు తెలియజేసిన వెంటనే,అమ్మ ఫౌండేషన్ తరుపున నేను ముందు ఉండి సేవ చేయడానికి ముందు ఉంటానని అన్నారు

# విజయవంతమైన కలయిక వాకర్స్ క్లబ్ మేడూరు పాదయాత్ర



మధిర,మార్చి09(వుదయం ప్రతినిధి)విజయవంతమైన కలయిక వాకర్స్ క్లబ్ మేడూరు పాదయాత్ర. ఆదివారం బంజారా కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ల బాల కోటేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం అందరూ శ్రీ ఆంజనేయ స్వామి వారి కండువాలు, జెండాలు పట్టుకొని జైశ్రీరామ్ జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనుకుంటూ ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొన్నారు. మేడూరు ఆంజనేయ స్వామి వారి దేవస్థాన చైర్మన్ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ అర్చకులు సభ్యులందరి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇరుకుల్ల బాల కోటేశ్వరరావు, మైలవరపు వీరభద్రరావు, దోకుపర్తి సత్యంబాబు, అప్పన లక్ష్మీనారాయణ, బోనాల నాగేశ్వరరావు, చీదిరాల రవి కిరణ్, వంగూరి గోపి, తమ్మారపు శ్రీనివాసరావు, మహంకాళి శ్రీనివాసరావు, బండి వెంకటేశ్వర్లు, రాయపూడి నాగభూషణం, ఉప్పునూతల నరసింహారాజు, నాళ్ల నారాయణ, నేరెళ్ల శ్రీనివాసరావు, కన్నేదార చంద్రశేఖర్, చిట్యాల శేషు, పరంకుశం శ్రీనివాసరావు, నాగు బండి వంశీ, మామిడిచెట్టు రమేష్, గడ్డమణుగు భద్రం, తిరుమల టెంట్ హౌస్ శ్రీనివాసరావు, చేదే రామకోటేశ్వరరావు, రమణారావు స్టీల్ కొట్టు, అమరా నాగేశ్వరరావు, కాజా శ్రీనివాసరావు, కాజా రమణారావు, పరాంకుశం మధు, పబ్బతి జగదీష్, వర్ష స్టూడియో రవి, మహంకాళి శ్రీనివాసరావు, చల్లా సత్యనారాయణ, తమ్మవరపు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ నాయకులు అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు...



కుత్బుల్లాపూర్, మార్చి 9,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కుమారుడు యువ నాయకులు కోలన్ అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు వారి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేషన్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు వారిని మర్యాద పూర్వకంగా కలిసి కేక్ కట్ చేయించి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 యువ నాయకులు, మహావీర్ యూత్ అసోసియేషన్ సభ్యులు రాము, తరుణ్, యుగంధర్, దివాకర్, కార్తీక్, ఉదయ్, వెంకటేష్, గాలి శ్రీనివాస్, లడ్డు, గోల్కొండ శ్రీను, గోపి, ప్రేమ్, అనుచరులు సంతోష్ రెడ్డి, సతీష్ రెడ్డి, రమేష్, శ్రీకాంత్, పరశురామ్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలపై హింస అరికట్టాలి: గవరరాజు ధనలక్ష్మి



మధిర,మార్చి09(వుదయం ప్రతినిధి)మండల పరిధి ఖమ్మంపాడు గ్రామంలో (అఖిల భారత మహిళా సంఘం) ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు తేజ వజ్రమ్మ అధ్యక్షతన జరిగాయి.ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఐద్వా మండల కార్యదర్శి గౌరరాజు ధనలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపులు, పని ఒత్తిడి,ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని అన్నారు.ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అమలు చేయడంలో
ప్రభుత్వాలు చిత్తశుద్ధితో లేవని అందువల్లనే ఎలాంటి చట్టాలు వచ్చినప్పటికీ మహిళలపై హింస ఆగటం లేదని అన్నారు. మహిళలు మూఢవిశ్వాసాలతో కాకుండా శాస్త్రీయ ఆలోచన విధానంతో ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బంక యసుమణి,ఐత్వ నాయకురాలు మంగమ్మ, నాగమణి,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మహిళల దినోత్సవం



నారాయణపేట టౌన్ మార్చ్ 09(వుదయం ప్రతినిధి) మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు .
ఆదివారం నారాయణపేట
జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర జరిగిన మహిళా దినోత్సవ సభలో వారు మాట్లాడారు.
జర్మనీ విప్లవ కారిని సోషలిస్టు నాయకురాలు క్లారా జెట్ కిన్ ప్రతిపాదన ప్రకారం డెన్మార్క్ సదస్సులో 1910లో మార్చి 8 ని మహిళా దినోత్సవం జరపాలని నిర్ణయం జరిగిందని తెలిపారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, మెప్మాబి ఆర్పి ,ఐకెపి బివివో ఏ ఎన్ఆర్ఈజీఎస్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిలో పనిచేస్తున్న మహిళలను ప్రభుత్వాలే శ్రమ దోపిడీ గురిచేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.
మహిళా సాధికారత, సమానత్వం గురించి గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ముందు శ్రామిక మహిలకు కనీస వేతనం 45వ లేబర్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల మేరకు 26 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.
సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాటివిటీని అమలు చేయాలని పారితోషికం పేరుతో ఆశలను శ్రమ దోపిడీ నుండి విముక్తి చేసి కనీస వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే 3,000 వేల గౌరవ వేతనం చాలా అన్యాయమైనదని వారికి కనీస వేతనం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ప్రకారం 10 వేలు అందివ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.
మహిళా కార్మికులందరికీ ప్రసూతి సెలవులు అమలు చేయాలని మహిళలపై హింస దాడులను ఆపాలని డిమాండ్ చేశారు.
జగిత్యాల జిల్లాలో ఆషా వర్కర్ పై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
కార్మికులను కట్టు బానిసత్వం నెట్టే నాలుగు కార్మిక కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో
తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నేత కళావతి, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకురాలు యాదమ్మ,వివిధ సంఘాల నాయకులు రాధిక మమత,పార్వతి,మున్వర్,నాంచారమ్మ,,చంద్రకళ,భాగ్యమ్మ, అశ్విని, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల ప్రారంభం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వూ దయం ప్రతినిధి (బోడపాటి వరప్రసాద్ ) రామచంద్రపురం
సెయింట్ యన్ గ్లోరియస్ వారి ఆధ్వర్యంలో
శ్రీ వైష్ణవి జూనియర్ కాలేజ్
రామచంద్రపురం పట్టణంలో
స్థానిక రాజగోపాల్ సెంటర్ ప్రారంభించబడింది
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా గుర్తింపు పొందిన ఈ సంస్థ శనివారం ఉదయం రాష్ట్ర కార్మిక వైద్య బీమా సేవల శాఖామంత్రి
వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం
మరియు పట్టణ ప్రథమ పౌరురాలు గాదంశెట్టి
శ్రీదేవి శ్రీధర్ మరియు పోలిశెట్టి చంద్రశేఖర్
ఇతర ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా
ప్రారంభోత్సవం జరిగింది
విజయవాడ హైదరాబాద్
తరహా విద్యా విధానంతో
రాష్ట్రంలోనూ పేరెన్నిక గన్న నగరాల నుండి
ఉత్తమ అధ్యాపకులను ఎంపిక చేసి
చదువుల కేంద్రమైన రామచంద్రపురం లో
ఉత్తమ విద్యను అందించాలని ఏకైక లక్ష్యంతో
ఇక్కడ విద్యార్థులు అందరూ సుదూర
ప్రాంతాలైన బెంగళూరు హైదరాబాద్
విజయవాడ విశాఖపట్నం వెళ్తున్నారు
వారందరికీ స్థానికంగా ఉత్తమ విద్యను
అందించాలని లక్ష్యంతో
ఈ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని
నిర్వాహకులు తెలిపారు ఎంపీసీ ఈ ఏపీ
సెట్
జేఈఈ మెయిన్ జేఈఈ అడ్వాన్స్ బైపీసీ నీట్ తదితర
కోర్సులను ఆఫర్ చేస్తుంది
ప్రతి విద్యార్థి పైన వ్యక్తిగత శ్రద్ధ
వారానికి రెండుసార్లు పరీక్షలు
తల్లితండ్రులతో టీచర్ల మమేకం
తరగతి గదికి కేవలం 36 మంది మాత్రమే విద్యార్థులతో
విద్యాబోధన
అత్యాధునిక తరగతి గదులు ఏసి కండిషన్ తో 24 గంటలు సిసి టీవీ కెమెరా భద్రాత ఈ సంవత్సరం నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ లో అడ్వాన్స్ బోధన
రామచంద్రపురం పట్టణంలోనే కాక మరియు రాయవరం మండపేట రామచంద్రపురం రూరల్ ప్రాంతాల్లో పేరుపొందిన విద్యాసంస్థల సెయింట్ గ్లోరియా వారి నిర్వహణ క్రమంలో డైరెక్టర్లు
టి శ్రీకాంత్ చంద్రకాంత్ గోవింద్ పి
సుధీర్ ఎస్ తదితరుల పర్యవేక్షణలో అత్యుత్తమ బోధన
ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తల్లితండ్రులు విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# మమత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మమత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్ పి వి వ్యాక్సిన్ డ్రైవ్ 9 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల వయస్సు వారికి నిర్వహించారు సర్వైకల్ క్యాన్సర్ మహిళలకు రాకుండా నివారిస్తుందని మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఖరీదైన వ్యాక్సిన్ ని తగ్గింపు ధరతో మమత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నామన్నారు 150 మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందన్నారు ఈ సందర్భంగా మమత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు పిల్లల వైద్య నిపుణులు మిట్టపల్లి రాజేష్ పలమనాలజిస్ట్ నడిగట్ల సంతోష్ కుమార్ గైనకాలజిస్ట్ నడికట్ల మధు శ్రీ సంతోష్ వివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న మహిళలను సన్మానించారు ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అన్నం లావణ్య డిప్యూటీ తహసిల్దార్ పద్మ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పోతాని శ్రీలత ప్రభుత్వ ఉపాధ్యాయుని కవయిత్రి కటకం కవిత ఎస్బిఐ క్యాషియర్ బండి జ్యోతి పంచాయతీ కార్యదర్శి మిట్టపల్లి మాధురి మహిళా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# కోరుట్ల మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ నూతన కార్యవర్గ ఏర్పాటు



కోరుట్ల మార్చి 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో ఆదివారం కోరుట్ల మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా కటుకం గోవర్ధన్ ఉపాధ్యక్షులు వాజిద్ ప్రధాన కార్యదర్శిగా అల్లే రమేష్ సహాయ కార్యదర్శిగా వడ్లకొండ రమేష్ కోశాధికారిగా మండలోజు అంజయ్య లు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కటుకం గోవర్ధన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను రెండవసారి అధ్యక్షులుగా గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూన్నానని ఎల్లవేళలా సొసైటీకి అందుబాటులో ఉంటూ సొసైటీ అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు ఈకార్యక్రమంలో అధ్యక్షులు కటకం గోవర్ధన్ ఉపాధ్యక్షులు వాజిద్ ప్రధాన కార్యదర్శి అల్లే రమేష్ సహాయ కార్యదర్శి వండకొండ రమేష్ కోశాధికారి మండల అంజయ్య కురుట్ల మోటార్ సైకిల్ వర్క్ షాప్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...



కోరుట్ల మార్చి 09 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మీ సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ ప్రాంగంలో శనివారం రాత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఇట్టి వేడుకలకు ముఖ్యఅతిథులుగా పట్టణ ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ మధు శ్రీ డాక్టర్ ప్రియాంక లు విచ్చేశారు ఈ సందర్భంగా ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు ఇట్టి ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ మధుశ్రీ డాక్టర్ ప్రియాంక లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వచ్చింది వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాల గంగాధర్ ప్రధాన కార్యదర్శి ఉప్పులూటి రాఘవులు ఆర్థిక కార్యదర్శి చేన్న శ్రీనివాస్ ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మహిళామణులు తదితరులు పాల్గొన్నారు

# పూలాజీ బాబా ధ్యాన కేంద్రంలో సామూహిక నామకరణాలు



కాసిపేట మార్చి 9 (వుదయం విలేకరి) శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా దివ్య ఆశీస్సులతో మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని ఇప్పల గూడ ధ్యాన కేంద్రంలో ముఖ్య అతిథులు శ్రీ ఇంగ్లె కేశవ్ దాదా ముఖ్య
సంస్థాన్ పట్నాపూర్ శ్రీ వెడ్మ జైవంత్ మహారాజ్ గార్ల చేతుల మీదుగా 14 మంది చిన్నారులకు నామకరణం చేపట్టారు నామకరణ మహోత్సవ కార్యక్రమానికి పాల్గొన్న పెద్దలు సామూహిక నామకరణ ల పై తమ మాటలలో వివరించారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు
వివిధ సంఘాల నాయకులు స్థానిక నాయకులు పలువురు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు శనివారం రాత్రి నుండి భజన కార్యక్రమం కొనసాగగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు కార్య నిర్వాహకులు భోజనం ఇతర సౌకర్యాలు సమకూర్చారు

# ఈ నెల 10వ తేదీ నుండి ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా మార్చి09(వుదయం ప్రతినిధి): పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికల నేపథ్యంలో నిలిపివేయబడిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 10వ తేదీ నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఈ నెల 8వ తేదీన ముగియడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అంబేద్కర్ అన్ని వర్గాల వారికి చెందిన వారు...

## జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల మార్చి 09 (వుదయం ప్రతినిధి) ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆద్వర్యంలో జగిత్యాల పట్టణ తహాసిల్ చౌరస్తా లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని నేటి సమాజంలో కుల వివక్ష వర్గ వివక్ష లకు తావు లేదన్నారు అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే నేడు భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంలో శాంతి అహింస తో ప్రపంచంలోనే అభివృద్ధిలో దూసుకుపోతుందని భారతదేశం ప్రపంచ దేశాలకు నేడు ఆదర్శంగా మారిందన్నారు అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే అన్ని వర్గాల వారికి రాజకీయ సామాజిక ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయని అంబేద్కర్ ను అగౌరపరిచే విధంగా వాక్యాలు చేసిన చర్యలు చేపట్టిన ఉపేక్షించేది లేదన్నారు అంబేద్కర్ అన్ని వర్గాల వారికి చెందినవారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు జిల్లా కో ఆర్డినేటర్ నల్ల శ్యామ్ జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు దుమాల రాజ్ కుమార్ నాకుమల్ల లక్మినారాయణ మద్దెల నారాయణ బోనగిరి నారాయణ చిర్ర నరేష్ దుమాల గంగాధర్ దుబ్బ లింగయ్య కాయతి శ్రీనివాస్ అద్వాల లక్ష్మణ్ శ్రీనివాస్ రావు బొల్లంపల్లి సంపత్ కుమార్ కొంగర పవన్ బొల్లి శేఖర్ చింత శ్రీనివాన్ చిత్తరి ప్రభాకర్ కడమండ
వెంకటి శ్రీనివాస్ రావు కొప్పుల వెంకటరమణ గజ్జల రాజు కొత్తూరీ రవి కొత్తూరీ గంగారాం క్రాంతి వాడ్కాపురం శ్రీనివాస్ సంగెపు ముత్తు నక్క రమేష్ అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దుద్దెడ అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



కొండపాక మార్చి09(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని దుద్దెడలో ఆదివారం రోజ అంబేద్కర్ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొమ్ము లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా పల్లె రాజశేఖర్, కోశాధికారిగా బాకీ రాజశేఖర్,
ఉపాధ్యక్షులుగా పిల్లి అశోక్, కొమ్ము నర్సింలు, సహాయ కార్యదర్శులుగా బాకీ కరుణాకర్, పల్లె సురేష్,
క్రీడల కార్యదర్శిగా కాటపాక సంపత్, ప్రచార కార్యదర్శులుగా రోషిలి నాగరాజు,చినిగారి రామకృష్ణ ,సాంస్కృతిక కార్యదర్శిగా పల్లె బాబు, కార్యనిర్వాహణాధికారిగా బండమీది గోపాల్ ఎన్నికయ్యారు.
ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల
సాధనే ధ్యేయంగా , సమాజ శ్రేయస్సు కోసం క్రమశిక్షణతో కూడిన నడవడికతో పూజ్యుడు బాబా సాహెబ్ అంబెద్కర్ సూచించిన దారి లో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ ఆద్వర్యంలో ఉచిత కాలేయ వైద్య శిబిరం...




జగిత్యాల మార్చి 09 (వుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ ఆద్వర్యంలో ఉచిత కాలేయ వైద్య శిబిరం నిర్వహించారు ఇట్టి శిబిరంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ హేమంత్ డాక్టర్ పొలవరపు నవీన్ డాక్టర్ మన్విత మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రావు మాజీ సర్పంచ్ ప్రభాకర్ మాజీ ఉప సర్పంచ్ మహేష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తీరప్రాంతాల భద్రతతో సుసంపన్న భారతం

10 మార్చి 1969న "కేంద్రీయ పారిశ్రామిక భద్రత దళం" లేదా "సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)" చట్టం ద్వారా ఏర్పడడంతో ప్రతి ఏట 10 మార్చిన "సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. కేంద్ర ప్రభుత్వ ప్రధాన సంస్థలైన విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, పవర్ ప్లాంట్లు, మెట్రో వర్క్స్, పారిశ్రామిక మౌళిక వనరులు, చమురు రిఫైనరీలు, స్టీల్ల ప్లాంట్లు, తీవ్రవాద అదుపు, సైబర్ భద్రత, అత్యవసర సేవలు, విప్పి భద్రత, ప్రభుత్వ సంస్థలు లాంటి పలు ప్రధాన భద్రతా విధులను నిర్వహిస్తున్న సిఐఎస్ఎఫ్ సేవలు అనిర్వచనీయం. ప్రారంభంలో 2,800 మంది సిబ్బందితో మొదలైన సిఐఎస్ఎఫ్ నేడు 1,48,371 మందితో అమూల్య భద్రత సేవలను విస్తరిస్తున్నారు. సిఐఎస్ఎఫ్ సిబ్బంది అంకితభావం, ధైర్య సాహసాలు, త్యాగాలను సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినం వేదికగా గుర్తించడం జరుగుతుంది. 56వ సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినం-2025 : ప్రభుత్వరంగ సంస్థలతో పాటు ముఖ్య పరిశ్రమలకు నిరంతరం భద్రతను కల్పిస్తున్న సిబ్బంది నిస్వార్థ సేవలను ప్రస్తుతించడం మన కనీస కర్తవ్యం అని సదా భావించాలి. నేడు నిర్వహిస్తున్న 56వ సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినం-2025 ఇతివృత్తంగా "తీర ప్రాంత భద్రత, సుసంపన్న భారతం (సెక్యూరిటీ షోర్స్, ప్రాస్పరస్ ఇండియా)" అనబడే అంశం తీసుకొని ప్రచారం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా గుజరాత్, పశ్చిమ బెంగాల్‌ల నుంచి రెండు జట్లుగా 125 మంది సైక్లిస్టులు 6,553 కిమీ సైకిల్ ర్యాలీని 07 మార్చి నుంచి 31 మార్చి వరకు నిర్వహించి చివరకు కన్యాకుమారి చేరనున్నారు. సిఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినం వేదికగా వీరులకు సన్మానాలు, అవార్డుల వితరణలు, పెరేడ్లు, ప్రసంగాలు, కార్యశాలలు, అవగాహన కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఇదే వేదికగా యువతను భద్రతా సేవల వైపు ఆకర్షించడంతో పాటు ఆయా రంగాల్లో దాగిన ప్రమాదాలను కూడా అవగాహన చేసుకోవాలని ప్రచారం చేస్తారు. దేశ పౌరులు ఏ బాధ్యతాయుత విధులు నిర్వహించినా వారికి తగిన గుర్తింపుతో పాటు దేశాభివృద్ధి జరుగుతుందని గమనించాలి. సిఐఎస్ఎఫ్ సంస్థ సిబ్బంది సేవలను గుర్తిస్తూ, వారికి మన సంఘీభావాన్ని తెలియజేద్దాం.

# వీళ్లు పుట్టగొడుగులు తింటే యమ డేంజర్!



పుట్టగొడుగులు..మంచి పోషకాలు నిండివున్న అద్భుతమైన ఆహారంగా చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. పుట్టగొడుగులను పోషకాల పవర్ హౌస్ అని కూడా పిలుస్తారు. ఇందులో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, విటమిన్ డి, విటమిన్ బి, సెలీనియం, పొటాషియం అంటే ఖనిజాలు, బీటా గ్లూకాన్స్ తో పాటు మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసే అనేక ఇతర సమ్మేళనాలు కూడా ఉంటాయి. కాబట్టి పుట్టగొడుగులను తీసుకోవడం వల్ల మన శరీరం వ్యాధులు ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుందని చెబుతున్నారు. కానీ, పుట్టగొడుగులు తినటం కొందరికి సరైనది కాదు అని హెచ్చరిస్తున్నారు. పుట్ట గొడుగులను ఇప్పుడు అందరూ తింటున్నారు. వీటిల్లో అనేక రకాలు కూడా ఉన్నాయి. మష్రూమ్స్‌లో ఒక రకం తినడం వల్ల క్యాన్సర్‌ను కంట్రోల్ చేసుకోవచ్చని.. ఇటీవల జరిగిన పలు అధ్యయనాల్లో తేలింది. అంతే కాదు పుట్టగొడుగులను ఎక్కువగా తీసుకోవడం వల్ల ముక్కు నుంచి రక్తం కారడం, ముక్కు పొడిబారడం, గొంతు పొడిబారడం వంటి సమస్యలు కూడా వస్తాయి. కొందరు తలనొప్పి సమస్యతో బాధపడుతుంటారు. ఇలాంటి వారు పుట్టగొడుగుల్ని తినకపోవడమే మేలు. ఇలాంటి వారు పుట్టగొడుగుల్ని ఎక్కువగా తింటే తలనొప్పి సమస్య ఎదుర్కోవాలి. చాలా మందికి అజీర్తి, ఉబ్బరం, కడుపు నొప్పి, గ్యాస్ వంటి సమస్యలు తరుచుగా వస్తుంటాయి. ఇలాంటి వారు పుట్టగొడుగుల్లని ఎక్కువగా తినకపోవడమే బెస్ట్. అందుకే కొంతమందికి పుట్టగొడుగులు తిన్న వెంటనే విరేచనాలు ప్రారంభమవుతాయి. జీర్ణసమస్యలు ఉన్నవారు వీటిని తినకపోవడమే మేలు. ఇది అస్సలు వారికి పడదు. ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలతో ఇబ్బందిపడుతున్న వాళ్లు అస్సలు పుట్టగొడుగులు తినకూడదని అంటున్నారు. ఇలాంటి వారు పుట్టగొడుగులు తింటే భయం, ఆందోళన, ఒత్తిడి వంటి సమస్యలు మరింతగా ఎదుర్కొంటారు. గర్భిణీలు లేదా పాలిచ్చే తల్లులు కూడా వీటిని మితంగా మాత్రమే తినాలని చెబుతున్నారు.

# వేసవి కార్యాచరణ పనులు వేగవంతం...

## ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సాలియా నాయక్



మెట్ పల్లి మార్చి 8 (వుదయం విలేఖరి) జిల్లాలో వేసవి కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా చేపట్టిన విద్యుత్ పనులు వేగవంతం చేశామని ఏప్రిల్ నెలాఖరు వరకు వివిధ మండలాల్లో పట్టణాల్లో నిర్దేశించుకున్న పనులు పూర్తి చేసి లక్ష్యాలు సాధిస్తామని జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సాలియా నాయక్ అన్నారు జగిత్యాల జిల్లా మెట్ పల్లి రూరల్ సెక్షన్ పరిధిలో ఆత్మకూరు మెట్ల చిట్టాపూర్ సబ్ స్టేషన్లలో అదనపు వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ లు ఆయన ప్రారంభించారు తద్వారా సుమారు 1000 మంది రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలమని పేర్కొన్నారు గతంలో ఒకే బ్రేకప్ పై రెండు లేక అంతకంటే ఎక్కువ ఫీడర్లు ఉండడం వలన విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు జరిగేవి కానీ ప్రస్తుతం అన్ని సబ్ స్టేషన్లలో ప్రతి ఫీడర్ కు ఒక ప్రత్యేక బ్రేకర్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు రైతులు తమ పంప్ సెట్ లకు విధిగా కెపాసిటర్లు బిగించుకోవాలని డీఈ గంగారం సూచించారు వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా వెల్లుల్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఒకే రోజు మూడు 100 కెవిఎ ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభించి గ్రామంలో లోఓల్టేజ్ ఓవర్ లోడ్ సమస్యలను పరిష్కరించగా గ్రామస్తులు విద్యుత్ అధికారులను సన్మానించారు ఈకార్యక్రమంలో డీఈలు గంగారాం రవీందర్ ఏడీఈ దురిశెట్టి మనోహర్ ఏఈ అజయ్ సిబ్బంది వీడీసీ సభ్యులు రైతులు పాల్గొన్నారు

# మమత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



కోరుట్ల మార్చి 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మమత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హెచ్ పి వి వ్యాక్సిన్ డ్రైవ్ 9 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల వయస్సు వారికి నిర్వహించారు సర్వైకల్ క్యాన్సర్ మహిళలకు రాకుండా నివారిస్తుందని మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఖరీదైన వ్యాక్సిన్ ని తగ్గింపు ధరతో మమత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నామన్నారు 150 మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందన్నారు ఈ సందర్భంగా మమత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు పిల్లల వైద్య నిపుణులు మిట్టపల్లి రాజేష్ పలమనాలజిస్ట్ నడిగట్ల సంతోష్ కుమార్ గైనకాలజిస్ట్ నడికట్ల మధు శ్రీ సంతోష్ వివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న మహిళలను సన్మానించారు ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అన్నం లావణ్య డిప్యూటీ తహాసిల్దార్ వద్మ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పోతాని శ్రీలత ప్రభుత్వ ఉపాధ్యాయుని కవయిత్రి కటకం కవిత ఎస్బిఐ క్యాషియర్ బండి జ్యోతి పంచాయతీ కార్యదర్శి మిట్టపల్లి మాధురి మహిళా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజల మన్ననలు చూరగొంటున్న.. "డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్"



తుంగతుర్తి నియోజకవర్గం, మార్చి 9, (వుదయం ప్రతినిధి): పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యంచేసి ప్రజల మన్ననలు చూరగొంటున్న పవన్ సాయి హాస్పిటల్
అధినేత, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ "ఆలేటి శ్రీనివాస్ గౌడ్". కార్పొరేట్ హాస్పిటల్లో లక్షల్లో ఆయ్యే వైద్య ఖర్చులను హైదరాబాదులోని తన హాస్పిటల్లో అతితక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తూ జనహృదయ నేతయ్యాడని ఆత్మకూర్ (ఎస్)మండలం,
ఏపూర్ గ్రామానికి చెందిన సానబోయిన మల్లయ్య అన్నారు. ఇటీవల లివర్ ఇన్ఫెక్షన్ తో ఇబ్బంది పడుతున్న మల్లయ్యను పవన్ సాయి హాస్పిటల్కు తీసుకువెళ్లారు.
మల్లయ్య ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ వారికి అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించారు.
మల్లయ్య కడుపులోనుండి దాదాపు రెండు లీటర్ల చీము తీయడం జరిగింది. 15 రోజుల వైద్య సే
వల అనంతరం హాస్పిటల్ నుండి ఆదివారం రోజు డిశ్చార్జ్ చేశారు.
ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించిన ఆలేటి శ్రీనివాస్ గౌడ్ కు మల్లయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వాతంత్ర్య సమర యోధుడు జి.ఎస్.మేల్కోటే



జి.ఎస్.మేల్కోటే, గా ప్రసిద్ధిచెందిన గోపాలయ్య సుబ్బుకృష్ణ మేల్కోటే సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, వైద్యుడు, పరిపాలనా దక్షుడు. ఆయన సుబ్బుకృష్ణ దంపతులకు ఒడిషా రాష్ట్రంలోని బరంపురంలో 1901 అక్టోబరు 17 విజయ దశమి రోజున జన్మించాడు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎల్.ఎం.ఎస్ పరీక్షలో 1927లో మొదటి తరగతిలో మొదటి వారుగా ఉత్తీర్ణులై బంగారు పతకం అందుకున్నాడు. దేశీయ వైద్య విధానాన్ని, యోగాసనాల ప్రభావా న్ని జోడించి ఉత్తమ వైద్యులుగా ఖ్యాతి పొందాడు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, హైదరా బాదు అధ్యక్షులుగా పనిచేశాడు. ఇతను పతంజలి యోగ పరిశోధనా కేంద్రాన్ని స్థాపించాడు. స్వతంత్ర భారతదేశంలో ఆయన ఎన్నో బాధ్యతాయుత పదవులు నిర్వహించాడు. హైదరాబాదు శాసనసభలో 1952 నుండి 1956 వరకు సభ్యులై మొదట ప్రజా పనుల శాఖలో తర్వాత ఆర్థిక శాఖలో మంత్రి పదవి నిర్వర్తించాడు. ఆయన ముషీరాబాదు నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో రాయచూరు లోకసభ నియోజకవర్గం నుండి తొలిసారిగా పార్లమెంటుకు ఎన్నికయ్యాడు. 1962 నుండి 1977 వరకు భారత పార్లమెంటు సభ్యుడిగా హైదరాబాదు లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎన్నిక య్యాడు. భారత ప్రభుత్వ ప్రతినిధి గా ఆగ్నేయాసియా ప్రాంతీయ ప్రపంచారోగ్య వ్యవస్థాపక మహాసభ, కామన్ వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ లలో పాల్గొన్నాడు. హైదరాబాదు లోని ఐ.ఎన్.టి.యు.సి. శాఖకు అధ్యక్షు లుగా కొంతకాలం పని చేశాడు. ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు. 1916లో స్వదేశీ ఉద్యమంలో మొదటి సారిగా పాల్గొన్నాడు. ఉప్పు సత్యాగ్రహంలో తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం వద్ద, కర్ణాటక రాష్ట్రంలోనూ ఉప్పు తయారుచేసి పోలీసులచే నిర్బంధి తుడై హింసలకు గురయ్యాడు. కరాచీ కాంగ్రెస్ లో హైదరాబాదు ప్రతినిధిగా 1931 లో పాల్గొన్నాడు. హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ సభ్యుడై 1942లో క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొన్నాడు. 1947, ఆగస్టు 15 న జాతీయ స్వాతంత్ర్యం సందర్భం గా భారత జాతీయ పతాకాన్ని హైదరాబాదులో ఎగుర వేయటకు ప్రయత్నించి నిజాం ప్రభుత్వం చేత జైల్లో నిర్బంధించ బడ్డాడు. పోలీసు చర్య అనంతరం విడుదలయ్యాడు. ఆయన సతీమణి విమలాబాయి కూడా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంది. వీరి మాతృభాష కన్నడం అయినా వీరు ఆంధ్ర దేశానికి చేసిన సేవ గణనీయం. మెల్కోటే 1982 మార్చి 10 వ తేదీన పరమ పదించాడు.

## దేవాదుల కాలువ నీళ్లు అందక ఎండిపోయిన వరి మొక్కజొన్న పంటలు ...



–రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు..ఎల్కతుర్తి మార్చి 9(ప్రుదయం ప్రతి నిధి) మండలంలోని గోపాల్ పురం గ్రామంలో కర్ర రాజు వరి 1.00 ఎకరం రుద్రారపు బాబు మొక్కజొన్న 2.20 జూపాక రవీందర్ 2.00 ఎకరాలు ఎండిపోయిన పంటలను పరిశీలించిన హనుమకొండ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు ఆరుగాలం శ్రమించి పెట్టుబడి పెట్టి ఒక ఎకరానికి దాదాపు 30 వెయ్యిలు చొప్పున పెట్టి తీరా నోట్లకి వచ్చేసరికి వరి మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి ఎండలకు బావి బోర్లలో నీరు అడగండి పోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దేవాదుల కాలువ క్రింద ఉన్న గ్రామాలలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పాలలో పంటలు ఎండిపోయిన రైతులకు సంబంధించిన వ్యవసాయ అధికారుల ద్వారా ఆయా మండలాల్లో గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించి ప్రతి ఒక్క రైతుకు తగు న్యాయం చేయాలని అలాగే పండించిన పంటలకు పత్తి మిర్చి పసుపు పంటలకు గిట్టుబాటు ధర కల్పించ లని ఆయన ప్రభుత్వాన్ని కోరినాడు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె బిక్షపతి జూపాక యాకూబ్ సాంబమూర్తి సదానందం తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ ద్వారనే ప్రభుత్వ ఫలితాలను చేపట్టాలి.



ధర్మసాగర్ ప్రుదయం ప్రతినిధి 2025 ఆదివారం 09 ధర్మసాగర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు మొదటిరోజున చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి, బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో మాదిగల మీద అలాగే ఎస్సీ వర్గీకరణ కోరే దళిత కులాల మీద మరో కుట్ర జరుగుతుంది. ఎస్సీ వర్గీకరణ అతి త్వరలో పూర్తి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒకవైపు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తికాకముందే ఈ నెల 10 నుండి గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించబోతున్నట్లు అలాగే ఈ నెల 11 న గ్రూప్ 2, ఈనెల 14న గ్రూప్ 3, ఈనెల 17న హాస్టల్ వార్డెన్ ఆఫీసర్, ఈనెల 19న ఎక్స్టెన్షన్ ఆఫీసర్,ఫలితాలు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది .అంటే ఎస్సీ వర్గీకరణ జరకముందుకే అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలను మాలలకు కట్టబెట్టాలని కుట్ర ప్రారంభమైనది. దీంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తున్నట్లు మాదిగలను వర్గీకరణ కోరశక్తులను భ్రమల్లో పెడుతూనే మరోపక్క మాలల ఒత్తిడికి తలోగ్గి మాదిగ ప్రజలకు మరియు ఎస్సీ వర్గీకరణ కోరే దళిత కులాలకు తీరని అన్యాయం చేయబోతుంది ఈ కుట్రలను తక్షణమే ఎదురుకోవడం మన ముందున్న ప్రథమ కర్తవ్యం. కర్తవ్యంను గుర్తించి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయి వర్గీకరణ చట్టం ద్వారానే ఎస్సీ వర్గీకరణ ద్వారా ఉద్యోగ నియామకాలను ఉద్యోగ ఫలితాలను చేపట్టాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ దీక్షలో పాల్గొన్నవారు పుట్ట ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మాచర్ల బాబు మాదిగ, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు, చిలుక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి, బొడ్డు రమణాకర్ బీఆర్ఎస్ మండల నాయకులు. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టె శంకర్,పుట్ట ప్రదీప్, బొడ్డు ప్రణయ్, పుట్ట చైతన్య,కమ్మపాటి స్వామి, ఎలా అభిషేకు,గంగారపు ప్రవీణ్,దేవర సంపత్, కొట్టె సృజన్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ అనంత పద్మ స్వామి కళ్యాణ మహోత్సవం ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా, రామచంద్రపురం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెలలో శనివారం రాత్రి నిర్వహించిన శ్రీ లక్ష్మీ అనంత పద్మ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు, కళ్యాణ మహోత్సవం వేలాది మంది భక్తుల సమక్షంలో వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోనే ప్రముఖ ఆలయంగా విరజిల్లుతున్న అనంత పద్మనాభ స్వామి దేవాలయం మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మల్లా రెడ్డి, రవీందర్ రెడ్డి, కొమరయ్య, స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలం ఐపీఎస్ బాధ్యతల స్వీకరణ.



కరీంనగర్, మార్చి9(ప్రుదయం ప్రతినిధి) కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలం ఐపీఎస్ ఆదివారంనాడు భాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన బదిలీలలో భాగంగా ఆదిలాబాద్ ఎస్పీగా పనిచేస్తున్న ఆయన నూతన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా నియమించబడ్డారు. బాధ్యతల స్వీకరణకు కరీంనగర్ కు విచ్చేసిన గౌస్ ఆలం ఐపీఎస్, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గా ఉన్న అభిషేక్ మొహంతి ఐపీఎస్ ను పూల మొక్కను అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషనరేట్ లోని నేరాలు , శాంతి భద్రతల గురించి తెలుసుకున్నారు. నూతన పోలీసు కమీషనర్ కు సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం కమిషనరేట్ లోని పోలీస్ అధికారులు నూతన పోలీసు కమీషనర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా నేరాల నియంత్రణ పై ప్రధాన దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతలు కాపాడటం, రోడ్డు భద్రత, ఉల్లంఘనల నివారణ, పట్టణ పోలీసింగ్‌పై దృష్టి సారించడం, పౌర–ఆధారిత పోలీసింగ్ సేవలు , ప్రజా భద్రతా సమస్యలు పరిష్కరించుట కృషి చేస్తామన్నారు. పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తామన్నారు. కమిషనరేటులోని పోలీసు అధికారుల మరియు సిబ్బంది సంక్షేమం కొరకు ఎల్లప్పుడూ పనిచేస్తామన్నారు.

## పెద్దమ్మ తల్లి పండగలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ఆం



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : మార్చి ప్రుదయం ప్రతినిధి : మండలంలోని మూత్తిరెడ్డిగూడెం గ్రామంలో పెద్దమ్మ తల్లి పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి.

## ధర్మ పరపతి సంఘం తరపున మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం. సంఘం అధ్యక్షుడు అడ్డూరి మోహన్ రావు.



ఖానాపురం మార్చు 9 ప్రుదయం ప్రతినిధి. మండలంలోని ధర్మరావుపేట గ్రామ ధర్మ పరపతి సంఘం సభ్యుడు తేజవత్ రామకృష్ణ తండ్రి తేజవత్ వసురం అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను ధర్మ పరపతి సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి సంఘం తరపున 2016 రూపాయలను ఆర్థిక సహాయం చేసినట్లు సంఘం అధ్యక్షుడు అడ్డూరి మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ పరపతి సంఘం జనరల్ సెక్రెటరీ తండ రమేష్, ఉపాధ్యక్షుడు సుంకరనేని శరత్ బాబు, సంఘం సభ్యులు కోరే శ్రీనివాస్, పెంచాలా సుబోధన్ రావు, మండల రాములు, చిడిమిండ్ల మోహన్ రెడ్డి, కోడిమాల సురేష్, గంద్రా రాజు, గుండా రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం .





ధర్మసాగర్ ప్రుదయం ప్రతినిధి 2025 ఆదివారం 09 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వడ్డేపల్లి పరపతి సంఘము ఆఫీసు నందు మహిళలు మహిళా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. మహిళల పట్ల జరుగుతున్న విషయాలను, ఈ సమాజంలో ఇంకా మహిళలు అన్నింటిలో ముందుకు రాణించాలని ఆసక్తికరమైన విషయాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందరూ కలిసి కేక్ కటింగ్ చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియపరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి ఫ్లారెన్స్, మేరీ ,పుల్ల సునీల, మమతా, మధురిక ,నీలా విజయ, శృతి , మణెమ్మ, అరుణ మహిళలందరూ పాల్గొన్నారు.

## వంగవీడు,కృష్ణాపురం బిటిరోడ్ల శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు





మధిర,మార్చి09(ప్రుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా వంగవీడు గ్రామానికి 4.40 కోట్లు, కృష్ణాపురం గ్రామానికి 2. 20 కోట్లను మంజూరు చేయగా అట్టి పనుల శంకుస్థాపన కోసం ఏర్పాట్లను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ వేల్పుల చెంచయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు వంగవీడు గ్రామ శాఖ అధ్యక్షులు ఓబుల కృష్ణారెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి సంపసాల రామకృష్ణ కృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు పోచేపల్లి శంకర్రావు చెరుకూరి సురేష్ నాగిరెడ్డి నాయక్ పాచ్చా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు.



ఖానాపురం మార్చి 9 ప్రుదయం ప్రతినిధి. మండలంలోని దబిరిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఎల్లబోయిన రామస్వామికొమరమ్మ దంపతులు కుమారుని వివాహానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు హాజరై నూతన వధూవరులు ఎల్లబోయిన భరత్ కుమార్ పనిక లపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వల్లెపు శ్రీను, సొసైటీ మాజీ డైరెక్టర్ అన్నమనేని రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకులు అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు...

కుత్బుల్లాపూర్, మార్చి 9,(ప్రుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కుమారుడు యువ నాయకులు కోలన్ అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు వారి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేషన్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు వారిని మర్యాద పూర్వకంగా కలిసి కేక్ కట్ చేయించి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 యువ నాయకులు, మహావీర్ యూత్ అసోసియేషన్ సభ్యులు రాము, తరుణ్, యుగంధర్, దివాకర్, కార్తీక్, ఉదయ్, వెంకటేష్, గాలి శ్రీనివాస్, లడ్డు, గోల్కొండ శ్రీను, గోపి, ప్రేమ్, అనుచరులు సంతోష్ రెడ్డి, సతీష్ రెడ్డి, రమేష్, శ్రీకాంత్, పరశురామ్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ ల ఐక్యత ద్వారానే బహుజన రాజకీయ పోరాటం.!

- కుల సంఘాల ఐక్య వేదిక సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ నాయకుల అభివాదం
- కుల సంఘాల నాయకులు ఏకం కావాలి ములుగు,



మార్చి 09(ప్రుదయం జిల్లా ప్రతినిధి) : ములుగు జిల్లా కేంద్రం రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో సామాజిక న్యాయ వేదిక నాయకులు సమావేశమైనారు. ఈ సమావేశంలో పోరిక శ్యామల్ నాయక్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధులు గా న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబయ్య యాదవ్ మాట్లాడుతు ఎస్సీ ఎస్టీ బీసీ ల ఐక్యత ద్వారానే బహుజన రాజ్యం వస్తుందని అన్నారు. బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్, కుమ్మరి రఘు ముదిరాజ్, పద్మశాలి సంఘం కంద కట్ల సారయ్య, మున్నూరు కాపు రాణా ప్రతాప్, పేరుక సంఘం వక్కల నర్సయ్య, పెట్టెం మల్లికార్జున్, యాదవ సంఘం మర్రి గట్టయ్య, సింగర బోయిన సమ్మయ్య యాదవ్, ఏల్పుల బుచ్చన్న యాదవ్, ముస్లిం నాయకులు ఎండీ యాసిన్, లంబాడీ సంఘం బాలాజీ నాయక్, మాదిగ సంఘం నుండి దూడపాక రాజేందర్, వడ్డెర సంఘం నుండి గండి కోట వెంకట్ కుమార్ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల సంఘం నాయకులంతా ఏకం కావాలని కోరారు. రానున్న రోజులలో రాజకీయ పార్టీలను శాసించాలని కోరారు.

## హక్కుల కోసం పోరాడితే కేసులు పెడతారా..

ప్రభుత్వం పై మండిపడ్డ పూనెం సాయి..
ఏజెన్సీ న్యాయ కళాశాల న్యాయమైన డిమాండ్...
న్యాయకళాశాల ఏర్పాటు చేయకపోతే ఉద్యమిస్తాం..
గిరిజన ప్రజా ప్రతినిధుల పైన మండిపడ్డ ఆదివాసీ సంఘాలు..
మొక్కజొన్న ఆర్గనైజర్ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్..






వెంకటాపురం మార్చి 09( ప్రుదయం ప్రతినిది ) న్యాయ కళాశాల ఆదిమ తెగల న్యాయమైన డిమాండ్ అని ఆదివాసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. గోండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఏజెన్సీ న్యాయ కళాశాల సాధన సదస్సు వెంకటాపురం మండలం లోని కాఫెడ్ గ్రౌండ్ లో జరిగింది. జి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి గిరిజన ప్రజా ప్రతినిధుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిమ తెగలను విస్మరిస్తున్నాయని ముఖ్య అతిధులుగా పాల్గొన్న పాయం సత్యనారాయణ,కొర్స నర్సింహా మూర్తి, ఉయిక శంకర్, మైపతి అరుణ్ కుమార్ మండిపడ్డారు. జి ఎస్పీ ముందుకు తెచ్చిన న్యాయమైన డిమాండ్ న్యాయ కళాశాల అన్నారు. ఆదివాసీలను న్యాయ వ్యవస్థలు విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో అత్యంత అన్యాయానికి గురయ్యేది ఆదిమ తేగలని తెలిపారు. న్యాయ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా ఆదివాసీలు న్యాయ విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందని నాయకులు అన్నారు.ఏజెన్సీ నుండి రాజకీయ పార్టీలను తరిమి కొట్టాలని ఆదివాసీ సంఘాల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివాసీల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తూ ఉంటే ఎందుకు స్పందించడం లేదని నిలిదిశారు..బహుళజాతి విదేశీ విత్తన కంపెనీలను గిరిజనేతరులు ఏజెన్సీ లోకి తెచ్చి ఆదివాసీ రైతులను దగా చేస్తున్న వారిని వదిలి పెట్టేది లేదన్నారు. కాంగ్రెస్, భారాసా పార్టీలను అడ్డుపెట్టుకొని ఆదివాసీ రైతులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యలు చేసుకునే విధంగా దారుణాలకు పాల్పడుతున్న కంపెనీ ఆర్గనైజర్ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

## బిటిరోడ్ల నిర్మాణానికి 3 కోట్ల 30 లక్షలు మంజూరు చేసినందుకు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



మధిర,మార్చి09(ప్రుదయం ప్రతినిధి) మధిర మండలం ఆత్కూరు గ్రామానికి ఎంతోకాలంగా గ్రామ ప్రజలు, వ్యవసాయ రైతులు,పిల్లి గుట్ట మీద ఉన్న వెంకటస్వామి దేవాలయంకు వెళ్లే భక్తులు బిటి రోడ్డు నిర్మాణంకు 3 కోట్ల 30 లక్షల రూపాయలను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మరియు గ్రామ కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఆత్కూరు గ్రామం ఏర్పడినప్పటినుంచి, ఇప్పటివరకు ఎంతోకాలంగా ఈ బీటీ రోడ్డు నిర్మాణానికి ఎంతోమంది ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ ఎవరు నిధులు మంజూరు చేయలేకపోయినారు. అలాంటి ప్రజల చిరకాల కోరికను భట్టి విక్రమార్క బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులుమంజూరు చేసినందుకు ఆత్కూరు గ్రామ ప్రజలు వారికి రుణపడి ఉంటారని మండల కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ఈ బీటీ రోడ్డుకు శంకుస్థాపన శిలాఫలకం కట్టుటకు స్థల పరిశీలన చేశారు. ఈ బీటి రోడ్డుకు త్వరలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారు. ఈ శంకుస్థాపన దిమ్మె స్థలం పరిశీలన చేసిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లె పోగు సత్యనందం,ఏఎంసి డైరెక్టర్ అద్దంకి రవికుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మీనుగు చైతన్య, గ్రామస్తులు బైరావబొట్ల వెంకట రామ నరసయ్య బిక్కీ శ్రీను, మీనుగు వెంకటయ్య, బిక్కి రవి, భోగ్యం కృష్ణ షేక్ ప్రసండ్ మల్ల లక్ష్మారావు, అంకెరవి కంభంపాటి ఏసు పాదం గుజ్జుల వెంకటేశ్వర్లు మీకు స్వామి మొగిలి భద్రం తదితరులు పాల్గొన్నా

## వైఎస్ఆర్ ను మర్యాదపూర్వకంగా కలసిన మూత్తిరెడ్డిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : మార్చి ప్రుదయం ప్రతినిధి : మండలంలోని మూత్తిరెడ్డిగూడెం గ్రామంలో నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా నియమితమైన నునేముంతల సంతోష్ మరియు గ్రామశాఖ సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా నియమితులైన నునేముంతల సంతోష్ ని యెల్ల%శీ%ల సంజీవరెడ్డి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొమ్మగాని ప్రభాకర్ గౌడ్,మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంతుల భూపాల్, బచ్చే రాములు, ఓర్సు యాదగిరి బొడిగే కిష్టయ్య,సిద్ధులు,పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏకు సంతోష్ రెడ్డి,బచ్చే లింగుస్వామి,లక్ష్మీకాంత్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి పై ప్రతిపక్షాల రాజకీయం సరికాదు

-సామాన్యుడు స్వామి వారి కళ్యాణం వీక్షించడానికే వేదిక మార్పు
-ఆగమ శాస్త్ర ప్రకారమే స్వామి వారి కళ్యాణం
-గతంలో ఆలయ కమిటీ లేఖ తోనే కళ్యాణ వేదిక మార్పు తీర్మానం




-శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆశీస్సులతోనే ఎమ్మెల్యే గా గెలిచా: ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్

ధర్మపురి,మార్చి 9 (వుదయం విలేఖరి):దేవుడిపై ప్రతిపక్షాలు రాజకీయం చేయడం తగదని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని, సామాన్యుడు కూడా స్వామివారి కల్యాణాన్ని వీక్షించాలనే లక్ష్యంతో ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం బ్రహ్మోత్తముల సలహాలు సూచనల మేరకే స్వామివారి కల్యాణ వేదిక మార్చామని, ఈ విషయంపై ప్రతిపక్షాలు రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందని స్వామి వారి ఆశీస్సులతోనే తాను ఎమ్మెల్యేగా సేవలు అందిస్తున్నాన ని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వామి వారిపై అచంచల భక్తి విశ్వాసాలు ఉన్నాయని, నా ఊపిరి ఉన్నంతవరకు దేవునిపై రాజకీయం చేయనని ప్రతిపక్షాలు స్వామివారి కల్యాణ ప్రదేశాన్ని మార్చడం పై లేనిపోని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించ డానికి పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలను వీక్షించడానికి దేశంలోని పలు రాష్ట్రాల,ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్న నేపథ్యం లో ప్రతి ఒక్కరు స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించడానికి శేషప్ప కళావేదిక సరిపోదని ఆలయ అర్చకులు అధికారులు, ప్రజలనుండి విజ్ఞప్తులు రావడంతో వేదికను ఆగమ శాస్త్ర నియమాల మేరకు మార్చడానికి తీర్మానాలు దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ, కమిషనర్ ను పరిశీలిం చమని లెటర్ పంపించడం జరిగిందని తెలిపారు. ఇదే విషయంపై యాదాద్రి దేవాలయ ప్రధాన అర్చకులు ఈనెల ఐదున భద్రాద్రి దేవాలయ ప్రధాన అర్చకులు ఎక్కడ స్వామి వాళ్ళ కల్యాణాన్ని బయట నిర్వహిస్తున్నామని లేఖలో తెలిపారు అన్నారు. గతంలో శృంగేరి పీఠం కు చెందిన స్వామి కూడా ప్రస్తుతం కళ్యాణ నిర్వహించే ప్రదేశంతో వేద పాఠశాల ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈనెల 7న భూమిశుద్ధి పూజ నిర్వహించాలని తెలిపారు. గతంలో 2022 లో అప్పటి ఆలయ కమిటీ కళ్యాణాన్ని బయట నిర్వహించాలని తీర్మానం చేసినా అప్పటి మాజీ మంత్రి అమలు చేయలేదని అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు భక్తుల నమ్మకం విశ్వాసంపై రాజకీయాలు చేయవద్దని, ప్రభుత్వానికి సహకరించాలని భక్తులు ఈనెల 11న నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి కళ్యాణాన్ని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వీక్షించాలని సూచించారు. ఆలయ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని, స్వామివారి కళ్యాణం అనంతరం తనే ఖర్చులతో వేదిక చుట్టూ కంచెపు నిర్మాణం చేపడతామని, కళ్యాణ వేదికను నిర్మిస్తానని అన్నారు. శాశ్వత అన్నదానానికి ప్రత్యేకించి స్థలం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని ,గోదావరి తీర ప్రాంతంలో రక్షణగా ఫ్లడ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వ నుండి నిదుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నాయకులు సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్, జక్కు. రవీందర్,చిపిరిశెట్టి రాజేష్, సింహారాజు. ప్రసాద్,జె.సుముఖ్, గుడ్ల.రవి,బొల్లారపు. పోచయ్య, గరిగే.రమేష్,గాజు.సాగర్,రాపర్తి.రమణ,శ్రీధర్,గణేష్, కార్యకర్తలు పాల్గొన్నా రు.

## లిఫ్ట్ ప్రతి ఎకరానికి నీళ్లు అందించాలని నిరసన దీక్షలు



అన్నపురెడ్డిపల్లి మార్చి 9 :(వుదయం ప్రతినిధి) సీతారామ ప్రాజెక్ట్ కలను సాకారం చేసిన ఘనత కెసిఆర్.ది రైతులు బీ ఆర్ఎస్ జిల్లా నాయకులు వేముల హరీష్ ఆద్వర్యంలో భారీగా పాలాభిషేకం చేసి, గోదావరి జలాలకు సారె సమర్పించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రైతులతో కలిసి ఈ సందర్భంగా వారు కెసిఆర్. ఈ ప్రాంత రైతుల బాగు కోసం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసిన ఫలాలను భూములు కోల్పోయిన ఈ ప్రాంతానికి ఇవ్వకుండా , ప్రాజెక్ట్ లో లేని ఇతర జిల్లాలకు తరలించటాన్ని నిరసిస్తూ గుంపెన క్రాస్ రోడ్ వద్ద నేషనల్ హైవే పై ప్రాజెక్ట్ కెనాల్ వద్ద భారీ నిరసన దీక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రులను హెచ్చరిస్తూ ఇప్పటికే అయినా ఇటువంటి కుట్రలను మానుకొని కెసిఆర్ ప్రతిపాదించినట్టు వెంటనే ఈ ప్రాంతంలో లింక్ కెనాల్ పనులు వెంటనే ప్రారంభించాలి అని లేని పక్షంలో వర్షా కాలం నాటికి పనులు ప్రారంభించకపోతే ఈ ప్రాంత రైతుల ఆగ్రహం ఎలా ఉంటుందో చూస్తారు అని , ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన భద్రాద్రి జిల్లా ఎమ్మెల్యే లు కూడా వెంటనే మంత్రులపై ఒత్తిడి తెచ్చి ఈ ప్రాంత రైతుల రుణం తీర్చుకోవాలి అని సూచించారు. అప్పటి వరకు ఈ ప్రాంత రైతులకు బీ ఆర్ఎస్ పార్టీ తరుపున పూర్తి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం, నిరసన దీక్షలో బీ ఆర్ఎస్ జిల్లా నాయకులు వేముల హరీష్ , మామిల్లపల్లి రామారావు , వద్ది వెంకటేష్ , బొల్లంపల్లి ప్రవీణ్ , జూపల్లి కిరణ్ , నున్నా గోపాలరావు , సన్నేపల్లి సుధాకర్ , నూనె చంటి, సుధీర్, కోటేశ్వరరావు, వెంకటరావు, శివ, వెంకట్రావు, శ్రావణ్ కుమార్, రవి బాబు, మానికల వెంకటేష్, సున్నం ప్రసాద్, వెంకటేశ్వర్లు, సభాని, బాజీ, గాలిబ్, సురేష్, భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## 140 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం



బెల్లంపల్లి, మార్చి09 (వుదయం ప్రతినిధి) మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు తాండూర్ సీఐ కుమారస్వామి తెలిపారు. కన్నెపల్లి పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ సుర్జాపూర్ గ్రామానికి చెందిన బేర సత్యనారాయణ ఇంట్లో నకిలీ పత్తి విత్తనాలు ఉన్నాయని పక్కా సమాచారంతో ఆదివారం ఉదయం మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి ప్రశాంత్ కన్నెపల్లి ఎస్సై గంగారం పోలీస్ సిబ్బందితో తనిఖీ చేయగా సుమారు 140 కిలోల నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు గుర్తించారు.వాటి విలువ మూడు లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని అన్నారు. నకిలీ విత్తనాలను బేర నారాయణకు కొండగొర్ల రాజన్న,సురేష్ అనే వ్యక్తుల నుంచి తీసుకొచ్చి తన ఇంట్లో ఉంచారని తెలిపారు. నకిలీ విత్తనాలు వాడి రైతులు ఎవరూ నష్టపోవద్దన్నారు. మరో నిందితుడు సురేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన కంపెనీల విత్తనాలను వాడాలని అన్నారు. నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## అయ్యప్ప గుడి ధ్వజస్తంభానికి 1 లక్ష 82 వేల విరాళం...



కోరుట్ల మార్చి 09 (వుదయం ప్రతినిధి) భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో గల పల్లగుట్టపై నిర్మిస్తున్న దేవాలయాలకు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన నిమిష కవి నవీన్ అయ్యప్ప గుడి ధ్వజస్తంభమునకై 1 లక్ష 82 వేల రూపాయలు విరాళం అందించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నెగూడెం మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాజీ సర్పంచ్ తేలు నరేష్ గురుస్వామి కొండా కిషన్ గౌడ్ సూర్య మెడికల్ రమేష్ డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టు జడ్జిని శాలువాతో సత్కరించిన దమ్మ పేట బార్ అసోసియేషన్ సభ్యులు



మార్చి 9 దమ్మపేట, (వుదయం ప్రతినిధి) కొత్తగూడెం జిల్లా కోర్టులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోర్ట్ఫోలియో జడ్జి తెలంగాణ హైకోర్టు జస్టిస్ సూరేపల్లి నందా ను దమ్మపేట బార్ అసోసియేషన్ దమ్మపేట అధ్యక్షులు మరియు కార్యదర్శి కార్యవర్గ సభ్యులు సీనియర్ న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు, మారం సతీష్ కుమార్ బాబు, లక్కినేని నరేంద్రబాబు, ముప్పిడి శ్యామ్ సుధాకర్, గొంది మురళీమోహన్, తిరునాటి సంజయ్, తామ బాలరాజు, దర్గావళి, మరియు కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, మరియు తదితరులు పాల్గొన్నారు దమ్మపేట కోర్టు యొక్క మౌలిక వసతులు మరియు సౌకర్యాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి వసంత్ పాటిల్ మరియు దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి బి, భవాని, తదితరులు పాల్గొనడం జరిగింది

## విద్యుత్ షాక్ తగిలి మహిళా మృతి



లక్షెట్టిపేట, మార్చి 9 (వుదయం ప్రతినిధి) : మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాలలో విద్యుత్ షాక్ తగిలి గంధం తిరుమల (40) అనే మహిళ మృతి చెందినట్టు ఎస్సై సతీష్ ఆదివారం తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు స్నానానికి వేడినీళ్లు పెట్టుకోవడం కోసం బకెట్లో నీరు పోసి వాటర్ హీటర్ పెట్టే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు షాక్ తగిలి మృతి చెందినట్టు తెలిపారు. మృతురాలికి భర్త తిరుపతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతురాలి తల్లి భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మాజీ సర్పంచ్ బొజ్జ రాంచందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వైఎస్ఆర్



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : మార్చి వుదయం ప్రతినిధి : మండలంలోని అమ్మనబోల్ గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ బొజ్జ రాంచందర్ మోటకొండూరు మండల ఈనాడు పత్రిక విలేకర్ బొజ్జ రమేష్ తల్లి బొజ్జ చెంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆదివారం చంద్రమ్మ దశదిన కర్మలో పాల్గొని చెంద్రమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించి తదనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూ,,ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో తన వెంట అమ్మనబోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శీల బాలక్రిష్ణ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమాస విశ్వనాథం, లోట్ల రామిరెడ్డి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన యెల్లంల సంజీవరెడ్డి



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : మార్చి వుదయం ప్రతినిధి : మండలంలోని మాటూర్ గ్రామనికి చెందిన దేవరకొండ నత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూ,,ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో తన వెంట మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆనంతుల లక్ష్మారెడ్డి ,గ్రామ మాజీ సర్పంచ్ జెన్నె సిద్ధులు ,మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,బైరపక పరుషరములు,ఉపలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కుమారస్వామి, బైరపక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : మార్చి వుదయం ప్రతినిధి : మండలం లోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో ముదిరాజుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లా అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ సొసైటీ చైర్మన్ జోగేశ్వరరావు



మార్చి 9 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): ఆదివారం రోజు జిల్లా కేంద్రమైన ఖమ్మం పట్టణంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను దమ్మపేట సొసైటీ మాజీ చైర్మన్ రావు జోగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో బి ఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి తిరిగి పార్టీని అధికారంలో వచ్చే విధంగా కొన్ని విషయాలు మాట్లాడినట్టు రావు జోగేశ్వరరావు తెలియజేశారు అదేవిధంగా అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని రాబోయే రోజుల్లో బి ఆర్ఎస్ పార్టీ తిరిగే అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జోగేశ్వరరావు తో పాటు ముష్టిబండ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఉత్తమ కూచిపూడి డాన్సర్ అవార్డు అందుకున్న అనుపమ




హైదరాబాద్ మార్చి9 (వుదయం ప్రతినిధి ) : జోగిపేట పట్టణంకు చెందిన చిన్నారి చాపల అనుపమకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విసన్ నేషనల్ బుక్ అఫ్ రికార్డ్స్ వారి ద్వారా హైదరాబాదు నగరంలోని రవీంద్ర భారతిలో అనుపమకు ఉత్తమ కూచిపూడి అవార్డును అందజేశారు. హైద్రాబాద్ రవీంద్ర భారతి లో తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం లో శ్రీ దైవజ్ఞ శర్మ అనుపమకు ఉత్తమ కూచిపూడి నృత్య అవార్డు అందజేసారు. అనుపమ సంగారెడ్డి పట్టణంకు చెందిన నాట్య గురువు గీత యజ్ఞశ్రీ వద్ద కూచిపూడి నృత్య శిక్షణ పొందుతున్నది. జోగిపేట పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ పూర్వ విద్యార్థిని అనుపమను ఆ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ నాగేశ్వరరావుతో పాటు అతిధులు పలువురు అభినందించారు.

## వీకే ఓసి పి ప్రైవేట్ పరం చేస్తే ఆందోళనలు చేపడతాం ఐ ఎన్ టి యు సి



భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 09 (వుదయం ప్రతినిధి)ఐ ఎన్ టి యు సి ముఖ్య నాయకుల సమావేశంలో కొత్తగూడెం ఏరియా పరిధి లో వెంకటేష్ ఖని ఓసిపి ని ప్రవేట్ పరం కాకుండా సింగరేణి యాజమాన్యం చేయాలని , వెంకటేష్ ఖని మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు సింగరేణి సంస్థ ద్వారానే ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని అలా కాకుండా ప్రైవేట్ పరం చేస్తే ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి యూనియన్ కొత్తగూడెం ఏరియా ద్వారా ఆందోళనలను చేపడతామని ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు కి తెలిపారు. కొత్తగూడెం ఏరియా, జి ఎం ఈ విషయంపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంతవరకు సింగరేణి మిషనరీ సింగరేణి కార్మికుల మాన్ పవర్ తో నడపడానికి చూస్తున్నాం అని తెలిపారు

## లిఫ్ట్ ప్రతి ఎకరానికి నీళ్లు అందించాలని నిరసన దీక్షలు



అన్నపురెడ్డిపల్లి మార్చి 9 :(వుదయం ప్రతినిధి) సీతారామ ప్రాజెక్ట్ కలను సాకారం చేసిన ఘనత కెసిఆర్.ది రైతులు బీ ఆర్ఎస్ జిల్లా నాయకులు వేముల హరీష్ ఆద్వర్యంలో భారీగా పాలాభిషేకం చేసి, గోదావరి జలాలకు సారె సమర్పించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రైతులతో కలిసి ఈ సందర్భంగా వారు కెసిఆర్. ఈ ప్రాంత రైతుల బాగు కోసం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసిన ఫలాలను భూములు కోల్పోయిన ఈ ప్రాంతానికి ఇవ్వకుండా , ప్రాజెక్ట్ లో లేని ఇతర జిల్లాలకు తరలించటాన్ని నిరసిస్తూ గుంపెన క్రాస్ రోడ్ వద్ద నేషనల్ హైవే పై ప్రాజెక్ట్ కెనాల్ వద్ద భారీ నిరసన దీక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రులను హెచ్చరిస్తూ ఇప్పటికే అయినా ఇటువంటి కుట్రలను మానుకొని కెసిఆర్ ప్రతిపాదించినట్టు వెంటనే ఈ ప్రాంతంలో లింక్ కెనాల్ పనులు వెంటనే ప్రారంభించాలి అని లేని పక్షంలో వర్షా కాలం నాటికి పనులు ప్రారంభించకపోతే ఈ ప్రాంత రైతుల ఆగ్రహం ఎలా ఉంటుందో చూస్తారు అని , ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన భద్రాద్రి జిల్లా ఎమ్మెల్యే లు కూడా వెంటనే మంత్రులపై ఒత్తిడి తెచ్చి ఈ ప్రాంత రైతుల రుణం తీర్చుకోవాలి అని సూచించారు. అప్పటి వరకు ఈ ప్రాంత రైతులకు బీ ఆర్ఎస్ పార్టీ తరుపున పూర్తి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం, నిరసన దీక్షలో బీ ఆర్ఎస్ జిల్లా నాయకులు వేముల హరీష్ , మామిల్లపల్లి రామారావు , వద్ది వెంకటేష్ , బొల్లంపల్లి ప్రవీణ్ , జూపల్లి కిరణ్ , నున్నా గోపాలరావు , సన్నేపల్లి సుధాకర్ , నూనె చంటి, సుధీర్, కోటేశ్వరరావు, వెంకటరావు, శివ, వెంకట్రావు, శ్రావణ్ కుమార్, రవి బాబు, మానికల వెంకటేష్, సున్నం ప్రసాద్, వెంకటేశ్వర్లు, సభాని, బాజీ, గాలిబ్, సురేష్, భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## 136 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత,



పెద్దవంగర, మార్చి 9వుదయం (ప్రతినిధి): అక్రమంగా నిల్వ ఉంచిన 136 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. నమ్మదగిన సమాచారం మేరకు మండల పరిధిలోని లొట్ల బండ తండా, కొరిపల్లి గ్రామాల్లో నిర్వహించిన సోదాల్లో రూ. ఐదు లక్షల విలువచేసే 136 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేట జిల్లా, జైదపూర్ మండలం, వట్టిపల్లి గ్రామానికి చెందిన గుగులోతు రాజు, పెద్దవంగర మండల పరిధిలోని బావోజీ తండా కు చెందిన ధరావత్ కోబ్ల, నల్లగొండ జిల్లా, గుండ్లపల్లి మండలం, ద్రాయగూడెం గ్రామానికి చెందిన మేకల నాగయ్య, హైదరాబాద్ జిల్లా కొత్తపేట కు చెందిన ఐతే కృష్ణ అను నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసుకుని బియ్యం, డీసీఎం ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## అస్వస్థతతో ఎయిమ్స్‌లో చేరిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

న్యూఢిల్లీ: భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్(73)కు ఆదివారం తెల్లవారు జామున 2 గంటల సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో ఢిల్లీ ఎయిమ్స్‌లోని క్రిటికల్ కేర్ యూనిట్(సిసియూ)లో చేరారు. ఆయనకు ఎయిమ్స్ కార్డియాలజీ విభాగధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధర్యంలో చికిత అందిస్తున్నారు. ప్రస్తుతం జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్యం నిలకడగానే ఉన్నప్పటికీ డాక్టర్ల ఆబ్జర్వేషన్‌లో ఉన్నారు. ఇదిలావుండగా ప్రధాని నరేంద్ర మోడీ మధ్యాహ్నం ఆస్పత్రికి వెళ్లి ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆ తర్వాత తన 'ఎక్స్' పోస్టులో 'ఎయిమ్స్‌కు వెళ్లి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నాను. ఆయన ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి.నడ్డా సైతం ఎయిమ్స్‌కు వెళ్లి ధన్‌ఖడ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## బిజినెస్

### మహిళా దినోత్సవం సందర్భంగా ఈ బ్యాంకు ప్రత్యేక ప్రయోజనాలు!



మహిళా దినోత్సవం సందర్భంగా దేశ ఓ బ్యాంకు మహిళలకు ఒక ప్రత్యేక బహుమతిని అందించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా శుక్రవారం ఆటో స్వీప్ సౌకర్యంతో దీూదీ గ్లోబల్ ఉమెన్ సేవింగ్స్ అకౌంట్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. దీని వలన వినియోగదారులు తక్కువ ధరలకు గృహ రుణాలు, ఆటో రుణాలను పొందగలుగుతారు. అలాగే వడ్డీ రేట్లు కూడా ఎక్కువ పొందవచ్చు. మహిళా ఖాతాదారుల కోసం అటువంటి ఖాతాను ప్రవేశపెట్టిన మొదటి ప్రభుత్వ రంగ బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడా. ఈ ఖాతాలో రుణంపై ప్రాసెసింగ్ ఫీజు కూడా తక్కువగా ఉంటుంది. బ్యాంక్ తన కీలకమైన చీ=× ఆఫర్‌లలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రీమియం చీ=జు (రెసిడెంట్ ఎక్స్‌టర్నల్ అకౌంట్), చీ=ూ (రెసిడెంట్ ఆర్డినరీ అకౌంట్) సేవింగ్స్ అకౌంట్‌లను పునరుద్ధరించింది. తద్వారా కస్టమర్లకు మరింత ప్రయోజనకరమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడానికి దాని లక్షణాలు, ప్రయోజనాలను మెరుగుపరుస్తుంది. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బినా వహీద్ మాట్లాడుతూ.. దీూదీ గ్లోబల్ ఉమెన్ ఎన్ఆర్ఈ, ఎన్ఆర్ఓ సేవింగ్స్ అకౌంట్ నేటి ప్రపంచ భారతీయ మహిళల మారుతున్న గతిశీలతను గుర్తిస్తాయి. మహిళలకు ప్రీమియం బ్యాంకింగ్ అధికారాలు, ఆలోచనాత్మకంగా రూపొందించిన సౌకర్యాలను అందించడం ద్వారా వారిని సాధికారపరచడానికి ఇది రూపొందించింది. సవరించిన దీూదీ ప్రీమియం ఎన్ఆర్ఈ, ఎన్ఆర్ఓ సేవింగ్స్ ఖాతా అనేక బెనిఫిట్స్ తో వస్తుంది. వీటిలో మెరుగైన లావాదేవీ పరిమితులతో డెబిట్ కార్డ్, ఉచిత దేశీయ, అంతర్జాతీయ లాంజ్ యాక్సెస్, ఉచిత సేఫ్ డిపాజిట్ లాకర్లు, ఉచిత వ్యక్తిగత, విమాన ప్రమాద బీమా కవరేజ్ ఉన్నాయని బ్యాంక్ తెలిపింది.

### వారాంతం మార్కెట్లలో ఊగిసలాట



వరుసగా రెండు రోజులు లాభాల్లో సాగిన మార్కెట్లకు మళ్లీ వాణిజ్య యుద్ధ భయాలు పట్టుకున్నాయి. వారాంతం సెషన్‌లో తీవ్ర ఊగిసలాట మధ్య తుదకు నష్టాలు చవి చూశాయి. శుక్రవారం సెషన్‌లో బిఎస్ఇ సెన్సెక్స్ 7.51 పాయింట్లు తగ్గి 74,333కు పడిపోయింది. ఇంట్రాడేలో 246 పాయింట్లు లాభపడిన సూచీ.. మధ్యాహ్నం సమయంలో అమ్మకాలను ఎదుర్కొంది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 7.80 పాయింట్లు పెరిగి 22,552 వద్ద ముగిసింది. ఈ సూచీ ఇంట్రాడేలో 89 పాయింట్లు రాణించింది. సెన్సెక్స్-30లో జొమాటో, ఇండస్ఇండ్ బ్యాంక్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టైటాన్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్, టెక్ మహీంద్రా సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు రిలయన్స్ ఇండిస్ట్రీస్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్ తదితర స్టాక్స్ అధిక నష్టాలను చవి చూశాయి. గురువారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ. 2,377.32 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు.

# టొయోటా హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌లో ప్రధాన ఆకర్షణలు

టొయోటా కిర్లోస్కర్ మోటార్ నేడు భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఒడిదుడుకుల రోడ్లు మరియు రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడినది. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ ధృఢత్వం, శక్తి మరియు పనితీరును నిలుపుకుంటూ దూకుడు మరియు అధునాతనమైన ఆల్-బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. హైలక్స్ బ్లాక్ ఎడిషన్ యొక్క హృదయంలో 2.8ూ ఫోర్-సిలిండర్ టర్బో-డీజిల్ ఇంజిన్ ఉంది. ఇది 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ (500 చీఎ టార్క్) తో అందుబాటులో ఉంది. ఇది 4 శ 4 డ్రైవ్‌ట్రెయిన్. టొయోటా యొక్క ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రతా లక్షణాలు మరియు అత్యుత్తమ-తరగతి సౌకర్యం హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను దాని విభాగంలో ప్రత్యేకంగా నిలిపాయి. హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌లో భద్రతకు అమిత ప్రాధాన్యత ఉంది. ఇందులో 7 ూ=ూ ఎయిర్‌బ్యాగ్‌లు, వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ డిఫరెన్షియల్ లాక్ మరియు అత్యుత్తమ నిర్వహణ మరియు నియంత్రణ కోసం ఆటోమేటిక్ లిమిటెడ్ స్లిప్ డిఫరెన్షియల్ ఉన్నాయి. అదనంగా, హిల్ అసిస్ట్ కంట్రోల్ మరియు డౌన్‌హిల్ అసిస్ట్ కంట్రోల్ వంపులు మరియు కఠినమైన భూభాగాలపై మెరుగైన భద్రతను అందిస్తాయి. ఫ్రంట్




పార్కింగ్ సెన్సార్లు ఇరుకైన ప్రదేశాలలో సౌలభ్యాన్ని జోడిస్తాయి, నమ్మకంగా మరియు సురక్షితమైన డ్రైవ్‌ను నిర్ధారిస్తాయి. ఈ ఆవిష్కరణ గురించి టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ.. " టొయోటా వద్ద ఎప్పటికప్పుడు మెరుగైన కార్లను అందించాలనే మా నిబద్ధత మా కస్టమర్ల వైవిధ్యమైన చలనశీలత అవసరాలు మరియు ప్రాధాన్యతలను లోతుగా అర్థం చేసుకోవడంలో ముందుంటుంది. టొయోటా హైలక్స్ చాలా కాలంగా మన్నిక మరియు పనితీరుకు చిహ్నంగా ఉంది హైలక్స్ బ్లాక్ ఎడిషన్ పరిచయంతో, మేము ఈ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నాము" అని అన్నారు

# ఏపీలో ప్రీమియర్ ఎనర్జీస్ ప్లాంట్

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ప్రీమియర్ ఎనర్జీస్.. ఆంధ్రప్రదేశ్‌కు తన కార్యకలాపాలు విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ఏపీలోని నెల్లూరు జిల్లా నాయుడుపేట వద్ద 4 గిగావాట్ల సామర్థ్యం గల సోలార్ ఫొటోవోల్టాయిక్ (పీవీ) సెల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ చిరంజీవ్ సలూజా వెల్లడించారు. రూ.1,700 కోట్ల పెట్టుబడితో 169 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంట్ 2026 జూన్ నాటికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా 1,200 మందికి ఉపాధి లభిస్తుందని సలూజా చెప్పారు. దేశవ్యాప్తంగా కార్యకలాపాలు విస్తరించాలన్న వ్యూహంతో పాటు నిర్వహణా వ్యయాలు తగ్గించుకోవటం, నౌకాశ్రయానికి చేరువగా ఉండాలన్న ఉద్దేశంతో ఏపీలో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. కంపెనీ ఇప్పటికే హైదరాబాద్, రావిర్యాల ఎలక్ట్రానిక్ సిటీలో 2 గిగావాట్ సెల్, 4గిగావాట్ మాడ్యుల్ స్థాపిత సామర్థ్యం గల ప్లాంట్లను నిర్వహిస్తోంది. తెలంగాణలో 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్ ప్లాంట్: కార్యకలాపాల విస్తరణలో భాగంగా గత ఏడాది తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా సీతారాంపూర్ వద్ద 75 ఎకరాల విస్తీర్ణంలో రూ.3,000 కోట్ల పెట్టుబడితో 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్, 4 గిగావాట్ల సోలార్ సెల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చిరంజీవ్ సలూజా తెలిపారు. అయితే భారత ప్రభుత్వ మేకిన్ ఇండియా విజన్‌కు అనుగుణంగా ఉండటంతో పాటు భౌగోళికంగా కార్యకలాపాలు విస్తరించాలన్న ఉద్దేశంతో తెలంగాణలో ఏర్పాటు చేయతలపెట్టిన 4 గిగావాట్ల సెల్ ప్లాంట్‌ను ఏపీలో నెలకొల్పాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కాగా ఇప్పటికే సీతారాంపూర్‌లో ఏర్పాటు చేస్తున్న 4 గిగావాట్ల సోలార్ మాడ్యుల్ ప్లాంట్ పనులు చురుగ్గా సాగుతున్నాయని, ఇది ఈ ఏడాది డిసెంబరు నాటికల్లా అందుబాటులోకి రానుందని వెల్లడించారు. మరోవైపు మహేశ్వరం వద్ద



రూ.800 కోట్లతో నెలకొల్పుతున్న 1 గిగావాట్ సెల్, 1 గిగావాట్ మాడ్యుల్ ప్లాంట్ జూన్ నాటికల్లా పూర్తి కానుందని తెలిపారు. ఈ ప్లాంట్ల ద్వారా 1,500 మందికి ఉద్యోగాలు రానున్నాయని సలూజా వెల్లడించారు.

## స్పోర్ట్స్

# రోహిత్, కోహ్లి కాదు.. ఫైనల్లో అతడే గేమ్ ఛేంజర్'

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025 టైటిల్‌ను ముద్దాడేందుకు టీమిండియా అడుగుదూరంలో నిలిచింది. దుబాయ్ వేదికగా ఆదివారం జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో భారత్ తాడోపేడో తెల్చుకోనుంది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో తుది మెట్టుపై బోల్తా పడిన భారత జట్టు.. ఈసారి మాత్రం ఎలాగైనా విజేతగా నిలవాలని పట్టుదలతో ఉంది. అందుకు తగ్గట్టు ఫైనల్ మ్యాచ్ కోసం రోహిత్ సేన ప్రత్యేక వ్యూహాలను రచిస్తోంది. హెడ్‌కోచ్ గౌతం గంభీర్ నేతృత్వంలో భారత జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. మరోవైపు న్యూజిలాండ్ సైతం ఛాంపియన్స్ ట్రోఫీ-2000 ఫైనల్ ఫలితాన్ని పునరావృతం చేయాలని భావిస్తోంది. 2000లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో కివీస్ చేతిలో మెన్ ఇన్ బ్లూ ఓటమి చవిచూసింది. అయితే అప్పటికంటే ఇప్పుడు భారత జట్టు అన్ని విభాగాల్లో పటిష్టంగా కన్పిస్తోంది. టీమిండియాను ఓడించడం అంత సులువు కాదు. ఈ నేపథ్యంలో భారత మాజీ బ్యాటర్ సబా కరీం ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ఛాంపియన్స్ ట్రోఫీ-2025ను గెలుచుకునేందుకు భారత్‌కు అన్ని రకాల అర్హతలు ఉన్నాయి.



ప్రస్తుత భారత జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచిన తర్వాత మరోసారి 2017లో భారత్‌కు టైటిల్‌ను సొంతం చేసుకునే అవకాశం లభించింది. కానీ ఆ ఎడిషన్‌లో భారత్ తుది మెట్టుపై బోల్తా పడింది. కానీ ఈసారి మాత్రం టీమిండియా వద్ద అద్భుతమైన స్పిన్నర్లు ఉన్నారు. ఈ ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టుకు శ్రేయస్ అయ్యర్ కీలకంగా మారనున్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు ఎక్స్ ఫ్యాక్టర్లగా మారుతారని నేను అనుకోవడం లేదు. వారిద్దరూ అనుభవజ్ఞులైన ఆటగాళ్లు అయినప్పటికి.. న్యూజిలాండ్? బౌలర్ల ముందు కాస్త బలహీనంగా కన్పించే ఛాన్స్ ఉంది. అయితే ఈ సీనియర్ ద్వయం నుంచి ఫైటింగ్ నాక్స్ ఆశించవచ్చు. ప్రస్తుత జట్టుపై మాత్రం నాకు పూర్తి నమ్మక?ం ఉంది. ఇంగ్లండ్‌ను 3-0 తేడాతో ఓడించి ఈ మెగా టోర్నీలో అడుగుపెట్టారు. ఇక్కడ కూడా గ్రూపు మ్యాచ్‌లన్నీ గెలిచి.. ఆ తర్వాత సెమీస్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నారు. రోహిత్ శర్మ అండ్ కో మంచి రిథమ్‌లో కన్పిస్తున్నారు. అయితే బ్లాక్ క్యాప్స్‌ను ఓడించడం అంత సలువు కాదు. గతంలో చాలా టోర్నమెంట్లలో చివరవరకు వచ్చి ఓటములను ఎదుర్కొన్నారు. అయితే ఐసీసీ టోర్నీల్లో మాత్రం భారత్‌పై వారికి మంచి రికార్డు ఉంది. కాబట్టి ఈ మ్యాచ్ రసవత్తరంగా సాగడం ఖాయమని" స్టార్‌స్పోర్ట్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కరీం పేర్కొన్నాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఇండియా ఓడిపోతే.. రోహిత్ శర్మ రిటైర్ అవుతాడా?

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఒకవేళ ఇండియా ఓడిపోతే.. రోహిత్ శర్మ భవిష్యత్తు ఏంటన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఫైనల్లో ఇండియా ఓడిపోతే, కెప్టెన్ రోహిత్ శర్మ .. వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించిన కథనాన్ని ఓ మీడియా రాసింది. ఇటీవల ఆస్ట్రేలియా సిరీస్‌లో ఓటమితో రోహిత్ తీవ్ర వత్తిడికి లోనైన విషయం తెలిసిందే. అయితే ఆదివారం జరిగే సీటీ ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఇండియా ఢీకొట్టనున్నది. ఫైనల్లో ఒకవేళ ఇండియా గెలిస్తే, అప్పుడు రోహిత్ శర్మ తన కెరీర్‌ను మరింత కాలం పొడిగించే అవకాశాలు ఉన్నాయని ఆ రిపోర్టులో పేర్కొన్నారు. 2024లో టీ20 వరల్డ్‌కప్ గెలిచిన తర్వాత.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలు.. ఆ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పేశారు. కేవలం రెండు ఫార్మాట్లు ఆడేందుకు మాత్రమే ఆసక్తి చూపారు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత మళ్లీ జూన్‌లో ఇంగ్లండ్‌లో ఇండియా పర్యటిస్తుంది. ఆ తర్వాత భారత్ పాల్గొనే అతిపెద్ద వన్డే టోర్నమెంట్ దగ్గర్లో ఏదీ లేదు. మళ్లీ 2027లో వన్డే వరల్డ్‌కప్ జరగనున్నది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత వరల్డ్‌కప్‌కు మరీ ఎక్కువ సమయం ఉన్న కారణంగా.. జట్టులో ఆటగాళ్ల మార్పులు భారీగా చోటుచేసు కునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఒకవేళ ఇండియా గెలిచినా, లేక ఓడినా.. తన భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశం పూర్తిగా రోహిత్ చేతుల్లో ఉంటుందని రిపోర్టు ద్వారా తెలుస్తోంది. ఒకవేళ ఇండియా గెలిస్తే, జట్టులో సభ్యుడిగా రోహిత్ కంటిన్యూ అవుతాడని



పేర్కొన్నారు. కెప్టెన్సీ బాధ్యతలను మరొక్కరికి అప్పగించే అవకాశం ఉన్నది. హార్దిక్ పాండ్యా లేదా శుభమన్ గిల్‌కు కెప్టెన్సీ ఇవ్వనున్నారు.

## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు ముందు టీమిండియాకు షాక్..!



భారత్ న్యూజిలాండ్ జట్ల మధ్య ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌కు ముందు టీమిండియాకు షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ కి గాయమైంది. శుక్రవారం ప్రాక్టీస్ సెషన్ సందర్భంగా ఫాస్ట్ బౌలర్‌ను ఎదుర్కొంటున్న కోహ్లీ మోకాలి కింది భాగంలో బంతి బలంగా తగిలింది. దాంతో ఆయన ప్రాక్టీస్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. వెంటనే టీమ్ ఫిజియో బృందం కోహ్లీకి గాయమైన చోట నొప్పిని తగ్గించే స్ప్రే కొట్టి, బ్యాండేజీ వేశారు. గాయం కొంచెం బాధిస్తున్నప్పటికీ కోహ్లీ ప్రాక్టీస్ సెషన్ ముగిసేవరకు పరిశీలిస్తూ గ్రౌండ్‌లోనే ఉన్నాడు. గాయం పెద్దగా నొప్పెం లేదని తన టీమ్‌మేట్స్‌కు, టీమ్ సపోర్టింగ్ స్టాఫ్‌కు కోహ్లీ చెప్పడం కనిపించింది. ఆ తర్వాత భారత్ కోచింగ్ సిబ్బంది కోహ్లీ గాయంపై క్లారిటీ ఇచ్చారు. కోహ్లీకి తగిలింది తీవ్ర గాయమేమీ కాదని, ఫైనల్ మ్యాచ్ ఆడేందుకు ఆయన పూర్తి ఫిట్‌గా ఉన్నాడని కోచింగ్ సిబ్బంది స్పష్టం చేశారు. కాగా, ఫైనల్లో న్యూజిలాండ్‌ను తక్కువ అంచనా వేయడానికి లేదు. ఎందుకంటే ఐసీసీ టోర్నమెంట్లలో భారత్-న్యూజిలాండ్ 16 మ్యాచ్‌లలో తలపడగా అందులో న్యూజిలాండ్ 10-6 తేడాతో ఆధిక్యంలో ఉంది. దుబాయ్ వేదికగా భారత్-న్యూజిలాండ్ మధ్య ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

# సనాతన సాంప్రదాయాల సిరి ధర్మపురి



కోరిన కోర్కెలు తీర్చే ధర్మపురి లక్ష్మీ సమేత నారసింహ (యోగ, ఉగ్ర), శ్రీ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు మార్చి 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు సాంప్రదాయ రీతిలో జరుగనున్నాయి. సర్వ దేవతా మూర్తులను కలిగి 'ధర్మపురిని దర్శిస్తే యమపురి ఉండదు' అని విఖ్యాతి నందిన ప్రాచీన చరిత్ర, పౌరాణిక ప్రాధాన్యత కలిగిన ధర్మపురి క్షేత్రంలో ఏటా ఫాల్గుణ శుక్ల ఏకాదశి నుండి 13రోజులు వరుసగా స్థానిక దైవాల వార్షిక ఉత్సవాలు సాంప్రదాయ రీతిలో నిర్వహించడం అనాదిగా ఆచరణలో ఉంది.

"భూషణ వికాస శ్రీ ధర్మపుర నివాస, దుష్ట సంహార నరసింహ దురితదూర" అనే మకుటంతో భక్తాగ్రేసరుడు శేషప్ప (కాకుస్తం శేషా చలదాసు) రచించిన నరసింహ శతకంలోని పద్యాల మాధుర్యాన్ని ఆస్వాదించని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. భారతీయ ప్రాచీన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు పట్టు కొమ్మగా, హైందవ సనాతన సంప్రదాయాలకు కేంద్ర బిందువుగా, పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్నది... సుప్రసిద్ధ ప్రాచీన ధర్మపురి పుణ్యతీర్థం. అవిభక్త కరీంనగర్ జిల్లా కేంద్రానికి క 71 కిలోమీటర్ల ఉత్తరాన, ప్రస్తుత జగిత్యాల జిల్లా కేంద్రానికి 27 కిలోమీటర్ల ఈశాన్యన, తెలంగాణలోని సుప్రసిద్ధ పుణ్యక్షే త్రంగా, దక్షిణ కాశీగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్నది క్షేత్ర రాజం. ప్రధానంగా శివకేశవుల నిలయమై, అపురూపమైన బ్రహ్మ, యమ ధర్మరాజు దైవాలతో త్రైమూర్త్య క్షేత్రంగా, శ్రీలక్ష్మీనర సింహ, రామలింగేశ్వర ఆలయాలు, మసీదు అనాదిగా పక్కపక్కనే కలిగి, పలు క్రైస్తవ ప్రార్థనా మందిరాలతో... వైష్ణవ, శైవ ముస్లిం, క్రైస్తవ మత సామరస్యానికి ప్రతీకగా నిలచి ఉన్నదీ గోదావరీ తీరస్థ పుణ్యతీర్థం. బ్రహ్మాండ, స్కంధ పురాణాలలో, మడికి సింగన పద్మ పురాణంలో, చెరికొండ ధర్మన్న చిత్ర భారతంలో, కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో, ఏకామ్రనాథుని ప్రతాపరుద్ర చరిత్రలో, నృసింహదాసు మైరావణ చరిత్రలో, పోతనా మాత్యుని నారాయణ శతకంలో, పింగళి సూరనా ర్యుని కళాపూర్ణోదయంలో, శేషాచలదాసు... నరహరి, నృసింహ, నృకేసరి శతకాలలో, కాకతీయా నంతర శాసనాలలో, మధ్యయుగ దాన పత్రాలలో ధర్మపురి క్షేత్ర ప్రాశస్త్యం ప్రశంసించ బడింది.

పూర్వం ధర్మవర్మ మహారాజు ధర్మదేవత భక్తుడై, ప్రజలను ధర్మ కార్యోన్ముఖులను చేయడానికి చేసిన తపస్సు ఫలితంగా "ధర్మపురి" నామాంకితమై, నృసిం హుడు భక్తుల కోర్కెల తీర్చేందుకై ఇచ్చట వెలసి యున్నాడని, పురాణాలు స్పష్ట పరుస్తు న్నాయి. గౌతమ మహర్షి, తన బ్రహ్మహత్య పాతకాన్ని పోగొట్టు కునేందుకు పరమశివుని గూర్చి తపస్సు చేసి, ఆయన జటాజూటం నందు గల "గంగా దేవి"ని ధర్మపురికి రప్పించినందున "గౌతమి" "గోదావరి" అని నదీ పేర్లు వచ్చినట్లు స్థల పురాణం విశదపరుస్తున్నది. శ్రీరామచంద్ర స్థాపిత రామేశ్వరాలయం, అక్కపెల్లి రాజేశ్వరాలయం, శ్రీరామాలయం, దత్తాత్రేయ, గౌతమేశ్వర, శ్రీసాయి శివ బాలాజీ, అయ్యప్ప, ప్రసన్నాంజనేయ, భక్తాంజనేయ, యమ ధర్మరాజు, సంతోషిమాత, సత్యవతీ, మహాలక్ష్మి మందిరాలు ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. రామాయణ, భారత, భాగవతాది పురాణ ఘట్టాలు చెక్కబడిన నృసింహాల యపు కాకతీయుల శిల్పకళకు అద్దం పట్టే కళ్యాణ మంటపం, శివాలయం లోని గణేష చండిక, సప్తమాతృకలు, నల్లశనపు రాతిపై సమంశ పద్ధతిలో చెక్కబడిన శ్రీరామలక్ష్మణ, సీతాదేవిల విగ్రహాలు మిగుల మనోజ్ఞమై ఉన్నాయి. ధర్మపురి క్షేత్రం మొదట జైన, బౌద్ధ యుగము లందు ఆర్ష విద్య ప్రచార కేంద్రమై, విదర్భ రాజ్య పోషణలో మున్యాశ్రమంగా ఉండేది. తర్వాత శాతవాహన, బాదామి చాళుక్య, రాష్ట్రకూట, కళ్యాణి చాళుక్య, కాకతీయ, రేచర్ల వెలమల మరియ నిజాం రాజుల ఏలుబడిలో అద్వితీయ వైభవాన్ని అనుభవించింది. ప్రతాప రుద్రుని కాలంలో ఢిల్లీని ఏలిన అల్లావుద్దీన్ ఖిల్జీ సేనాని మాలిక్ నాయబ్ కాఫూర్ సైన్యం క్రీస్తు శకం 1309లో ఇందూరు (నిజామాబాద్) మీదుగా కాకతీయులపై దండెత్తిన సమయంలో ఇచ్చటి నరసింహ ఆలయం, రామేశ్వరాలయాలను ధ్వంసం చేసినట్లు చరిత్ర చెబుతున్నది. 14వ శతాబ్ది మూడవ పాదంలో



నారాయణాశ్రమ స్వామి అనే సన్యాసి, నాటి రామగిరి పాలకుడైన ముప్ప భూపతి సేనాని కేశనమంత్రి సాయంతో నారాయణ పురమను మఠంను స్థాపించి, భాష్మణులకు గృహములను నిర్మింపజేసి, అన్న సత్రాన్ని నెలకొల్పారు. 1724–50 మధ్య ధర్మపురి వాసులు తిరిగి నృసింహాలయాన్ని నిర్మించారు.

క్షేత్ర ప్రాశస్త్యం

అద్వితీయ మహిమాన్వియైన ధర్మపురి క్షేత్రమున యాత్రికుల సౌకర్యార్థం నివాస స్థానములను కట్టించు వారు భగవత్కటాక్షమున ఉత్తమ భవనముల పొందగలరని, ఇచ్చటి జీర్ణమందిర ములను ఉద్ధరించు వారు వైకుంఠమునందు ఉత్తమ సుఖములను అనుభవించ గలరని, శ్రీనృసింహుని పూజ కొరకు పూల చెట్లను పెంచు వారు నందనాది వనములతో సౌఖ్యములను అనుభవించగ లరని, శ్రీనృసింహు శాల్యాన్నమును, దద్యన్నమును మరియు పులిహోరను నైవేద్యమిడు వారు అన్నదాతలై భగవత్కటాక్షమునకు పాత్రులగుదురని, నృసింహుని ప్రీతికై క్షేత్రమున బ్రహ్మణులకు భూదానం, గోదానం మరియు హిరణ్యాది దానముల నొసంగువారు ముందు జన్మమున సార్వభౌము లగుదురని, క్షేత్రమున దీనాదులకు, దంపతులకు, బ్రహ్మచారులకు పశు పక్ష్యాదులకు అన్నదాన మొనర్చినచో, నృసింహ కటాక్షమున వారి వారి పితృ దేవతలు మోక్షమును పొంద గలరని, శౌనకాది మహర్షులకు నైమిషారణ్యము నందు సూత పౌరాణికులు వివరించినట్లు స్కంధ పురాణాంతర్గత ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం విశద పరుస్తున్నది.

నరసింహ అవతార ప్రత్యేకత

రామకృష్ణాది అవతారములవలె గాక , నిర్యాణం లేని శాశ్వత అవతారమైన శ్రీనరసింహుని జయంతి, హిందూ పండగలలో అత్యంత ఆధ్యా త్మిక ప్రాధాన్యత నొందింది. వైశాఖ శుద్ధ చతుర్దశి పుణ్య తిథియందు ఉద్భవించిన నారసింహుని పూజలతో, అకాల మృత్యుభయ ముండదని, దుష్ట గ్రహ బాధలు, పైశాచిక చేతబడుల ప్రయోగాలను తిప్పికొట్టే శక్తి నారసింహ మంత్రానికి గల దని భక్తుల, సాంప్రదాయాచరణాసక్తుల ప్రగాఢ విశ్వాసం. "ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో ముఖం: నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహం" అనే మంత్రంతో నరసింహ స్వామిని పూజిస్తే శతృ జయం కలుగుతుంది. పగలు రాత్రి కాని సంధ్యా సమయాన, నరుడు జంతువు కాని రూపంతో, భూమ్యాకాశాలు కాని తొడలపై, సజీవము నిర్జీవ మూ కాని చేతిగోళ్ళతో, హిరణ్య కశిపుని చీల్చి భక్త జన రక్షకుడై, సుదర్శన, శంఖ, చక్ర, ఖడ్గ, అంకుశ, పాశు, పరశు, ముసల, కులిశ, పద్మాదులను కలిగి గదాధరుడై ప్రకాశించిన ఉగ్రనారసింహ అవతార తత్వం మిగతా అమారాలకు భిన్నం..

13రోజుల బ్రహ్మోత్సవాలు

ఈ సంవత్సరం మార్చి 10 వతేదీ సోమ వారం నుండి 22వ తేదీ శని వారం వరకు, ప్రధానంగా మార్చి 11 వ తేదీ గోధూళి సుముహూర్తంలో స్వామి వారల కల్యాణోత్సవం, 14,15,16, తేదీలలో వరుసగా... బ్రహ్మ పుష్కరిణీ (కోనేరు)లో సాయంత్రం శ్రీ యోగానంద నరసింహ, శ్రీ ఉగ్ర నరసింహ, శ్రీ వేంకటేశ్వర స్వామి వారల తెప్పోత్సవం, డోలోత్సవంబీ 19న సాయంత్రం రథోత్సవం, 20,21,22 తేదీలలో ముప్వురు స్వామి వారల ఏకాంతోత్సవాలు ఘనంగా, సంప్రదాయ రీతిలో జరుగ నున్నాయి. నిత్య ఆరాధనలతో పాటు ప్రత్యేక, పూజాదికాలు నిర్వహించ నున్నారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధ్యక్షతన, దేవస్థానం ఏసీ, ఈఓ శ్రీనివాస్, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, వివిధ ఆలయాల అర్చకులు, సిబ్బంది, కార్యక్రమాల ఏర్పాట్ల నిర్వహణలలో నిమగ్నమై ఉన్నారు.

# ఆధునిక యుగంలో అద్భుత ఆవిష్కరణ దూరవాణి

నేడు మనం వాడుతున్న ఫోన్లకు మాతృక అయిన "టెలిఫోన్" అనేదాన్ని కనిపెట్టింది అమెరికాకు చెందిన "అలెగ్జాండర్ గ్రాహెంబెల్" అని మనలో చాలామందికి తెలిసే ఉంటుంది. టెలీ ఫోను అంటే... టెలీ అనగా దూర, ఫోను అంటే వాణి... దూరవాణి అని అర్థం. ఇది సాధారణంగా ఇద్దరు, మరికొన్ని సమయాలలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది సంభాషించు కునేందుకు ఉపయోగిస్తుంటారన్న సంగతి మనకు తెలిసిందే. అలెగ్జాండర్ గ్రాహెంబెల్ స్కాట్లాండులోని ఎడిన్‌బర్గ్ అనే ప్రాంతంలో మార్చి 3, 1847వ సంవత్సరంలో జన్మించాడు. ఆయన తండ్రి పేరు అలెగ్జాండర్ మెల్‌విల్లే బెల్ (ప్రొఫెసర్) కాగా, తల్లి పేరు ఎలిజా గ్రేస్ గ్రాహెంబెల్. చిన్న వయసు నుంచే సహజంగానే అనేక విషయాల పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. ముఖ్యంగా గ్రాహెంబెల్ కు ఆ రోజుల్లోనే పరిశీలనా శక్తి అధికంగా ఉండేది. తన పక్కింట్లో నివాసముండే తన స్నేహితుడు బెన్ హెర్డ్‌మెన్ సహాయంతో గ్రాహెంబెల్ 12 ఏళ్ల ప్రాయంలోనే "ఇన్వెంట్" అనే పేరుతో చిన్న వర్క్‌షాప్‌ను నిర్వహించాడు. తల్లి క్రమేణా వినికిడి శక్తిని కోల్పోవడంతో ఆమెతో మాట్లాడే క్రమంలో సంజ్ఞలతో భావ వ్యక్తీకరణలో ఆరితేరాడు. ఆమె నుదిటి ఎముకకు దగ్గరగా ఒక రకమైన ఉచ్చారణతో మాట్లాడే ప్రయత్నంలో ధ్వని శాస్త్రాన్ని అర్థం చేసుకున్నాడు. బెల్‌లోని విజ్ఞాన తృష్ణకు తల్లి చెవిటితనం కూడా ఓ కారణం. ఆపై ఎడింబరో విశ్వ విద్యాలయంలో ధ్వని, వినికిడి శాస్త్రాలు చదివి అమెరికాలోని బోస్టన్ విశ్వ విద్యాలయంలో 'గాత్ర సంబంధిత శరీర శాస్త్రం' (వోకల్ ఫిజియా లజీ)లో ప్రొఫెసర్‌గా



చేరాడు. భార్య సైతం వినికిడి శక్తిని కోల్పోవడంతో బధిరుల కోసం పరిశోధనలు చేసి, వారు వినగలిగే శబ్ద పరికరాలను రూపొందించాడు. పగలంతా బోధిస్తూ, రాత్రంతా మేలుకుని ప్రయోగాలు చేసేవాడు. ఆ కృషి కారణంగానే తీగల ద్వారా శబ్ద తరంగాలను పంపగలిగే టెలిఫోన్‌ను కనిపెట్ట గలిగాడు. లోహపు తీగ చుట్టబడిన ఒక శాశ్వత అయస్కాంతం దగ్గర పల్చని ఇనుప రేకును కంపింపజేస్తే, కంపనాల తీవ్రతకు అనుగుణంగా తీగలో విద్యుత్ ప్రవాహం ఏర్పడు తున్నట్లు బెల్ కనుగొన్నా డు. శబ్దాన్ని ప్రసారం చేయటానికి ఈ సిద్ధంతం బాగా ఉపకరిస్తుందని గ్రహించాడు. థామస్ వాట్సన్ అనే మెకానిక్ తో బాటు దీనికి సంబంధించిన ప్రయోగాలు చేసుకుంటూ అతడు పచ్చిక బయళ్ళలో, మైదానాల్లో, బీడు భూముల్లో తిరుగుతుండే వాడు. జీవితంలో ఎన్నో ఒడిదుడు కులు, అపజయం వెక్కిరించాయి. ప్రోత్సహించేవారు కరువయ్యారు. ఎటు చూసినా నిరాశా నిస్పృహలే తారసిల్లాయి. టెలిఫోన్ ద్వారా నోటిమాటల్ని దూర ప్రదేశాలకు అందించే కృషి చేస్తున్నానని చెబితే నలుగురు నవ్విపోతారేమో అని భయ పడుతూ అజ్ఞాతంగా కాలం గడిపేవాడు. కాబోయే మామ కూడా ఇది అంతా ఒక పగటి కల అని కొట్టి పారేశాడు. 1875 జూన్ లో ఒకరోజు వర్క్ షాప్ కి ఇటూ, అటూ ఉన్న రెండు గదుల్లో ప్రసారిణి, రిసీవర్ లను వుంచి వెల్, వాట్సన్ ప్రయోగాలు చేస్తుండగా ఒకదాని ఇనుపరేకు అయస్కాంతానికి అతుక్కు పోయింది. దాన్ని లాగాలని వాట్సన్ ప్రయత్నించినపుడు బెల్ వద్ద వున్న ఇనుపరేకు కూడా కంపించసాగింది. ఇనుపరేకు దగ్గర చెవి ఉంచగా శబ్దం కూడా వినబడింది. ఒక పక్క ఇనుపరేకును అయస్కాంతానికి చాలా దగ్గరగా ఉంటే ప్రయోగ ఫలితాలు సంతృప్తి కరంగా ఉంటాయని వాళ్ళూ గ్రహించారు. ఇలా కొన్ని నెలలు కృషి చేశాక మొదటి పటిష్ఠమైన టెలిఫోన్ నిర్మించారు. బాటరీ అవసరం లేకుండా ప్రసారిణిలో ఉత్పత్తి అయ్యే అల్ప విద్యుత్ వల్లనే ఇది పనిచేయసాగింది.

1876 మార్చి 10న టెలిఫోన్ ప్రసారిణి బెల్ ఇంటి రెండో అంతస్తు లోనూ, రిసీవర్ ని మొదటి అంతస్తు లోనూ, అమర్చి బెల్ ఫోన్ లో ఇలా మాట్లాడాడు.–"మిస్టర్ వాట్సన్, మీతో పనుంది, పైకి రండి" –. ఫోన్ లో మాట్లాదిన తొలి పలుకులుగా ఈ పదాలు ప్రసిద్ధి కెక్కాయి. ఒకటి రెండు నిముషాల్లో మెట్లెక్కి రొప్పుతూ, రోజుతూ వాట్సన్ బెల్ వద్దకు పరుగెత్తి వచ్చి "ఫోన్ పనిచేస్తుంది. మీ మాటలు నాకు వినబడ్డాయి." అని అరిచాడు.

ఇలా కనిపెట్టినదే టెలీఫోను. దీనిని 1876 మార్చి 10న గ్రాహెంబెల్ మొదటిసారిగా ఉపయోగిస్తూ, వాట్సన్‌తో మాట్లాడారు. దీనిపై 1876లో ఆయనకు లభించిన పేటెంట్ అమెరికాలోనే శాస్త్రరంగంలో మొదటిది. గ్రహంబెల్ ను చాలామంది టెలిఫోన్ ఆవిష్కర్తగా గుర్తుంచుకున్నా ఆయన వివిధ రంగాలలో ఆసక్తిని కనబరచాడు. ఆప్టికల్ టెలి కమ్యూ నికేషన్స్, హైడ్రోఫాయిల్స్, ఏరోనా టిక్స్ రంగాల్లో కూడా అనేక ఆవిష్కరణలు చేశాడు. నేషనల్ జియోగ్రాఫిక్ సొసైటీ వ్యవస్థాప కుల్లో గ్రాహంబెల్ కూడా అయన ఒకరు. 1880 వ సంవత్సరంలో టెలిఫోన్ ఆవిష్కరణకు గాను ఫ్రెంచి ప్రభు త్వం ప్రధానం చేసే వోల్టా పురస్కా రాన్ని గెలుచుకున్నాడు. దీని విలువ 50,000 ఫ్రాంకులు ( సుమారు 10,000 డాలర్లు).

తన జీవిత కాలమంతా రకరకాల పరిశోధనలతో గడిపిన గ్రాహెంబెల్ తన 75 సంవత్సరాల వయసులో చక్కెర వ్యాధికి గురై, 1922 ఆగస్టు 2వ తేదీన మరణించాడు.

# రాగి, ఇత్తడి వాడితే మీ ఆరోగ్యం పుత్తడే



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): పూర్వం ఒకప్పుడు మన పెద్దలు రాగి, ఇత్తడి వస్తువులనే వాడేవారు. ఇప్పుడంటే అంతా ప్లాస్టిక్‌మయం అయిపోయింది. రాగి చెంబు, ఇత్తడి వస్తువులు, రాగి సామగ్రి, రాగితో ఉపయోగాలు, రాగి ప్రయోజనాలుపూర్వం ఒకప్పుడు మన పెద్దలు రాగి, ఇత్తడి వస్తువులనే వాడేవారు. ఇప్పుడంటే అంతా ప్లాస్టిక్‌మయం అయిపోయింది. ఆరోగ్యంగా ఉండడానికి, శుభ్రంగా జీవించడానికి మన సంప్రదాయాల్లోని కొన్ని విషయాలు చాలా దోహదం చేస్తాయి. అటువంటిదే రాగి పాత్రల వాడకం. ఇంట్లో పూజా పునస్కారాలకు మనం రాగి లేదా వెండి పాత్రలు వాడడం కద్దు. ఈ లోహాలకున్న యాంటీ బ్యాక్టీరియల్ గుణాలే ఆ లోహాలను పూజార్హం చేశాయి. అంతేనా.. ఒక్కసారి తాతముత్తాతల కాలంలోకి రీవైండ్ అయితే.. రాగి బిందెలు, ఇత్తడి గిన్నెలు, కొండొకచో కంచు సామగ్రి చూడొచ్చు. వాటన్నింటిలోనూ రాగి ఉంటుంది. ఈ రాగికి ఇంత ప్రాధాన్యం ఎందుకు? మన జీవితంలో ఒక భాగమైపోవడంలో ఈ లోహానికున్న లక్షణాలేంటి? అని ఆధునిక పరిశోధకులు తరచి చూస్తే.. బోలెడన్ని మంచి విషయాలు ఈ లోహం గురించి బయటపడ్డాయి. మన పెద్దలు రాగి, ఇత్తడి పాత్రలను విరివిగా ఉపయోగించడం వల్లే వారు అనారోగ్యాల బారిన పడకుండా ఉండేవారు. మనం కూడా రాగి, ఇత్తడి పాత్రలను వాడితే ఆరోగ్యంగా ఉండవచ్చు. ట్రేస్ ఎలిమెంట్‌అమెరికాలోని ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ అయితే.. రాగిని శరీరానికి అవసరమైన 'ట్రేస్ ఎలిమెంట్'గా గుర్తించడమే కాక, అది లోపిస్తే ఏమిటి.. ఎక్కువైతే ఏమవుతుందో కూడా చేసిన పరిశోధనలకు గుర్తింపునిచ్చింది. చాలా జబ్బులను అరికట్టవచ్చుఈ పరిశోధనల ద్వారా రాగి వాడకంతో ఆధునిక కాలంలో వచ్చే చాలా జబ్బులను అరికట్టొచ్చని తేలింది. భారతదేశంలో శతాబ్దాల క్రితమే రక్తపోటు నుంచి కేన్సర్ వరకూ, శ్వాసకోశ వ్యాధుల నుంచి జీర్ణకోశ వ్యాధుల వరకూ, గుండె జబ్బుల నుంచి కిడ్నీ వ్యాధుల వరకూ ఇలా లెక్క తీస్తూ పోతే బోలెడన్ని గుణాలను ఆయుర్వేదంలో తెలిపారు. ఆధునిక కాలంలోనూ ఈ లోహాన్ని పలు యాంటీ బ్యాక్టీరియల్ ఆయింట్‌మెంట్లలో వాడుతున్నారు. అంతే కాదు.. రాగి పాత్రల్లోని నీళ్లు తాగితే.. అది పొట్టలో కదలికలను (పెరిస్టాల్సిస్) నియంత్రించి జీర్ణవ్యవస్థను కుదుటపరుస్తుంది. అలాగే పేగుల్లో అల్సర్లు రాకుండా ఆపుతుంది. అంతేనా.. శరీరంపై మచ్చలను తొలగించడమేకాక, గాయాలు త్వరగా మానేలా చేస్తుంది. కొవ్వును కరిగించడంలో కీలక పాత్రలోహం అనేది క్షారగుణం కలిగి ఉంటుంది కాబట్టి, అసిడిటీని తగ్గిస్తుంది. కొవ్వును కరిగించడంలో రాగి కీలక పాత్ర పోషించి మనం అధిక బరువును పెంచుకోకుండా కాపాడుతుంది. దీంతో ఊబకాయం సమస్యకు నివారణ ఉంటుంది. కొవ్వును నియంత్రించి, రక్తాన్ని శుద్ధిచేస్తుంది కాబట్టి, గుండెపోటు వచ్చే అవకాశాన్ని రాగి పాత్రల్లో నీరు తాగడంద్వారా తగ్గించుకోవచ్చు. రక్తహీనత అదుపులో ఉంటుందిరాగికి నొప్పి, మంట తగ్గించే గుణాలున్నాయి. ఆ కారణంగా కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. శరీరంలో మెలనిన్ కారణంగా మన చర్మం రంగు నిర్ధారణ అవడమే కాక, అది అసలు మరీ తక్కువగా ఉంటే.. కేన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుంది. రాగి కారణంగా అవసరమైనంత మెలనిన్ ఉత్పత్తి అవుతుంది. రాగి పాత్రల్లోని నీరు తాగడం వలన రక్తహీనత అదుపులో ఉంటుంది. 12 ముఖ్య ప్రయోజనాలురాగి ప్రయోజనాల్లో ముఖ్యమైన 12 గుణాలు ఇవి.. 1. ఎసిడిటీని తగ్గించడం 2. అల్సర్లతోపాటు అజీర్ణాన్ని అరికట్టడం 3. అధిక బరువును తగ్గించడం 4. గుండెజబ్బును నివారించడం 5. కేన్సర్ నిరోధక సామర్థ్యం 6. డయేరియా దరి చేరకుండా చేయడం 7. కామెర్లు రాకుండా చూడడం 8. థైరాయిడ్ గ్రంథి అతిగా పనిచేయనీయకుండా చేయడం 9. అది తక్కువగా పనిచేయడాన్ని నిగ్రహించడం 10. అర్థరైటిస్ రాకుండా కీళ్లను బలంగా ఉం చడం 11. రక్త హీనత నివారించడం 12. రెండు రకాల రక్తపోట్లను దూరంగా ఉంచడమని రాగిపై అధ్యయనం చేసినవారు బల్లగుద్ది చెబుతున్నారు. క్రిములు మొత్తం నశిస్తాయిరాగి పాత్రలో కేవలం 3 గంటల పాటు నీటిని నిల్వ ఉంచితే చాలు. ఆ నీటిలో ఉండే క్రిములు నశిస్తాయి. దీంతో ఆ నీరు పరిశుభ్రంగా మారుతుంది. రాగి పాత్రలలో నీటిని నిల్వ ఉంచడం వల్ల ప్రమాదకరమైన ఈ–కొలి బాక్టీరియా కూడా అంతమవుతుంది. దీని వల్ల అనారోగ్యాలు రాకుండా ఉంటాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుందిఇక ఇత్తడి పాత్రలను జింక్, అలాయ్ మిశ్రమంతో తయారు చేస్తారు. జింక్ వల్ల మన శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అందుకని ఇత్తడి పాత్రల్లో అయినా నీటిని తాగవచ్చు. లేదా ఆ పాత్రల్లో వంట చేసుకుని తినవచ్చు.

# అందమైన పెదవుల కోసం దాల్చిన మరియు షుగర్ తో లిప్ స్క్రబ్

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): బిజీ లైఫ్ స్టయిల్, పర్యావరణ కాలుష్యం, కఠినమైన వాతావరణ పరిస్థితులు మరియు కాస్మెటిక్స్ ను ఎక్కువగా వాడటం వంటివి పెదాలపై దుష్ప్రభావాన్ని చూపిస్తాయి. పెదాలు డల్ గా డార్క్ గా అలాగే పగిలినట్టుగా మారతాయి. మాయిశ్చర్ కోల్పోతాయి. ఈ సమస్యను వెంటనే పరిష్కరించుకోవాలి. లేదంటే దీర్ఘకాల సమస్యలు వేధిస్తాయి. మృదువైన, అందమైన పెదవులను కలిగి ఉండాలని ఎవరు కోరుకోరు చెప్పండి? వివిధ లిప్ ట్రీట్మెంట్స్ ద్వారా అందమైన పెదవులను పొందటం సులభం కాదు. వంటగదిలో మనకు సులభంగా లభ్యమయ్యే రెండు మ్యాజికల్ ఇంగ్రిడియెంట్స్ తో పెదాలను అందంగా మార్చుకోవచ్చు. ఎలా సాధ్యమని ఆశ్చర్యపోతున్నారా? ఈ రెండు ఇంగ్రిడియెంట్స్ యొక్క సుగుణాల గురించి మీరు తెలుసుకుంటే మీరు తప్పకుండా ఈ ఇంగ్రిడియెంట్స్ ను మీ డైలీ లిప్ కేర్ రొటీన్ లో భాగంగా చేసుకుంటారు. ఈ సింపుల్ లిప్ స్క్రబ్ గురించి వివరించే ముందు ఈ పదార్థాల ద్వారా పెదాలకు అందే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. అందమైన పెదవుల కోసం దాల్చిన మరియు షుగర్ తో %ఇ%% లిప్ స్క్రబ్ పెదాలను అందంగా మార్చడంలో దాల్చిన చెక్క పాత్ర? దాల్చినలో కెస్సా ఆయిల్



లభిస్తుంది. ఇది చర్మాన్ని ప్రశాంతపరుస్తుంది. చర్మాన్ని ఇరిటేట్ చేయదు. పెదాలపై దీనిని అప్లై చేయగానే బ్లడ్ సర్క్యులేషన్ మెరుగవుతుంది. ఎర్రటి పెదాలు మీ సొంతమవుతాయి. దాల్చిన లో లభించే కెస్సా ఆయిల్ అనేది శ్వాసను ఫ్రెష్ గా ఉంచడంలో తోడ్పడుతుంది. దాల్చిన అనేది పెదాలపై ప్లంపింగ్ సెరమ్ గా పనిచేస్తుంది. దాల్చిన చౌకైనది అలాగే సురక్షితమైనది. వివిధ ఎక్స్పెన్సివ్ లిప్ ప్లంపర్స్ మరియు కాస్మెటిక్ ప్రాసెస్ ల కి సహజమైన ఆల్టర్నేటివ్. శీతాకాలంలో స్క్రబ్ గా వాడేందుకు దాల్చిన అనేది సరైన పదార్థం. లిప్ స్క్రబ్ గా వాడుకుంటే అద్భుతమైన ఫలితాలను పొందవచ్చు. పెదాలను అందంగా మార్చేందుకు దాల్చిన ద్వారా లభించే వార్మింగ్ సెన్సేషన్ తోడ్పడుతుంది. అయితే, దాల్చినని లిప్ ప్లంపర్ గా వాడే ముందు మీరో విషయం గుర్తుంచుకోవాలి. ఇది కొంతమేరకు పెదాలపై ఇరిటేషన్ ను కలిగించవచ్చు. అయితే, ఈ విషయంలో చింతించనవసరం లేదు. షుగర్ ని లిప్ స్క్రబ్ గా ఎలా వాడతారు? బ్రౌన్ షుగర్ క్రిస్టల్స్ అనేవి పెదాలపై పేరుకుపోయిన డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి. పెదాలపై సున్నితంగా వ్యవహరించి ఎటువంటి ఇరిటేషన్ ను కలిగించకుండా పెదాలను అందంగా మారుస్తాయి. షుగర్ లో లభించే నేచురల్ హ్యూమక్టాన్ట్ లు పెదాలపై మాయిశ్చర్ లాస్ ను అరికడతాయి. కాబట్టి, లిప్స్ అనేవి పొడిబారవు. ఈ స్క్రబ్ ని వాడితే పొడిబారిన పెదాల సమస్యను తగ్గించుకోవచ్చు. షుగర్ లిప్ స్క్రబ్ ను ఎక్స్ఫోలియేషన్ కోసం వాడి పెదాలను ట్రీట్ చేయడం ద్వారా పెదాల అందాన్ని రెట్టింపు చేసుకోవచ్చు. షుగర్ లో కూడా మాయిశ్చరైజింగ్ ప్రాపర్టీలు కలవు. ఇవి పెదాలను పొడిబారకుండా కాపాడతాయి. అలాగే, పోర్స్ ని అన్ క్లాగ్ చేస్తాయి. పెదాలపై డెడ్ స్కిన్ ను తొలగించి డ్రై స్కిన్ సమస్యను తొలగిస్తుంది. షుగర్ లోపల నుంచి పెదాలకు పోషణనందిస్తుంది. అలాగే పెదాలను హైడ్రేట్ చేసి ల్యూబ్రికేట్ చేస్తుంది. పెదాలను సూత్ చేస్తుంది. పెదాలపై ఉన్న డార్క్ పిగ్మెంటేషన్ ను తొలగించి పెదాలను పింక్ గా అలాగే మృదువుగా మారుస్తుంది. కావలసిన పదార్థాలు:న ఒక టేబుల్ స్పూన్ దాల్చిన పౌడర్న ఒక టేబుల్ స్పూన్ షుగర్న ఒక టేబుల్ స్పూన్ ఆలివ్ మరియు కొబ్బరి నూనె ఎలా వాడాలి:న ఈ పదార్థాలని ఒక బౌల్ లోకి తీసుకుని బాగా కలపండి.న చిక్కటి మిశ్రమంగా తయారుచేసుకున్నాకా ఒక బౌల్ లోకి మార్చండి.న మీ ఫింగర్ టిప్స్ ను ఉపయోగించి పెదాలపై జెంటిల్ గా మసాజ్ చేయండి. అయిదు నుంచి పది నిమిషాల వరకు అలాగే ఉంచండి.న ఇప్పుడు తడివస్త్రంతో పెదాలను వైప్ చేయండి. ఈ లిప్ స్క్రబ్ ఎలా పనిచేస్తుంది? ఈ లిప్ స్క్రబ్ లో వాడిన దాల్చిన మరియు షుగర్ లో ఎక్స్ఫోలియేటింగ్ ప్రాపర్టీస్ కలవు. ఇవి పెదాలపై రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. అలాగే సహజమైన మాయిశ్చరైజర్ గా కూడా పనిచేస్తాయి. ఎక్స్ఫోలియేషన్ తో పాటు పెదాలను అందంగా మార్చడానికి తోడ్పడతాయి. మీ పెదాలపై సాఫ్ట్ లిప్ బామ్ ను అప్లై చేసుకునేందుకు అనువుగా మీ పెదాలను మార్చుతాయి. రెగ్యులర్ గా దాల్చినను వాడటం వలన పెదాలు అందంగా తయారవుతాయి. షుగర్ అనేది పెదాలను ఎక్స్ఫోలియెట్ చేసేందుకు తోడ్పడుతుంది. ఈ స్క్రబ్ లో వాడిన కొబ్బరి నూనె పెదాలను హైడ్రేట్ చేయడంతో పాటు యాంటీ బాక్టీరియల్ ఏజెంట్ గా కూడా వ్యవహరిస్తుంది. ఎంత తరచుగా ఉపయోగించాలి? చల్లటి అలాగే కఠినమైన శీతాకాలంలో మరియు వేడి వేసవి కాలంలో పెదాల సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. ఈ కాలాలలో పెదవులను ఈ లిప్ స్క్రబ్ ట్ ప్యాంపర్ చేయాలి.

# తల్లిపాలల్లో ఏ పదార్థాలు ఉంటాయి?

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): ప్రపంచంలో స్వచ్ఛతలో తల్లిప్రేమంత సరితూగేవి కొన్నే ఉన్నాయి. వాటిల్లో మొదటిది తల్లిపాలు. ప్రపంచంలో ఉన్న అన్ని జీవులలో కేవలం ఆడజాతులకే పిల్లలను కనే శక్తి, వారికి ప్రకృతిలోనే మంచి పోషకాహారం– తల్లిపాలను ఇవ్వగలిగే శక్తి ఉంటాయి. కొత్తగా అప్పుడే పుట్టిన పాపాయికి ఏ తల్లి అయినా తల్లిపాలకంటే మంచి ఆహారం ఇవ్వలేదు. పుట్టినప్పటి నుంచి కొన్ని నెలల వరకూ, బేబీ సరిగా ఎదిగే వరకూ ఇవే తాగటం మంచిది. నిజానికి తల్లిపాలు ఎంత మంచివి అంటే బేబీకి ఇంకే సప్లిమెంట్ ఫుడ్ కానీ, ప్యూరిఫై చేసిన నీళ్ళు కూడా అవసరం ఉండదు. ఎప్పటికప్పుడు డాక్టర్లు బేబీకి మొదటి కొన్ని ఎదిగే నెలలు మొత్తం కేవలం తల్లిపాలే తాగించాలని చెప్తూనే ఉంటారు. ఆరోగ్య నిపుణులు తల్లికి, బిడ్డకి ఈ మంచి అలవాటు ఎంత ముఖ్యమో గుర్తుచేస్తూనే ఉంటారు. అప్పుడే పుట్టినపాపాయికి ప్రత్యేక ఆహారంగా తల్లిపాలను ఎవరో కాదు ప్రకృతే సృష్టించింది, అందులో తప్పు ఎలా చేస్తుంది? మొదటగా పాపాయికి తల్లిపాలు తేలికగా ఉండి, సులభంగా జీర్ణమవుతాయి. పొట్టకి సరిపోతుంది. తన జీర్ణవ్యవస్థ ఇంకా సంక్లిష్ట పదార్థాలను జీర్ణం చేసుకోలేదు. నిజానికి తల్లిపాలల్లో 90% నీరు ఉంటుంది. ఇది మీ బేబీని హైడ్రేటడ్ గా ఉండి, లోపలి అవయవాలను రక్షిస్తుంది. 2. ప్రొటీన్లుప్రొటీన్లు కండరాలు ఏర్పడటానికి ఇటుకలలాంటివి. బేబీకి ఇవి చాలా అవసరం. తల్లిపాలల్లో బేబీ ఎదగటానికి సాయపడే సింపుల్ ప్రొటీన్లు సరైన మొత్తంలో ఉంటాయి. ఇందులో కన్పించే ముఖ్య ప్రొటీన్ లాక్టోఫెర్రిన్, ఇది మీ బేబీని ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉంచుతుంది. ఇది ఎదగటానికి ముఖ్య ఖనిజలవణమైన ఐరన్ ను కూడా శరీరం పీల్చుకోడంలో సాయపడుతుంది. 3. కార్బోహైడ్రేట్లుకార్బోహైడ్రేట్లు ఒంట్లో శక్తికి ముఖ్య ఆధారాలు. పాలల్లో ఉండే సాధారణ చక్కెర లాక్టోస్ తల్లిపాలల్లో ఎక్కువ ఉండి బేబీకి శక్తినిస్తుంది. తల్లిపాలల్లో ఇతర కార్బొహైడ్రేట్లయిన ఒలిగోసాకరైడ్స్ కూడా ఉంటాయి. ఇవి పేగుల్లో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను పెంచి డయేరియాను దూరంగా ఉంచుతాయి. 4. కొవ్వులుమీ బేబీకి కొవ్వు పదార్థాలు రెండు కారణాలవలన కావాలి. కొవ్వుపదార్థాలు శక్తిని ఇస్తాయి అలాగే బరువు పెరిగేలా





# చక్కని ఆరోగ్యం



## తులసిలో ఔషధ గుణాలెన్నో..!



మానసిక ఒత్తిడిని అదుపులో ఉంచి ప్రశాంతతను చేరువ చేయడంలో తులసాకు ఎంతో కీలకపాత్ర పోషిస్తుంది. ఒత్తిడిని కలిగించే హార్మోన్లను, కొలెస్ట్రాల్‌ను శరీరం నుంచి తొలగిస్తుంది. ప్రతిరోజూ 10-12 తులసి ఆకులను నమలడం వల్ల నరాల పని విధానం, రక్త ప్రసరణ బాగా మెరుగవుతుంది. అలాగే, తులసి ఆకుల నుంచి తీసిన రసాన్ని ముఖానికి ప్యాక్ వేసుకోవడం వల్ల చర్మం అందంగా తయారవుతుంది. గుప్పెడు తులసి ఆకులను మెత్తగా గ్రైండ్ చేసి, కొబ్బరినూనెలో కలుపుకొని, తల వెంట్రుకలకు పట్టిస్తే కుదుళ్లు గట్టిపడటంతో పాటు ఊడిపోదు. తులసి పొడితో బ్రష్ చేస్తే దంతాలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు శ్వాస సంబంధిత సమస్యలు దూరమవుతాయి. గ్లాసు నీటిలో ఏడు తులసి ఆకులను, యాలకుల పొడిని వేసి బాగా మరిగించిన తర్వాత తాగితే మలేరియా, అలర్జీ వంటి సమస్యల నుంచి కొంతవరకు ఉపశమనం దొరుకుతుంది.

## తాజా శ్వాస కోసం...

రోజుకు రెండుసార్లు దంతాలు శుభ్రం చేసినా.. తిన్నప్పుడల్లా నోటిని శుభ్రం చేసుకున్నా.. కొంతమంది నోరు దుర్వాసన వస్తుంది. దాన్ని పోగొట్టడానికి కొన్ని హౌమ్ రెమెడీస్... పావుకప్పు నీటిలో రెండు చెంచాల యాపిల్‌సైడర్ వెనిగర్ కలపండి. దీనిని నోటిలోకి తీసుకుని 15 నుంచి 20 సెకెన్లపాటు ఉంచి, తరువాత ఉమ్మేయాలి. అల్లం శ్వాసను తాజాగా ఉంచడమే కాదు.. జీర్ణ క్రియను మెరుగుపరచడంలో బాగా పనిచేస్తుంది. కాబట్టి రోజు కొద్దిగా అల్లం ముక్కను చప్పరించండి. బ్రేక్ టైమ్‌లో చారు, కాఫీ తాగడానికి బదులుగా గ్రీన్ టీ తాగండి. దంతాల మధ్య క్యావిటీలురాకుండా... నోటిలో ఆమ్లాలు, బ్యాక్టీరియా వృద్ధి కాకుండా కాపాడుతుంది. సిట్రస్ జాతి ద్రాక్ష పండ్లు కూడా నోటిని శుభ్రపరచడానికి బాగా సహాయపడతాయి. గ్రేప్స్ తినడం మంచిది. పెరుగులో నిమ్మరసం కలుపుకొని రెండు చెంచాలు తీసుకోండి. దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియా, క్యావిటీలు రాకుండా నివారిస్తుంది. పెరుగు నోటిలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసి... శుభ్రంగా ఉండటానికి సాయప డుతుంది. నీటిలో ఉప్పు వేసుకుని... ఆ ఉప్పు నీటితో నోటిని పుక్కిలించండి. ఇలా రోజుకు రెండుసార్లు చేయండి. ఇది నోటిలో చెడు వాసనను పోగొడుతుంది. దంతాలు, చిగుళ్లకు సంబంధించిన సమస్యలను పోగొట్టడంలో జామను మించింది లేదు. ఇది కొన్ని



శతాబ్దాలుగా మన పూర్వీకులు కూడా వాడుతున్న దివ్య ఔషధం. తరచూ జామను తినడం వల్ల దంత సమస్యలు దూరమవుతాయి. చిగుళ్లు బలపడతాయి. నోటి దుర్వాసన మాయమవుతుంది. నోటి దుర్వాసనను పోగొట్టడంలో యాలకులు, దాల్చిన చెక్క కూడా అద్భుతంగా పనిచేస్తాయి.

## తలనొప్పి మాయం

నిద్రలేమి, ఫుడ్ హాబిట్స్, మానసిక ఒత్తిళ్లు తలనొప్పికి కారణం అవుతాయి. మనం తీసుకునే ఆహారంలోనూ తలనొప్పి కారకాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాఫీలోని కెఫిన్, పెరుగులోని టైరమైన్, పులుపు పదార్థాల్లో ఉండే సిట్రస్ తలనొప్పిని రేకెత్తిస్తాయి. మన డైట్‌లో కొద్దిపాటి తేడాలతో తలనొప్పికి ఇట్టే టాటా చెప్పేయొచ్చు. వెన్న, మటన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల తలపోటు పెరుగుతుంది. విటమిన్-సి, డి, కాల్షియం, బి12 ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. మసాలా ఫుడ్‌కు ఎంత దూరంగా ఉంటే అంత బెటర్. పోషకాలున్న ఆహారాలతో పాటు, మంచి నిద్ర, కొద్దిపాటి వ్యాయామం వంటివి తలనొప్పిని దూరం చేస్తాయి. కాసింత రాళ్ల ఉప్పును చేర్చిన పాలను తీసుకోవడం ద్వారా తలనొప్పి మాయం అవుతుంది. ఒక గ్లాసు వేడి నీటిలో కాసింత నిమ్మరసం కలుపుకుని తాగితే ప్రభావం



తొందరగా ఉంటుంది. యూకలిప్టస్ తైలం తలనొప్పి నివారిణిగా బాగా పని చేస్తుంది. గోరువెచ్చని ఆవుపాలు తాగినా హెడెక్ నుంచి రిలాక్స్ అవ్వొచ్చు. చందనాన్ని పేస్ట్‌లా చేసుకుని నుదుటికి అప్లరు చేసినా మంచి గుణం కనిపిస్తుంది. కొబ్బరి నూనెను నుదుటిపై 15 నుంచి 20 నిమిషాల పాటు మసాజ్ చేసి చూడండి.. తలనొప్పి తోక ముడుచుకుని పారిపోతుంది. నీరు, వెల్లుల్లి మిశ్రమాన్ని ఒక టేబుల్ స్పూన్ తీసుకుంటే ఉపశమనం పొందవచ్చు. యాపిల్ పండుతో పాటు ఒక గ్లాసు గోరువెచ్చటి పాలు తీసుకున్నా తలనొప్పి మటుమాయం అవుతుంది.


## వంటింట్లోనే పరిష్కారం

అవాంఛితరోమాలను తొలగించుకునేందుకు అనుసరించే కొన్ని ఆధునిక పద్ధతుల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయి. డబ్బు ఖర్చు పెట్టినా ఫలితం లేకుండా పోతోందని వాపోతున్నారు ఎక్కువ మంది. ఈ సమస్యకు పరిష్కారం మీ చేతుల్లో, మీ వంటింట్లోనే ఉందంటున్నారు నిపుణులు. ముఖంపై ఉండే అవాంఛితరోమాలను తొలగించాలంటే పసుపు, శెనగపిండి, వేపాకు పొడి, పచ్చి పాలు వాడాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని పావుగంట ఉండాలి. పూర్తిగా ఆరిపోకముందే చేతి వేళ్లను గుండ్రంగా తిప్పుతూ నెమ్మదిగా మర్దనా చేయాలి. ఇది సహజసిద్ధమైన యాంటీసెప్టిక్‌గా పనిచేసి రోమాలు పెరగకుండా నిరోధిస్తుంది. శెనగపిండి, పాలు సహజసిద్ధ క్లెన్సర్స్‌గా పనిచేస్తాయి. శెనగపిండి, గంధం ఒక్కోటి రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, తాజా మీగడ, ఆముదం, రోజ్‌వాటర్‌లు ఒక్కో టేబుల్ స్పూన్ చొప్పున తీసుకుని కొద్దిగా పసుపు కూడా కలపాలి. ఈ మిశ్రమాన్ని అవాంఛిత రోమాలున్న ప్రాంతంలో రాయాలి. పావుగంట తరువాత అపసవ్య దిశలో (రోమాలు పెరిగే దిశకు వ్యతిరేక దిశలో) మర్దనా చేయాలి. ఆ తరువాత చల్లటి నీళ్లతో కడిగేయాలి.



మసూర్‌దాల్ (ఎర్ర కందిపప్పు)ను కచ్చాపచ్చాగా గ్రైండ్ చేశాక అందులో కొద్దిగా తేనె, గంధం, ముల్తాని మట్టి వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మం మీద రాసుకోవాలి. ఆరిన తరువాత అపసవ్య దిశలో మర్దనా చేసి, కడిగేయాలి. ఇలా చేయడం వల్ల అవాంఛిత రోమాల పెరుగుదల వేగం తగ్గుతుంది. పచ్చి బొప్పాయి, అలొవెర (కలబంద) జెల్, శెనగపిండి, పసుపులను కలిపి శరీరానికి రాసుకోవాలి. బొప్పాయిలోని పపైన్ అనే ఎంజైమ్ కుదుళ్లలోకి వెళ్లి రోమాలు పెరగకుండా చేస్తుంది. ఇదేకాకుండా శెనగపిండి, పాలు, పసుపులను పేస్ట్‌లా చేసి వాడినా ఫలితం కనిపిస్తుంది. పంచదార, నిమ్మరసం, తేనెల మిశ్రమాన్ని వాడినా అవాంఛిత రోమాలు తొలగించుకోవచ్చు. గుడ్డు తెల్లసొనలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి మాస్క్‌లా వేసుకున్నా ఫలితం ఉంటుంది. ఇది చర్మాన్ని బిగుతుగా ఉంచుతుంది. మాస్క్ లాగుతున్నప్పుడు అవాంఛిత రోమాలు దాంతోపాటు ఊడి వచ్చేస్తాయి. చేతులు, కాళ్ల వంటి భాగాల్లో అవాంఛితరోమాలను తొలగించేం దుకు అరటి, బియ్యప్పిండిలతో తయారుచేసిన స్క్రబ్ బాగా పనిచేస్తుంది. ఈ మిశ్రమాన్ని స్నానానికి ముందు శరీరమంతటా రాసుకుని మర్దనా చేసుకోవాలి.

## తల్లుల ఆరోగ్యం కోసం...!



పరీక్షల వేళ... పిల్లలతో చదివించడం, వారికి సరైన ఆహారం ఇవ్వడం... ఇలా వారికన్నా ఎక్కువ టెన్షన్ పేరెంట్స్‌కే ఉంటుంది. 'ఈ సమయంలో తల్లిదండ్రులు ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కోకుండా, అలసట చెందకుండా ఉండాలంటే అందుకోసం సరైన డైట్ తీసుకోవాల్సిందే' అంటున్నారు హైదరాబాద్‌లోని కొండాపూర్ అపోలో మెడికల్ సెంటర్‌లో క్లీనికల్ న్యూట్రిషియని?స్టగా ఉన్న సాయి నిఖిత. తల్లుల ఆరోగ్యం కోసం ఆమె ఏం చెబుతున్నారంటే... కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ అధికంగా ఉండే తృణధాన్యాలను డైట్‌లో భాగంగా చేసుకోవాలి. వీటిలో విటమిన్, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి నెమ్మదిగా జీర్ణం కావడంతో పాటుగా స్థిరంగా శక్తిని విడుదల చేస్తుంటాయి. కిచిడీ, ఇడ్లీ, దోశ, పూహ, ఓట్ మీల్, చపాతీలు మంచివి. మైదా, చక్కెరతో తయారుచేసిన పదార్థాలు తినకపోవడం మంచిది. ఇవి శక్తిని ఒకేసారి విడుదల చేయడం లేదా తగ్గించడం చేస్తాయి. ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడంతో పాటుగా కొద్ది మొత్తంలో ఆహారాన్ని ఎక్కువసార్లు తీసుకోవడం మంచిది. ఆహార సమయాలు కూడా చాలా ముఖ్యం. బ్రేక్‌ఫాస్ట్ ఉదయం 7 గంటల నుంచి 9 గంటల లోపు ముగించాలి. లంచ్ మధ్యాహ్నం 1-2 గంటల నడుమ, డిన్నర్ రాత్రి 8-9 గంటల నడుమ పూర్తి చేయాలి. బ్రేక్‌ఫాస్ట్ సంపూర్ణంగా ఉండాలి. సాధారణంగా ఈ బ్రేక్‌ఫా?స్టలో సెరల్ (30గ్రాములు)+ వెజిటెబుల్స్ (ఒక కప్పు)+ గుడ్డు, పాలు, పెరుగు, నట్స్ లాంటివి తీసుకోవాలి. లంచ్‌లో తగినంత ప్రొటీన్ ఉండాలి. వీటిలో గుడ్లు, పప్పు, పాల ఉత్పత్తులు, నట్స్, ఆకుకూరలు, చికెన్, చేప వంటి వాటికి చోటు కల్పించాలి. వేపుళ్లు, ఫ్యాటీ ఫుడ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలి. విటమిన్స్, మినరల్స్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, ఫైటో న్యూట్రియంట్స్ వంటివి అధికంగా ఉన్న ఫ్రూట్స్, కూరగాయలు తీసుకోవాలి. విటమిన్ ఏ, సీ, ఈ వంటివి ప్రతి ఒక్కరికీ తప్పనిసరి. పరీక్షల ఒత్తిడిలో ఫ్రీ రాడికల్ డ్యామేజీని ఇవి నివారిస్తాయి. తప్పనిసరిగా నీళ్లు అధికంగా తాగాలి. పాలు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, బార్లీ నీళ్లు, సగ్గుబియ్యం, సూప్స్ తీసుకోవాలి. వీటితో నీరసం రాదు. శరీరంలో నీటినిల్వలు తగినంతగా ఉంటే తలనొప్పి లాంటివి దరిచేరవు. కెఫిన్ ఉండే డ్రింక్స్ తాగితే ఆందోళన పెరుగుతుంది. తప్పదనుకుంటే తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. ఫ్రై ఫుడ్స్, జంక్ ఫుడ్‌ను అస్సలు తీసుకోకూడదు. ఈ తరహా ఫుడ్స్‌వల్ల జీర్ణశక్తి లోపిస్తుంది. లేట్‌నైట్ ఫుడ్ తీసుకోవాలనుకుంటే మజ్జిగ, పాలు, నట్స్, వేరుసెనగ, పెరుగు లాంటివి తీసుకోవచ్చు. ప్రాసెస్డ్ ఫుడ్స్‌కు బదులు వీటిని తీసుకోవడం మంచిది. వంట వండే తీరు కూడా పరీక్షల సమయంలో మార్చుకోవాలి. ఉడికించడం, ఆవిరి మీద ఉ డికించడం, ప్రెషర్ కుకింగ్.. వంటివి కుకింగ్ విధానాలు. మాంసాహారులు చేపలు తీసుకోవాలి. చేపల్లో ప్రొటీన్‌తో పాటు ఫ్యాటీ 3 యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఆహారంలో ఆయిల్ కంటెంట్ తగ్గించుకోవడానికి నాన్‌స్టిక్ పాత్రల్లో వండటం మంచిది. డైట్ ఎంతగా ఫాలో అయినా కనీసం 7 నుంచి 8 గంటల నిద్ర తప్పనిసరి అని గుర్తుపెట్టుకోవాలి.

## అవి తినేస్తున్నారా? మేలు చేస్తుందో లేదో చెక్ చేసుకోండి...



మనం అనేక రకములైన పదార్థాలను తింటాము. అవి మన శరీరానికి మేలు చేస్తాయో లేదో అనే విషయం దాదాపుగా పట్టించుకోము. కానీ కొన్ని రకాల పదార్దాలను మన ఆహారంలో భాగంగా చేర్చుకోడం వలన మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుంది. అవేంటో చూద్దాం. టొమాటో : దీనిలోని లైకోపిన్ కాన్సర్ నిరోధకంగా పనిచేస్తుంది. గుండె , రక్తనాళాలకి సంబంధించిన అనారోగ్యాన్ని కూడా నిరోధిస్తుంది. మన చర్మానికి ఎండ తాలూకు ప్రభావాలనుండి రక్షించడములో మిగతా పోషకాలతో పాటు టమాటోల పాత్ర చెప్పుకోదగినదే . గింజ ధాన్యాలు : ముఖ్యముగా వాల్ నట్స్ లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ , ప్లాంట్ స్టెరోల్స్ సమృద్ధిగా ఉంటాయి . కొలెస్టరాల్ లెవల్ తగ్గించడంలో వీటి పాత్ర అమోఘం. వాల్నట్స్ పీచుపదార్థము. ఇందులో మెగ్నీషియం, కాపర్, ఫోలేట్, విటమిన్-ఇ ఉండి శక్తివంతమైన యాంటి ఆక్షిడెంట్స్‌ని శరీరానికి అందిస్తాయి. బ్లడ్ ప్రెషర్ తగ్గిస్తుంది. ఆస్టియోపొరోసిస్ రాకుండ ఆపుతుంది. గుండె ఆరోగ్యాన్ని, చర్మానికి ఎండనుండి కలిగే హాని నుండి కాపాడుతుంది. నిజానికి టీ ఓ సూపర్ డ్రింక్. బ్లడ్ ప్రెషర్ని కొంత తగ్గిస్తుంది. ఆస్టియోపొరోసిస్ రాకుండా ఆపుతుంది, గుండె ఆరోగ్యానికి ఉపకరిస్తుంది. చర్మానికి ఎండచేసే హానిని నిరోధిస్తుంది. చర్మాన్ని అంత త్వరగా ముడతలు పడనివ్వదు. కళ్ళకు మెరుపు అందిస్తుంది. కేటరాక్ట్ ముదరటాన్నీ నెమ్మదింపచేస్తుంది. ప్రోటీన్,కాల్షియం, విటమిన్-బి లను అందిస్తుంది. ఇవన్నీ కలిసి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇన్ఫెక్షన్ కలగకుండా పోరాడతాయి. పైగా క్యాన్సర్, ఎలర్జీలు, అధిక రక్తపోటు, హై-కొలెస్ట్రాల్ బారిన పడకుండా కాపాడుతుంది.

బీన్స్ : ప్రోటీన్స్: పీచుపదార్థము, విటమిన్లు, మినరల్స్, ఫైటో న్యూట్రియెంట్స్ ... ఇవన్నీ బీన్స్ లో సమృద్ధిగా ఉంటాయి. అలాగే కొవ్వుకు సంబంధించిన చెడు లక్షణాలు ఉండవు. క్యాన్సర్ రాకుండా తోడ్పడుతాయి . డయాబెటీస్‌తో పోరాడుతాయి. సుగర్ లెవల్స్ సమతుల్యముగా ఉండేటట్లు చూస్తూనే సురక్షితమైన, నిలకడ అయిన నెమ్మదిగా ఖర్చయ్యే శక్తిని అందిస్తాయి. బీన్స్ తో చేసిన కూరలు తిన్నప్పుడు కడుపు నిండి నట్లు ఉంటోంది గాని అధిక క్యాలరీలు లేకపోవడం వలన బరువు పెరిగే సమస్యే ఉండదు. ముఖ్యంగా నేరేడుపండ్లు: వృద్ధాప్యము త్వరగా రాకుండా చేస్తాయి. వృద్ధులవుతున్నకొద్దీ మెదడు నెమ్మదించే అవకాశమున్నది. అలాంటి అనారోగ్యల నుండి కాపాడుతాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్, క్యాన్సర్ నిరోధకాలు ఉ ంటాయి. ఆకుకూరలు : బ్రొకోలి లాంటి ఆకుకూరలు చాలా రకాల క్యాన్సర్ల నుండి కాపాడుతాయి. వీటిలో విటమిన్ బి, సి, ఇ, ఫోలేట్, పొటాషియం, సమృద్ధిగా ఉ ంటాయి. ఎముకల ఆరోగ్యానికి ఇవి అమోఘమైనవి. ఆకుకూరలు కాల్షియంని శరీరం ఇముడ్చుకోవటానికి తోడ్పతాయి. వృద్ధాప్యములో వచ్చే కేటరాక్ట్‌లను నిరోధించడములో స్పినాచ్ తోడ్పడుతుంది.

## వేసవిలో ఆరోగ్యానికి హాని కలిగించే శీతలపానీయం

సాధారణంగా కాలానికి అతీతంగా శీతలపానీయాలను సేవిస్తున్నారు. ముఖ్యంగా.. వేసవి కాలంలో ప్రతి ఒక్కరు కూడా కూల్ డ్రింక్ త్రాగాలని అనుకుంటారు. అయితే, ఈ కూల్‌డ్రింక్స్‌ను సేవించే ముందు.. ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకోవాల్సి ఉంటుంది. చల్లటి పానీయం తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు వైద్యులు. గొంతు, దంతాలు, జీర్ణక్రియపై ఈ చల్లటి పానీయం తీవ్రమైన ప్రభావం చూపిస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. చల్లటి పానీయాలు అధికంగా తీసుకునేటట్లయితే మీ శరీరం దానిని ఎంతవరకు స్వీకరిస్తుందో ముందుగా మీరు గమనించాలి. సోడాలాంటి పానీయాలను త్రాగేటప్పుడు సిప్ చేస్తూ సేవించరాదు. అలా త్రాగితే దంతాలు తియ్యటి ఆమ్లాలతో దంతాలు పూర్తిగా తడిసి వాటిపై ఉండే ఎనామిల్ పాడైపోయే ప్రమాదం ఉంది. కాబట్టి చల్లటి పానీయాలు త్వరగా సేవించాలంటున్నారు. ముఖ్యంగా మీరు ఏ మోతాదులో క్యాల్షియం తీసుకుంటున్నారో తెలుసుకోండి. చల్లటి పానీయాలు మీ ఆహారంలోని క్యాల్షియంను మాత్రమే కాకుండా శరీరంలోనున్న క్యాల్షియంను కూడా హరించివేస్తాయి. కాబట్టి ఆరోగ్యం దృష్ట్యా చల్లని పానీయాలు తీసుకోకపోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.



# సినిమా



## నవ్వు తెప్పించేలా 'కిస్ కిస్ కిస్సిక్' ట్రైలర్

'పుష్ప 2'లో ఐటమ్ సాంగ్ ఉంది కదా! ఇప్పుడు ఆ లిరిక్స్ తోనే తెలుగులో ఓ సినిమా రిలీజ్ కాబోతుంది. 'కిస్ కిస్ కిస్సిక్' టైటిల్ తో ఉన్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మార్చి 21న థియేటర్లలోకి తీసుకొస్తున్నారు. మార్చి 1న హిందీలో 'పింటూ కీ పప్పీ' పేరుతో సినిమా రిలీజైంది. ఇప్పుడు దాన్ని పేరు మార్చి, దక్షిణాది భాషల్ల విడుదల చేస్తున్నారు. తాజాగా ట్రైలర్ రిలీజ్ చేయగా ఫన్నీగా ఉంది. హీరో ఎవరికి ముద్దుపెడితే.. ఆ అమ్మాయిలకు మరొకరితో వెంటనే పెళ్లి అయిపోయింది. ఈ క్రమంలోనే హీరో.. తన ముద్దు పవర్ వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య ఇందులో అతిథి పాత్రలో నటించాడు.



## రేఖా చిత్రం అంత గొప్పగా ఉందా

మొన్న జనవరి నెలలో విడుదలైన మలయాళం మూవీ రేఖా చిత్రం సంచలన విజయం సాధించింది. సంక్రాంతి పోటీ ఉన్నప్పటికీ ఒరిజినల్ వెర్షన్ కు హైదరాబాద్ లో కాసిన్ని స్క్రీన్లు ఇస్తే రోజుల తరబడి హౌస్ ఫుల్స్ పడ్డాయి. కేవలం పది కోట్ల బడ్జెట్ లోపే తీస్తే యాభై కోట్లకు పైగా వసూలు చేసి సెన్సేషన్ అయ్యింది. తెలుగు డబ్బింగ్ కోసం ప్రేక్షకులు ఎదురు చూశారు. థియేట్రికల్ గా జరక్కపోయినా ఓటిటిలో ఆ ముచ్చట తీరింది. రాజేంద్రన్ (సిద్ధికి) అనే ధనవంతుడు ఒక అడవిలోకి వెళ్లి ఫేస్ బుక్ లైవ్ లో ఆత్మహత్య చేసుకుంటాడు. స్నేహితులతో కలిసి కొన్ని సంవత్సరాల క్రితం ఒక అమ్మాయిని హత్య చేసి పూడ్చి పెట్టడమే కారణంగా చెబుతాడు. ఈ కేసు ఇన్వెస్టిగేట్ చేయడానికి పూనుకుంటాడు ఎస్ఐ వివేక్ (అసిఫ్ అలీ). దొరికిన వివరాల ప్రకారం తవ్వి చూడగా 1985లో కనిపించకుండా పోయిన రేఖా (అనస్వర రాజన్) మృతదేహమని తేలుతుంది. జూనియర్ ఆర్టిస్ట్, మమ్ముట్టి వీరాభిమానిగా ఇండస్ట్రీకి వచ్చిన రేఖ అసలెందుకు హత్యకు గురయ్యింది, దాని వెనుక దిగ్భ్రాంతి కలిగించే హంతకులు ఎవరనేది అసలు స్టోరీ. దర్శకుడు జోఫిన్ టి చాకో తీసుకున్న పాయింట్ రెగ్యులర్ క్రైమే అయినప్పటికీ దానికి మమ్ముట్టి పాత సినిమా షూటింగ్ నేపథ్యాన్ని జోడించడం రేఖా చిత్రంకి ఫ్రెష్ నెస్ తీసుకొచ్చింది. మల్లువుడ్ సినిమాల్లో సాధారణంగా చూసే ల్యాగ్ ఇందులోనూ కనిపిస్తుంది. కాకపోతే అసలు విలన్ ఎవరనేది ఊహించకుండా, సరైన సమయంలో ట్విస్టులను విప్పుకుంటూ వెళ్లిన విధానం బాగుంటుంది.



## ఛావా వీరుడికి టాలీవుడ్ స్వాగతం

హిందీ వెర్షన్ రిలీజైన మూడు వారాలకు డబ్బింగ్ విడుదల, అందులోనూ పైరసీ బారిన పడిన ముప్పు దీనికీ తప్పకపోవడం లాంటి కారణాలు ఛావా తెలుగు మీద ప్రభావం చూపిస్తాయేమోననే అనుమానాలు బద్దలయ్యాయి. ట్రేడ్ నుంచి అందుతున్న రిపోర్ట్ ప్రకారం మొదటి రోజే 2 కోట్ల 90 లక్షల దాకా వసూలైనట్టు సమాచారం. ఇది ఒక బాలీవుడ్ డబ్బింగ్ కు పెద్ద నెంబరే. ఎందుకంటే గతంలో షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి అగ్ర హీరోల అనువాదాలే పెద్ద ఫిగర్లు నమోదు చేయలేకపోయాయి. అలాంటిది ఇమేజ్ లేని విక్కీ కౌశల్ ఇంత సాధించాడంటే అది ఖచ్చితంగా శంభాజీ మహారాజ్ పుణ్యమే.ఇక్కడ గమనించాల్సిన విషయం మరొకటి ఉంది. ముందు అనుకున్నట్టు సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీ రిలీజ్ ప్రభావం ఛావా మీద పడింది. యూత్, ఫ్యామిలీస్, మహేష్ వెంకీ అభిమానులు ఆ సినిమా ఆడుతున్న థియేటర్లకు పోటెత్తడం ఛావా వసూళ్లను తగ్గించింది. లేదంటే ఇంకో యాభై లక్షల నుంచి కోటి దాకా అదనంగా వచ్చేదని పంపిణి చేస్తున్న గీతా ఆర్ట్స్ వర్గాల నుంచి వినిపిస్తున్న గుసగుస. నిన్న సాయంత్రం నుంచి ఛావా పికప్ బాగుందని, ప్రధాన కేంద్రాల సెకండ్ షోలు దాదాపు ఫుల్స్ పడ్డాయని అంటున్నారు. బిసి సెంటర్స్ లో కొంత నెమ్మదిగా ఉన్నప్పటికీ వారాంతానికి సెట్ అయిపోవచ్చు. ఇదే ఊపు కనక కొనసాగితే ఛావా సూపర్ హిట్ ఖాతాలో చేరిపోతుంది. ఎంత మొత్తానికి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారనే లెక్కలు ఇంకా బయటికి రాలేదు. హైదరాబాద్ లాంటి చోట్ల హిందీ వెర్షన్ ఇంకా కొనసాగిస్తున్న నేపథ్యంలో తెలుగుకు స్క్రీన్లు పెంచాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.

## ఆ స్టార్ హీరోపై సంచలన వ్యాఖ్యలు

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ కొన్ని సినిమాలతోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ఒక్క సినిమా క్లిక్ అయితే చాలు తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారిపోతున్నారు కొందరు భామలు. కానీ మరికొంతమంది మాత్రం అలా కాదు. తక్కువ సినిమాలే చేసి ఆ ఆతరువాత కనిపించకుండా మాయం అవుతున్నారు. ఇప్పటికే తెలుగులో చాలా మంది హీరోయిన్స్ తక్కువ సినిమాలతోనే మంచి గుర్తింపు తెచ్చుకొని ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. అలాంటి వారిలో పైన కనిపిస్తున్న హీరోయిన్ ఒకరు. హీరోయిన్ గా సక్సెస్ అయిన ఆమె నిజజీవితంలో మాత్రం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఏకంగా ఓ స్టార్ హీరో సుపారీ ఇచ్చి ఆమెపై లైంగిక దాడి చేయించాడు. తెలుగులో నాలుగు సినిమాలే చేసిన ఆమె ఎవరో తెలుసా.? పైన కనిపిస్తున్న హీరోయిన్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నాయి. హీరోయిన్ గా ఎంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత టాలీవుడ్ లో నాలుగు సినిమాలు చేసింది. ఆతర్వాత కన్నడ ఇండస్ట్రీకి వెళ్లి అక్కడ వరుస సినిమాలు చేసింది. ఆమె ఎవరో కాదు అందాల భామ భావన. ఈ అమ్మడు తెలుగులో గోపీచంద్ హీరోగా నటించిన ఒంటరి సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆతర్వాత నితిన్ హీరో, శ్రీకాంత్ మహాత్మ, రవితేజ నిప్పు సినిమాల్లో నటించింది. ఆతర్వాత కన్నడ ఇండస్ట్రీకి వెళ్ళిపోయింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి గుర్తింపు తెచ్చుకుంది. అయితే మలయాళ స్టార్ హీరో దిలీప్ కుమార్ భావనను కిడ్నప్ చేయించి ఆమె పై గ్యాంగ్ రేప్ చేయించాడు. ఆ దిలీప్ కుమార్ ఎవరో కాదు మంజు వారియర్ మాజీ భర్త. దిలీప్ మంజువారియర్ విడిపోవడానికి భావన కారణం అని ఆయన పగ పెంచుకొని ఆమె పై లైంగిక దాడి చేయించాడు. దిలీప్, కావ్య మాధవన్, భావన కలిసి ఓసారి యూఎస్ టూర్ కు వెళ్లారు అక్కడ దిలీప్, కావ్య మాధవన్ రిలేషన్ లో ఉన్నారని భావనకు తెలిసింది. ఆతర్వాత మంజుకు కూడా దిలీప్ పై అనుమానం వచ్చింది. దాంతో మంజు భావనను పిలిచి క్లారిటీ తీసుకుంది ఆతర్వాత ఆమె దిలీప్ కు విడాకులు ఇచ్చేసింది. విడాకుల తర్వాత దిలీప్, కావ్య మాధవన్ పెళ్లి చేసుకున్నారు. అయితే మంజు వారియర్ తో విడిపోవడానికి భావన కారణమని కోపంతో భావన పై లైంగిక దాడి చేయించాడు దిలీప్. ఈ కేసులో దిలీప్ మూడు నెలలు జైల్లోనూ ఉన్నాడు. ప్రస్తుతం అతను బెయిల్ పై బయటకు వచ్చాడు. ఇప్పటికీ కోర్టులో ఈ కేసు నడుస్తూ ఉంది.



## నాని విసిరింది చాలా పెద్ద ఛాలెంజ్



నిన్న జరిగిన కోర్ట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాతగా నాని తన సినిమా మీద చూపించిన నమ్మకం ఇండస్ట్రీలోనే కాదు ప్రేక్షకుల్లోనూ హాట్ టాపిక్ గా మారింది. కోర్ట్ ఖచ్చితంగా మీకు నచ్చుతుందని, ఒకవేళ అలా అనిపించకపోతే ఇంకో రెండు నెలల్లో వచ్చే తన హిట్ 3 ది థర్డ్ కేస్ చూడొద్దంటూ పబ్లిక్ స్టేజి మీద చెప్పడం అనూహ్య పరిణామం. గతంలో హీరోలు ఇలాంటి సవాళ్లు విసిరారు కానీ వాళ్లంతా వైరల్ కావాలనే ఉద్దేశంతో, హైప్ కోసమే అన్నారు తప్పించి నాని రేంజ్ స్టార్ ఇంత ఓపెన్ గా స్టేట్ మెంట్ ఇవ్వడం అరుదు. అందులోనూ ప్రత్యేకంగా హైప్ పెంచాలనే ప్రయత్నాలకు నాని సహజంగా దూరంగా ఉంటాడు. ఈ లెక్కన కోర్ట్ కంటెంట్ మాములుగా ఉండబోవడం లేదనేది అర్థమవుతోంది. బాలీవుడ్ లాగా తెలుగులో కోర్ట్ డ్రామాలు అంతగా ఆడిన దాఖలాలు తక్కువ. ముప్పై సంవత్సరాల క్రితం హిందీలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన దామిని ఇక్కడ ఊర్మిళగా రీమేక్ చేస్తే సూపర్ ఫ్లాప్ అయ్యింది. వకీల్ సాబ్ పవన్ కళ్యాణ్ కాకుండా వేరే హీరో చేసి ఉంటే ఇంత ఫలితం దక్కేది కాదనేది ఓపెన్ సీక్రెట్. జాలీ ఎల్ఎల్బిని సప్తగిరితో తీస్తే ఆడలేదు. జాలీ ఎల్ఎల్బి 2ని పలుమార్లు వెంకటేష్ చేద్దామనుకుని డ్రాప్ అయ్యారు. రుస్తుం, ముల్క్, సెక్షన్ 375 లాంటివి డబ్బింగ్ కు పరిమితమయ్యాయి తప్పించి రీమేక్ సాహసాలు చేయలేదు. మరి కోర్ట్ లో అన్ని వర్గాలను మెప్పించేలా ఏముంటుందనే ప్రశ్నకు సమాధానం మూడు నిమిషాల ట్రైలర్ లో చెప్పేశారు కానీ అసలు కంటెంట్ వేరే లెవెల్ లో షాకిచ్చే స్థాయిలో ఉంటుందని ఇన్ సైడ్ టాక్. ఆ నమ్మకంతోనే నాని అంత పబ్లిక్ గా బాలేదనిపిస్తే హిట్ 3 చూడొద్దని పిలుపు ఇవ్వడుగా. మార్చి 14 విడుదల కాబోతున్న కోర్ట్ మంచి టైంలో వస్తోంది.

# నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఇక్కడ ఆయన నవ్‌సరిలోని లఖ్‌పతి సోదరీమణులతో సమావేశమయ్యారు. నవ్‌సరిలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, 'నా జీవితంలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయి, నేను ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని. అభివృద్ధి చెందిన భారతదేశం వైపు మహిళలను గౌరవించడం తొలి అడుగు అని ఆయన అన్నారు. ప్రధాని మోదీ ఇక్కడ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. దీనికి ముందు, అతను ఓపెన్ జీప్‌లో హెలిప్యాడ్ నుండి దాదాపు 700 మీటర్ల రోడ్ షో చేయడం ద్వారా వేదిక వద్దకు చేరుకున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకే మహిళా పోలీసు సిబ్బందిని మాత్రమే భద్రతా సిబ్బందిగా నియమించారు. ఇది దేశంలోనే తొలిసారిగా జరుగుతోంది.

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని గర్వంగా చెప్పుకోగలను అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. నా జీవిత ఖాతాలో కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ఆశీర్వాదాలు ఉన్నాయి. ఈ ఆశీర్వాదాలు నిరంతరం పెరుగుతున్నాయి. అందుకే ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిని అని చెబుతున్నానని ప్రధాని స్పష్టం చేశారు.




బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని మోదీ, మహిళా దినోత్సవం, మాతృభూమి గుజరాత్‌లో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక రోజున ఇంత పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై, వారి ప్రేమ, ఆప్యాయత, ఆశీర్వాదాలకు నేను మాతృశక్తికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మోదీ అన్నారు. గుజరాత్ సఫల్ – గుజరాత్ మైత్రి అనే రెండు పథకాలను ప్రధాని మోదీ ఇక్కడి నుంచి ప్రారంభించారు. అనేక పథకాల నుండి డబ్బును నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం జరిగింది. దీనికి అభినందనలు తెలిపిన ప్రధాని మహిళలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

నేడు భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మార్గంలో పయనించిందని ఆయన అన్నారు. మా ప్రభుత్వం మహిళల జీవితాల్లో గౌరవం, సౌలభ్యం రెండింటికీ అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. కోట్లాది మంది మహిళలకు మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా వారి గౌరవాన్ని పెంచామన్నారు. కోట్లాది మంది మహిళలను వారి ఖాతాలను తెరవడం ద్వారా బ్యాంకింగ్‌కు అనుసంధానించామన్నారు. ఉజ్వల సిలిండర్లను అందించడం ద్వారా, మహిళలను పొగ వంటి సమస్యల నుండి రక్షించామని ప్రధాని మోదీ తెలిపారు. సామాజిక స్థాయిలో, ప్రభుత్వ స్థాయిలో, పెద్ద సంస్థలలో, మహిళలకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అది రాజకీయ రంగం అయినా, క్రీడా రంగం అయినా, న్యాయవ్యవస్థ అయినా, పోలీసులైనా.. దేశంలోని ప్రతి రంగంలోనూ, ప్రతి కోణంలోనూ మహిళల జెండా ఎగురుతోందని ప్రధాని పేర్కొన్నారు. దేశ ఆత్మ గ్రామీణ భారతదేశంలో నివసిస్తుందని గాంధీజీ చెప్పేవారు అని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. గ్రామీణ భారతంఆత్మ గ్రామీణ మహిళల సాధికారతలో నివసిస్తుందని దానికి మరో వాక్యాన్ని జోడిస్తున్నానన్నారు అందుకే ఎన్డీయే ప్రభుత్వం మహిళల హక్కులకు, మహిళలకు కొత్త అవకాశాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని గుర్తు చేశారు.

# కర్నాటకలో ఇజ్రాయిలీ టూరిస్టు, మరో మహిళపై గ్యాంగ్ రేప్

బెంగుళూరు: కర్నాటకలో ఇద్దరు మహిళలపై సామూహిక అత్యాచారం జరిగింది. 27 ఏళ్ల ఇజ్రాయిల్ పర్యాటకులరాలితో పాటు ఓ హోమ్‌స్టే ఓనర్‌పై గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. కొప్పాల్‌లో ఉన్న తుంగభద్ర కెనాల్ వద్ద గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. దాడికి పాల్పడ్డ నిందితులు.. మహిళలతో కలిసి ఉన్న మరో ముగ్గుర్ని కాలువలోకి తోసివేశారు. అమెరికాకు చెందిన డేనియల్, మహారాష్ట్ర పర్యాటకుడు పంకజ్‌లు కాలువ నుంచి ప్రాణాలతో బయటకు వచ్చారు. అయితే ఒడిశాకు చెందిన బిబాష్ అనే వ్యక్తి ఆచూకీ లేదు. నిందితుల్ని త్వరలో అరెస్టు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు. సామూహిక అత్యాచారానికి గురైన ఇద్దరు మహిళలు ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. డిన్నర్ చేసి తుంగభద్ర లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వద్ద విహారానికి వెళ్లిన సమయంలో బైక్‌పై వచ్చిన వ్యక్తులు తమపై దాడి చేసినట్లు హోమ్‌స్టే ఓనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నది. పెట్రోల్ ఎక్కడ దొరుకుతుందని అడిగారని, ఆ తర్వాత డబ్బులు డిమాండ్ చేశారని చెప్పింది. డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో, వాళ్లు పర్యాటకులపై దాడి చేశారని, మహిళల్ని రేప్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నేరానికి పాల్పడిన తర్వాత బైక్‌పై పారిపోయినట్లు చెప్పారు. పర్యాటకుల్లో ఇద్దరు విదేశీయులు



ఉన్నారని, దాంట్లో ఓ ఇజ్రాయిలీ మహిళ ఉన్నట్లు కొప్పాల్ ఎస్పీ రామ్ అరసిద్ది తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసు డాగ్ స్క్వాడ్.. మిస్సింగ్ టూరిస్టు గురించి వెతుకుతున్నారు. అత్యాచారానికి గురైన మహిళలు ఆస్పత్రిలో కోలుకుంటున్నారు. వాళ్లను ప్రైవేటు ఆస్పత్రికి తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. మహిళలు ఇచ్చిన ఫిర్యాదు ధారంగా.. రేప్, గ్యాంగ్ రేప్, దొంగతనం కేసు బుక్ చేశారు. నిందితుల్ని గుర్తించామని, రెండు స్పెషల్ టీమ్స్ దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

# 'అది ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ కాదు.. యుద్ధ విమానం'

**న్యూఢిల్లీ:** ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎఫ్–35 ఫైటర్ జెట్ విమానాలను భారత్ కు అమ్మడానికి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో అధునాతన ఐదో తరం ఎఫ్ 35 జెట్ విమానాలను భారత్ కు విక్రయించడానికి ట్రంప్ హామీ ఇచ్చారు. అయితే ఈ ఒక్కో ఫైటర్ జెట్ విమానం విలువ 80 మిలియన్ డాలర్ల( సుమారు రూ. 680 కోట్లు) ఉంటుంది.

**ఇలా వెళ్లి అలా తెచ్చుకునే వస్తువు కాదు..**

అయితే దీనిపై భారత ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఏపీ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండియా టుడే కాంక్లేవ్ లో ఏపీ సింగ్ మాట్లాడుతూ.. ఈ జెట్ ఫైటర్స్ ను పూర్తిగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అది ఏమీ మార్కెట్ కు ఇలా వెళ్లి అలా తెచ్చుకునే వాషింగ్ మిషీన్, ఫ్రిడ్జ్ లాంటి కాదని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం భారత్ కు అధునాతన యుద్ధ విమానాల ఆవశ్యకత ఉందంటూనే, మనం వాటిని కొనుగోలు చేసే క్రమంలో టెక్నాలజీని అన్ని విధాలు పరిక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ ఒక జెట్ ఫైటర్ ను కొనుగోలు చేస్తున్నామంటే దాని



సామర్థ్యంతో పాటు దాని ఖరీదును కూడా బేరీజు వేసుకోవాలన్నారు. ఆ జుట్ ఫైటర్స్ ను కొనుగోలు చేయడానికి ఇంకా తమకే అమెరికా నుంచి ఆఫర్ ఏమీ రాలేదని, వచ్చినప్పుడు దానిపై సమ గ్రంగా పరిశీలన చేసిన నిర్ణయం తీసుకుంటామన్నారు

**మన దేశం నుంచి 2035లోనే..**

ప్రస్తుతం చైనా ఆరో జనరేషన్ యుద్ధ విమానాలను వాడటానికి సిద్ధమైన క్రమంలో మనం ఇంకా ఐదో జనరేషన్ ప్రోగ్రామ్ లో ఉన్నామన్నారు. మన దేశ ఐదవ తరం ఫైటర్ జెట్ ప్రోగ్రామ్? లో భాగంగా అడ్వాన్స్‌డ్ ఇండియా కాంబేట్ ఎయిర్ క్రాఫ్ట్(ఏఎంసీఏ) ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని, మన దేశం నుంచి అధునాతన యుద్ధ విమానం 2035లో అందుబాటులోకి రావచ్చని పేర్కొన్నారు. అప్పటివరకూ యుద్ధ విమానాలను బయట నుంచే తెచ్చుకోక తప్పదన్నారు. ప్రస్తుత తరుణంలో చైనా ఆరో తరం ఫైటర్ జెట్ ల వాడకానికి సిద్ధం కాగా, పాకిస్తాన్ ఎఫ్ 16 ఫైటర్ జెట్ ల కోసం అమెరికా నుంచి నిధులు సమకూరుస్తున్న తరుణంలో అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి న అవసరం ఉందని ఏపీ సింగ్ తేల్చి చెప్పారు

# కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలి

గాంధీనగర్: గుజరాత్‌లో కాంగ్రెస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ. గుజరాత్‌లో కొందరు కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ–టీమ్‌గా వ్యవహరిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నకిలీ నేతలకు బుద్ధి చెప్పాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలతో రాహుల్ సమావేశమయ్యారు. ఈ క్రమంలో సొంత పార్టీ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. గుజరాత్‌లో సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారు. బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు. బీజేపీకి బీటీమ్‌గా ఉన్న వారిని బయటకు పంపుతాం. బీజేపీకి అనుకూలంగా ఉన్న ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదు. కాంగ్రెస్ పార్టీలో నేతలకు కొదవలేదు. తెలంగాణలో కాంగ్రెస్‌కు 22 శాతం ఓట్లు పెరిగాయి.. అసాధ్యం అనుకున్న చోట వారు సాధించి చూపించారు. గుజరాత్‌లో కూడా కాంగ్రెస్‌కు 40 శాతం ఓటు బ్యాంక్ ఉన్నది.. కానీ అందుకు భిన్నంగా పనిచేస్తూ పార్టీ ప్రతిష్టను రోజురోజుకూ దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.. అందరూ పార్టీ లైన్‌లో ఉండి పనిచేయాల్సింది.. గీత దాటిన వారిపై వేటు వేయడానికి ఎంతో సమయం పట్టదు.. ఇప్పటికైనా



మించిపోయిందేమీ లేదు. వైఖరి మార్చుకొని పార్టీ కోసం పనిచేయాలి. పీసీసీ నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే, గత 30 ఏళ్లుగా గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో లేదు. నేను ఇక్కడికి వచ్చిన ప్రతీసారీ 2007, 2012, 2017, 2022, 2027 అసెంబ్లీ ఎన్నికల గురించి చర్చలు జరుగుతాయి. కానీ ప్రశ్న ఎన్నికల గురించి కాదు. మన బాధ్యతలను నెరవేర్చే వరకు గుజరాత్ ప్రజలు మనల్ని ఎన్నికల్లో గెలిపించరు. ప్రజల పట్ల మనం బాధ్యతతో ఉన్న రోజున వారే మనకు అధికారం ఇస్తారు అని కీలక వ్యాఖ్యలు చేశారు.

## పాక్, ఆఫ్గన్‌లకు అమెరికా వెళ్లడం కష్టమే

**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్‌దుందుడుకు నిర్ణయాలతో అందరినీ భయపెడుతున్నారు. ఇప్పటికే నెల రోజుల పాలనలో అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో కొన్నింటిని అక్కడి కోర్టులు నిలిపివేశాయి. అయినా ట్రంప్ మాత్రం దూకుడు తగ్గించడం లేదు. తాజాగా ట్రావెల్ బ్యాన్‌పైదృష్టి పెట్టారు.డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20, 2025న ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, ఆయన వలస విధానాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రంప్ తాజాగా పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ నుండి వచ్చే వ్యక్తులపై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశాన్ని పరిశీలిస్తోంది. ఈ బ్యాన్ వచ్చే వారం (అంటే మార్చి 10–16, 2025 మధ్య) అమలులోకి రావచ్చని సూచనలు ఉన్నాయి. ఈ నిషేధం దేశాల భద్రత, వీసా స్క్రీనింగ్‌ప్రక్రియలోని లోపాల ఆధారంగా రూపొందించబడుతోంది. జనవరి 20న ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, స్టేట్, జస్టిస్, హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ మరియు నేషనల్ ఇంటెలిజెన్స్ విభాగాలు మార్చి 12 నాటికి ట్రావెల్ నిషేధం విధించాల్సిన దేశాల జాబితాను సమర్పించాలని ఆదేశించింది. 2017లో ట్రంప్ ఏడు ముస్లిం ఆధిపత్య దేశాలపై విధించిన ట్రావెల్ బ్యాన్‌ను గుర్తు చేస్తూ, ఈ కొత్త బ్యాన్ కూడా ఇలాంటి ఉద్దేశంతోనే ఉండవచ్చు. ఆ బ్యాన్‌ను జో బైడెన్(ఏనీ ఃతిటవని)2021లో రద్దు చేశారు, కానీ ట్రంప్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో 20 ఏళ్ల యుద్ధంలో అమెరికాకు సహకరించిన లక్షలాది మంది ఆఫ్ఘన్‌లు రిఫ్యూజీ లేదా స్పెషల్ ఇమ్మిగ్రంట్ వీసాల (ాఎం) కింద అమెరికాలో స్థిరపడేందుకు ఎదురుచూస్తున్నారు. ఈ బ్యాన్ వారిని తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు. ఆఫ్ఘనిస్తాన్పూర్తి ట్రావెల్ బ్యాన్ జాబితాలో చేరుతుందని తెలుస్తోంది. సుమారు 2,00,000 మంది ఆఫ్ఘన్‌లు రిఫ్యూజీ లేదా ాఎం దరఖాస్తులతో ఆఫ్ఘనిస్తాన్ మరియు ఇతర 90 దేశాల్లో చిక్కుకున్నారు. వీరిలో 20,000 మంది పాకిస్తాన్(లో ఉన్నారు. పాకిస్తాన్ కూడా ఈ జాబితాలో చేరే అవకాశం ఉంది. ఇది జరిగితే, పాకిస్తానీ పౌరులు అమెరికాకు ప్రయాణించలేరు. ఇందులో విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర వీసాదారులు కూడా ఉంటారు. ఈ బ్యాన్ ఇంకా అధికారికంగా ప్రకటించబడలేదు. కానీ ఇది త్వరలో అమలులోకి వస్తుందని విశ్వసనీయ వనరులు సూచిస్తున్నాయి. ప్రస్తుతానికి భారత్‌పై ఈ బ్యాన్ ప్రభావం ఉండదు, ఎందుకంటే ఈ చర్చలో భారత్ పేరు ఎక్కడా ప్రస్తావించబడలేదు. అయితే, భారతీయ విద్యార్థులు లేదా ఊ–1ః వీసాదారులు ఈ సమస్యను గమనిస్తున్నారు, ఎందుకంటే ట్రంప్ విధానాలు వలసలపై మొత్తం ప్రభావం చూపవచ్చు. పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం బలంగా ఉంది. ఇది భద్రతా కారణాలు మరియు ట్రంప్ యొక్క వలస వ్యతిరేక విధానాల ఆధారంగా జరుగుతుంది. ఇది ఆ దేశాల పౌరులను, ముఖ్యంగా ఆఫ్ఘన్ రిఫ్యూజీలను తీవ్రంగా ప్రభావితం చేయవచ్చు.

## చెస్ స్టార్ టు స్పేస్ సైంటిస్ట్.. మోదీ ఎక్స్ అకౌంట్‌లో వుమెన్ అచీవర్స్



న్యూఢిల్లీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌ను మహిళలు ఆపరేట్ చేస్తున్నారు. వుమెన్ అచీవర్స్ ఆ అకౌంట్‌లో పోస్టు చేస్తున్నారు. ఇండియన్ చెస్ గ్రాండ్‌మాస్టర్ ఆర్ వైశాలి, సైంటిస్టులు ఎలీనా మిశ్రా, షిల్పీ సోనీలు .. ప్రధాని మోదీ అకౌంట్ నుంచి ట్వీట్స్ చేశారు. ప్రధాని ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేయడం థ్రిల్‌గా ఉందని ఆ వుమెన్ అచీవర్స్ పేర్కొన్నారు. వనక్కం.. నేను వైశాలి.. ప్రధాని మోదీ సోషల్ మీడియా అకౌంట్‌ను ఆపరేట్ చేస్తున్నట్లు చెస్ క్రీడాకారిణి తెలిపారు. దేశం తరపున ఎన్నో టోర్నీలు ఆడానని, దాని పట్ల గర్వంగా ఉందన్నారు. ఆరేళ్ల ప్రాయం నుంచి చెస్ ఆడుతున్నట్లు చెప్పింది. లెర్నింగ్, థ్రిల్లింగ్, రివార్డింగ్ జర్నీలా ఉందని పేర్కొన్నది. యువ అమ్మాయిలకు ఆమె సందేశం ఇచ్చారు. ఎన్ని అవరోధాలు వచ్చినా.. కలలను వీడవద్దు అన్నారు. స్పేస్ టెక్నాలజీ, న్యూక్లియర్ టెక్నాలజీలనూ మహిళలు రాణిస్తున్నారు. భారతీయ యువ శాస్త్రవేత్తలు ఎలీనా మిశ్రా, షిల్పీ సోనీలు మోదీ అకౌంట్ నుంచి పోస్టు చేశారు. న్యూక్లియర్ సైంటిస్టు ఎలీనా, స్పేస్ సైంటిస్టు సోనీ కూడా వుమెన్స్ డే సందర్భంగా పోస్టు చేశారు. శాస్త్ర, సాంకేతిక రంగాలకు ఇండియా కేంద్రంగా నిలుస్తుందన్నారు. సైన్స్ రంగంలోకి మరింత మంది మహిళలు రావాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

## మహిళలకు ప్రతీ నెల రూ. 2,500!



**ఢిల్లీ:** మహిళా దినోత్సవం రోజున బీజేపీ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం ఆ రాష్ట్ర మహిళలకు తీపి కబురు అందించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచితంగా నెలకు రూ. 2,500 చొప్పున అందిస్తామని ఢిల్లీ సర్కార్ స్పష్టం చేసింది. 'మహిళా సమృద్ధి యోజనా' పథకంలో భాగంగా ఈ హామీని అమలు చేయాలని ఢిల్లీ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాబినెట్ భేటీలో మహిళలకు రూ. 2500 స్కీమ్‌కు ఆమోద ముద్ర పడింది. దీనిపై సీఎం రేఖా గుప్తా మాట్లాడుతూ.. ' ఈరోజు మహిళల దినోత్సవం. మన క్యాబినెట్ సమావేశం కూడా అందుకే ఈరోజున పెట్టాం. మహిళా సమృద్ధి యోజనా పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ హామీని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చాం. దాన్ని ఇప్పుడు అమలు చేయబోతున్నాం' అని ఆమె తెలిపారు. ఈ స్కీమ్ కోసం రూ. 5,100 కోట్ల బడ్జెట్ ను కేటాయించినట్లు సీఎం రేఖా గుప్తా తెలిపారు. ఇందుకోసం ఒక కమిటీని తన నేతృత్వంలోనే ఏర్పాటు చేసి మరీ పథకాన్ని అమలు చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇందుకోసం ఒక వెబ్ పోర్టల్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని, ఈ పథకం కోసం రిజిస్ట్రేషన్లు అతి త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు రేఖా గుప్తా. మహిళా సమృద్ధి యోజనా పథకానికి ఆమోద ముద్ర పడింది. ఇందుకోసం పోర్టల్ త్వరలోనే మీ ముందుకు తీసుకొస్తాం. ఇక్కడ నుంచి అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు సంబంధించిన వివరాలను పోర్టల్ పొందుపరుస్తాం. దీనికి ముగ్గురు మంత్రుల కమిటీ ఉంది. కపిల్ శర్మ, అశిష్ సూద్, పర్వేష్ వర్మలతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. ఈ సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను' అని మంత్రి మన్ జిందర్ సింగ్ సిర్సా పేర్కొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.